KABB119B196

శిలాక్షరి



హైదరాబాద్ సన్మానసంఘ సన్మిత్ర సుమనః పురస్కృతి ద్యుతుల

ఆవిష్కృతము

With best compliments from
Dr. KAPILAVAI LINGA MURTHY
SAHITYA KALA PEETAMU
NAGAR KURNOOL-509 209
Cell: 87907 27772

రచయిత:

శిలాక్షరి

డాక్టర్ తంగిరాల వేంకట నారాయణశాస్త్రి
M. A. Ph. D.

తెలుగు డిపార్ట్‌మెంట్
ఉస్మానియా విశ్వవిద్యాలయము
హైదరాబాద్.

హక్కులు రచయితవి

—

వెల : సాదా ప్రతి రూ. .10
మేలు ప్రతి రూ. —00

★

1969

★

ప్రతులకు

డాక్టర్ టి. వి. నారాయణశాస్త్రి M.A.Ph.D.
4-1-235 హనుమాన్ టెక్డీ
హైదరాబాద్-1

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గ్రంథము

ముద్రితము.

శ్రీ గజవదనజనకు హరి
వాగీశారాధ్యు వృషభవాహను గౌరీ
యోగాభిన్నతనున్ శివు
వాగర్థప్రాప్తి కేను భావింతు మదిన్.

సీతాకామేశ్వరౌ వందే
పితరౌ ధీరసప్రదౌ
విద్యుదభ్రస్ఫురద్రూప
గుణధర్మధరౌహి తౌ.

శుభ్ర శ్వేతపురీ ప్రజా కృత ఘన
స్తోత్ర ప్రదీప్తాం శుభా
మభ్రప్రస్ఫుర దిందుకాంతి విమలాం
త్యాగ క్షమా శేముషీ
విభ్రాజన్మహిమా ముదాత్త మధుజి
త్ప్రేమాఢ్య మాతామహీ
మభ్రేషాకృతి మర్చయామి సువచో
హారిద్ర పుష్పాక్షతై:.

అల్పశాసన కల్పితాక్షర
తల్పతలమున శిల్పచిత్రా
కృష్ణయై వాగ్దేవి వెలసి య
భీష్ట విద్యాపేక్ష చనరిన
చన్న సత్యము నెన్ను నాటిక
అభినవ మ్మిది యాంధ్రవాక్ప్రభ
మాప్త శాసనమధురకవిరా
జగ్రగౌరవ మందు గేయము
ఆదికావ్య మహాకవీంద్రుం
డైన ధీనిధి నార్యనన్నయ
భట్టభాను నపారభక్తిన్
బ్రణుతి సేసిన భావగీతిక.

శ్రీహరీ : శ్రీవత్స వంశ శ్రీవిహారీ :
శ్వేతపురీవాస :నీ రూపుపెరువెళుగు తో
చెలితోట నా తలగుడిన్ విడిసి తిరబుగ కా
చి రక్షిఞ్చవరము ప్రసాదఞ్చేయు మయ్యా.

పాలసుడుల వెలయు వేతలలపాంబుపైనన్
బడుకొని పదినాల్గులోకముల బసుల బ్రజలన్
పనిగొని పాలించు పెవ్వేళ్ల భక్తితోఅన్
వణ్మిఞ్చు నా వాకు నీ చెవి బడునో కాదో.

మేటియయ్యళు నాకు బెట్టిన పేరు తోఁటన్
మెఱయు పెనువెళ్ళ ! నీకు మిక్కిలి యెరులు చిఱువే
ల్పులకు బ్రియుక్కునిచ్చ లేదు నాలోన, నీ కా
వెలిపాలిల్లు విడ్చి నా తల విడియవళయున్.

కుస్తులు కొడుకుళు చెలి యిడు విరిగుమ్మితో గా
విస్తు నీ పూజ లయ్యా !కడు వేడ్డికొనుచున్;
చిస్తకొమ్మను బట్ట జిన్నిచ్చి కని నీ రూ
పస్తయుము కడు తాగు నా పని పట్టవళయున్.

అడవియేనుగు మడుగు
నడిమిం బెఱుకు బట్టు
వడి,యెడఱు రాహు వొడి
చెడు వేవెళుగువోలె
చెడి పడుచునుడ్డి తా
కడుభక్తి వేడ్డికొన,
విడిచి సిరి, నిల డిగ్గి
ప్రేమ గాచిన హరీ!

ర

మునిగిఞ్చ సంసార

మను నగాయిలో బడ్డ

పినమనిసి శిలాక్షరి

పనిగొని యిడు రక్ష.

పల్కాచెలి మొగగుణ్ణ

బడనుంచి పని తప్పి

వక్రపల్కాన బ్రమ్మ

పై నల్గి బుఅ నేల

బడగొట్టువాన్ను,గొర

వళ నేఱువాన్ను,పె

గట్టికొణ కళుణ్ణు,

గట్టుకోట్టంబున్నం

జెట్టియై జమని జ

మ్మినవాన్ను, చెఅకువి

ల్లును చేకొని విరిపో

టున పోరు లఞ్చికొడు

కున కలిగి కాల్చిమి

ఞ్చిన వాన్ను, మాట్పిడుగు,

పెనుపామ్ము శెక్కి తన
వెన్నుపయి వత్తిల్లి
బెడగు సూపుచు తివిజీ
విషబు తాగినవాన్ను,
పట్టిగణపతి కొమర
స్వామియుము మేజీగొర
వళు నెల్లతపసుళుము
భాను చన్ద్రోదుగణ
వహ్నిప్రభల మెఱసి
భక్తిభరితాత్ములై
తన యడుగుదమ్ములన్
గొని పూజ చేయంగ
తన సత్తిసానిపొ
త్తున తీవి గనువాన్ను,
నిణతిగ భక్తుణ్ణి
వేడ్డికొన వేల్పేలు
నిచ్చ దన తలపోదల
నెక్కిఱ్ఱుచుకొనువాన్ను
కొట్టెనివేల్పు నీ
కైపట్టువాన్నయ్య!

కళయు సుడి బింకంబు

కడుపెంపు కళుగు నా

గణేఱుసాని నీ

డ

కనినకున్తుఱు కనిక

ఘనశక్తి మిఱ్ఱి యా

కాట్టేనిసాని కా

గ్గి కడు వెళిగె దల

కట్టునెలవున నిల్చి.

పాన్థూఱు శ్వేతపురి పెరుగుడి నుస్తు పెవ్వెఱ

ళ్వా:నా కొడంబడి వెఱుంగిడ లఱ్ఱితోఱన్

వచ్చి నా తల జొచ్చి తోత్తోనిచ్చ తీచ్చఱన్

పాలుగుడిపి నీరూపిడి కాపాడవళయున్.

— శిలాక్షరి

ం ం

DR. DIVAKARLA VENKATAVADHANI

Professor & Head, Telugu Department
Osmania University

శ్రీ

భాషాప్రవీణులు, లింగ్విష్టులు, యం. ఏ. పిహెచ్. డి. పట్టభద్రులునైన డా॥ తంగిరాల వేంకట నారాయణశాస్త్రిగారు సర్వాంధ్రదేశ బహువారలబ్ధ బహుళసన్మానులై నిజ విమల విస్తృత కీర్తికాంతులచే దిక్కులన్నింటికిఁ దెలుపారు పూఁత కావించిన విద్వత్కవి వరేణ్యులు. గంభీరములైన యుపన్యాస పరంపరలచే రసవంతములైన కావ్యపఠనములచే వారు తెలుఁగు వారి హృదయములు రంజించి ఆదరపూర్వకములైన సత్కృతులు, సన్నుతులు పొందిసట్టివారు. అట్టి సుప్రసిద్ధులు రచించిన కావ్యమున కెవ్వరుకాని పీఠికయో, తొలిపలుకో వ్రాయవలసిన అక్కఱ లేదు. మఱి యీ పని యేల చేయుచుంటి ననఁగా శ్రీ శాస్త్రుల వారియెడ నాకుఁ గల యాదరమును భంగ్యంతరమునఁ జూప లేకయు, వారిమాట జవదాఁటలేకయు.

శ్రీ శాస్త్రిలవారు సుమారు పదునై దేండ్లకు బూర్వమే "ప్రాచీనాంధ్ర శాసనములు-ఛందోవికాసము" అను విషయముపై నాంధ్ర విశ్వవిద్యాలయమునకు సిద్ధాంత వ్యాసము సమర్పించి పిహెచ్. డి. పట్టము బడసియున్నారు. అందులో వారు నన్నయకు బూర్వము పూర్వచాళుక్యరాజులు వేయించిన శాసనములలోనే కాక యంతకు ముందు రేనాడేలిన రేనాటిచోళుల కాల మందలి తెలుగు శాసనములలో గూడ ఛందోమయములై న రచనలు కలవని నిరూపించియున్నారు. దీనినిబట్టి ఆదికవి యనబడు నన్నయభట్టారకునికిని యుద్ధమల్లుని బెజవాడ శాసనమున మధ్యాక్కరలు రచించిన కవిపుంగవునికిని, అద్దంకి ధర్మవర శాసనములందు తరువోజను సీసమును రచించిన శాసనకావ్య కర్తల కును ఆదర్శప్రాయుడైన కవిచంద్రుడొకడు రేనాటి రాజుల యాస్థానము నలంకరించి యుండెనని తెలియవచ్చుచున్నది. తెలుగునకు నిజమైన ఆదికవి యా రేనాటి కవిరాజే. ఆ యాది కవిరాజునకును ఆదికవియని ప్రసిద్ధినొందిన నన్నయభట్టారకునికి, ఇంద్రసభకును సంబంధించిన యితివృత్తముతో గూడిన గేయ నాటిక యీ శిలాక్షరి. అనగా శ్రీ శాస్త్రిగారు తమ సిద్ధాంత వ్యాసరూపమ్మున ప్రతిపాదించిన పరిశోధనకు అనుబంధమును లక్ష్యప్రాయమును అని చెప్పదగిన గేయకావ్య మిది.

రేనాటి రాజులలో నొకడైన ముతురాజు ధనంజయ వర్మ క్రీ. శ. ఆఅవ శతాబ్దిలో వేయించిన శాసనములు స్థూలదృష్టికి వచనమయములుగానే కనిపించును. శ్రీ శాస్త్రిగారు లోతుగా

బరిశీలించి యందు మాత్రాగణబద్ధమైన గేయపద్యరచనయు, సీస పద్యరచనయుఁ గలదని సూచించినారు. ప్రస్తుతము పరిణతములై యున్న ఛందశ్శాస్త్ర విషయములను బురస్కరించుకొని చూచినచో వారు సూచించిన పద్యగేయముల ఛందస్సులో గణములయందును, యతి ప్రాసము లందును కొన్ని లోపములు కనిపించును. కాల ప్రాచీనతనుబట్టి యప్పటి ఛందోవిధాన మింకను సంపూర్ణ పరిణతిని బొందియుండలేదనియుఁ, గాలక్రమమున నది పరిణతమై యాంధ్రకవిజనుల కాదర్శమయ్యెననియు సరిపెట్టుకొనవలయును. శ్రీ శాస్త్రిగారు చాల శ్రమపడి ధనంజయవర్మ శాసన పంక్తులలో నిగూఢమైయున్న ఛందోమయత్వమును గుర్తించి పేరు తెలియని యా రేనాటి కవిరాజున కాదికవితా పట్టాభిషేకము కావించినారు. ఇది కేవలము వారు చేసినదెకాదు. సన్నయసహిత మంగీక రించినాఁడని యీ గేయనాటికలోఁ దేటతెల్లము కావించినారు.

రేనాటి కవిరాజు గొప్పతనమును, సన్నయభట్టారకుని వినయధర్మ శీలమును వెల్లడి యగునట్లుగా శ్రీ శాస్త్రిగారు స్వల్ప మైన కథావస్తువును కల్పించి యీ గేయ నాటికను సాగించినారు. దేవేంద్రుఁడు దేవసభలో నొక శారదాపీఠము నేర్పాటు చేసెను. శాసనకవిరాజా పీఠము నలంకరించెను కొంతకాలమునకు నన్నయ దేవసభ కరుదెంచెను. ఇంద్రుఁడాతని నా హంసపీఠము నాక్రమింపుమని కోరెను. అంతవఱకుఁ జిన్నదై యుండిన యా పీఠ మద్భుత శక్తులతోఁ బెరిఁగి నన్నపార్యుని సేవింప నుత్సాహ ముతో స్వాగతము పలికెను. బృహస్పతికూడ నన్నయను

పీఠము నలంకరింపుమని క్రోరెను. నన్నయ యించుకసే పాలో చనామగ్నుఁడై యట్లే నిల్చియుండెను, బృహస్పతి నన్నయకు దేవసభలోని రాజరాజును, చోడరాజును, కవిరాజును ఎఱుక పఱిచెను. నన్నయ తన భారతరచనకు రేనాటి కవిరాజు శాసన కావ్యరచనయే యొజ్జ బంతి యనియుఁ, దనకంటె నాతఁడే యెక్కువ సమ్మాననీయుఁడనియు, నాతని బింపి యీ సింహాసన మునఁ దన్నెక్కుమనుట ధర్మవిరుద్ధమనియుఁ బలికెను. ఇందుకై నకు ధర్మసంకట మేర్పడెను. అతఁడా సమస్యాపరిష్కారమునకు విష్ణువును ప్రార్థించెను. విష్ణువు రేనాటి కవి రాజు గరుడవాహనమున వైకుంఠమునకు రావలెననియు నన్నయ దేవసభలోని శారదా పీఠము నధిష్ఠింపవలెననియు తీర్పు చెప్పెను. నన్నయ శాసనకవి కంజలించెను. బృహస్పతి నన్నయ విసయాతిశయమును బ్రశంసించెను. ఇంద్రుఁడు శాసన కవిరాజుచిత్రమును శారదా పీఠోపరిభాగమున నెలకొల్ప విశ్వకర్మను నియోగించెను. దేవత లెల్లరును శాసనకవిరాజును భక్తినమ్రులై సేవించిరి. శాసనకవి రాజు తన యున్నతికి మూలములై నవారు రేనాటి చోడ రాజులే యని కృతజ్ఞతాపూర్వకముగా వెల్లడించుచు వైకుంఠమున కేగెను.

ఇది యీ నాటికయందలి యితి వృత్తము. ఇందు శాసన కవిరాజుయొక్కయు, నన్నయయొక్కయు శీలములు చక్కగాఁ బోషింపఁబడినవి. శాసనకవిరా జాంధ్ర కవిత్వమునకు శ్రీకారము చుట్టినవాఁడేయయ్యు నహంకార రహితుఁడు. నన్నయ ధర్మపరా

యణుఁడు. నిత్యసత్యవచనుఁడు. సభలో శానస కవిరాజునుగూర్చి యాతఁడు చెప్పిన వాక్యము లాతని వినయసంపదను జెప్పక చెప్పుచున్నవి. ఆ విషయము దేవతలకును దేవతా గురువునకును అచ్చెరువు కలిగించెను.

ఇది నాటిక యగుటచే ముందు ప్రస్తావన వ్రాయఁబడినది. "నీలాకాశ వితర్ది సభ్రశిలలన్" అను పద్యమున జక్కగా గావ్యార్థసూచన చేయఁబడినది. తరువాత కవిని గూర్చి చెప్పఁబడినది. పాత్రప్రవేశసూచన చేయఁబడినది. గేయనాటికలోఁగూడ నీ రూపకలక్షణములను జొప్పించుట ప్రశంసనీయము.

శ్రీ శాస్త్రిగారు విద్వత్కవులు. వారి విద్వత్తకు మార్గ పద్ధతియే యనురూపము. కాని వారు గేయపక్కిక నవలంబించి దేశిమార్గమున నడయాడినారు. అయినను సహజగుణ మెచ్చటికిఁ బోవును; వారి గేయములు ఎడనెడ సమాస భూయిష్ఠములై యలంకార ప్రచురములై, అర్థగంభీరిమ కాకరములై పౌర్వాపర్యములై పద్యరచనను దలపించుచుండును. గేయములలోఁగూడ వారు బహువిధగతుల నవలంబించి వానిని ధారావాహిగా నడపించినారు. వారి వర్ణనలు సహజములు, సంప్రదాయ సమయ శోభితములునై దృశ్యమును బఠితలకు సాక్షాత్కరింపఁ జేయుచుండును. దేవగురువు నన్నయకు రాజరాజ చోడరాజ శానస కవిరాజుల నెఱుకపఱిచిన ఘట్టము రసవంతమై యత్యంత హృద్యముగా నున్నది. ఈ గేయనాటికలో సంభాషణలు స్వల్పములుగా నుండవు. అవి గేయరూప దీర్ఘోపన్యాసములుగా గోచరించును;

శ్రీ శాస్త్రిగారి శైలి ప్రౌఢమయ్యును సరసమై, గేయమయ్యు నాలోచనామృతమై, అర్థగంభీరమయ్యు సుబోధమై సహృదయ హృదయానంద సంధాయకముగా నున్నది. వా రింకను సరస మధురములైన యమూల్య కృతిరత్నములు సంతరించి యాంధ్ర భారతి కపూర్వాలంకృతులను, ఆంధ్ర రసికుల కమందానందమును సంధింప యత్నింతురుగాక.

హైదరాబాదు
23-4-69

దివాకర్ల వేంకటావధాని
ఆంధ్రశాఖాధ్యక్షుడు
ఉస్మానియా విశ్వవిద్యాలయము.

బోయినపల్లి వేంకట రామారావు

సహాయకార్యదర్శి-ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయసంఘం.
ప్రధానకార్యదర్శి - సారస్వత జ్యోతి మిత్ర మండలి.
మాజీచైర్మన్ - లోకల్ లైబ్రరీ అథారిటీ.
అఖిల భారత సర్వసేవా సంఘ సభ్యులు.

కరీంనగరము
15_12_69

నివేదనము

విద్వన్మణి, కవివరేణ్యులు, మహోదాత్తభావప్రపూర్ణులు, బహుభాషావేత్తలు, పండితపామరజనరంజకులు అగు డాక్టర్ తంగిరాలవేంకటనారాయణశాస్త్రిగారు రచించిన "శిలాక్షరి"అను ఈ గేయనాటికను చూచు సౌభాగ్యం లభించింది. మొదటిసారిగ వారు కరీంనగరంలో జరిగిన సారస్వతసమ్మేళనములో తమ శాసనభాషాకావ్యము గానముచేయగ వినుటగూడ నాకు తటస్థించింది. ప్రస్తుతము ప్రాచీనాంధ్రంలో పద్యా లల్లిన ప్రథమకవి ఘనతను చాటే ఈ నాటిక ప్రచురణలోనికి రావడం చాలా ముదావహమైన విషయము. ఇటీవలనే శ్రీశాస్త్రిగారి మరికొన్నిరచనలుకూడ ప్రచురింపబడినవి. అన్నియు వజ్రశకలముల వలె నున్నను ఇది యున్నింటిలో మిన్నయై మహానారికేళపాకముతో కఠినశైలిలో మధురాతిమధురమై పండితుల నాకర్షించి యచ్చెరు

వొందించునట్లుగ నున్నది. నేడెన్నియో కావ్యములు వచ్చు చున్నను తెలుగులో ఇలాంటి ఉత్తమోత్తమశ్రేణికి జెందిన కావ్య రత్నములు పెక్కు రాలేదేమో యనిన అతిశయోక్తి గానేరదు.

నటీసూత్రధారుల మధురగంభీరసంభాషణలతో నాటిక ఆరంభమైంది. రూపకలక్షణానుసారమగు తత్ప్రస్తావన నాటిక కొక చిత్రకిరీటమై కవిఘనతకు నిదానమై కమ్రకాంతులు చిమ్మింది. ఈ శిలాక్షరిగేయనాటికపరిచయమును అతిచాతుర్యముతో చేయించి సాహిత్యప్రపంచములో నవ్యము, హృద్యమునైన మార్గమును చూపించినాడు నారాయణశాస్త్రిగారు. వారు ప్రతివిషయములోను సాహిత్యములో క్రొత్తసంప్రదాయమును సృష్టించి తన వ్యక్తిత్వమును ప్రత్యేకప్రజ్ఞను ప్రదర్శించినారు. విశేషించి ఈ కృతిలో బహుళవాక్యములు ద్వంద్వార్థముల నిచ్చు నట్లుగ రమ్యమైన పదములను పొనిగి రసవత్తరమైన ఘట్టము లను మనముందుంచి పఠితలను చకితులను చేసినారు.

ఈ మహాకవి సహజరమణీయమైన గేయధోరణిలో ఇంద్ర మహాసభను ఒక రసవత్తరదృశ్యముగా వర్ణిస్తూ

"అవి సప్తపీఠమ్ము
లమరేంద్రు నాస్థాన
మందున్నతమ్ములై
మధురదర్శన మొసఁగు
బర్హి వృష భేభరా
ట్పద్మ సారంగ హం

సార్వభౌములందు
నాసీను లైరి శ్రీ
రాజమా హేంద్ర వి
క్రమ ధనంజయ శక్ర
రాజరా జేంద్ర గురు
ప్రథమాంధ్రకవివరుల్" అని కథను

సాగించినారు. ఇందలి చారిత్రకదివ్యపురుషులు వరుసగా ప్రకృతి పరిశోధనము—ప్రాణిదయ - క్రతునిరతి-భూజనారాధనము - ఉరుత పక్షుచిదీక్ష - పుణ్యసత్యవ్రతము - అను ఘనధర్మాలను పాలించి ఏకైక విజయులై వివిధచిత్రపీఠా లలంకరించినారట! నిశిత దృష్టితో నిజభావసూత్రాలను ప్రపంచించి పటిష్ఠమైన ధర్మవేదాం తాల బాటలో పాటపాడే సువర్ణవృక్షాలు నాటి నాటికను తీర్చిదిద్ది నారు కవిగారు.

"వేలుపుటొజ్జలు
వినుత బృహస్పతి
మేలినుడుల నవ
లీల ద్రిమూర్తుల
వింతయునికి విని
పించెద రరుదౌ
విశ్వరహస్యము
వెలయును దానన్"

అని దేవేంద్రునిచే ననిపించి త్రిమూర్తిత్వమును బృహస్పతిచే నిర్వచింపజేసినారు. ఈ ఘట్టము సూక్ష్మవేదాంత రహస్యబోధకమై భారతములో భగవద్గీతవలె ఈ ప్రౌఢనాటికలో దివ్యకాంతు లీని తేజరిల్లుచున్నది. పదబంధాలలో బహుభావాలు పొదిగే శ్లేషరచనానైపుణ్యం, కొంగ్రొత్త తలపులతో సుళ్లుతిరిగి మహాప్రవాహంగా పారే కవితాధార, చక్కని సూక్తులతో కళాశిల్పాలను సృష్టించి తేనెలూర్చే రసహృదయం శ్రీశాస్త్రిగారిలో మూర్తీభవించివున్నై. ఈ శిలాక్షరిని సృష్టించిన వీరికలము, పైకి దూకిన పరనిద్రానాటకతంత్రదౌష్ట్యాల ఘర్షణచే పదునెక్కి గట్టిపడినదేమో! పూదేనె కార్చడంకంటె గూఢభావరత్నాలు కూర్చడంలోనే నేర్పెక్కువగా చూపించినట్లు కనిపిస్తుంది.

కవిగారు సృష్టించిన శాసనకవిరాజుపాత్ర అద్భుతముగానున్నది. ఇంద్రుడు తెలిసీతెలియక దేవలోకములో ఆ శాసనకవిచంద్రుని స్థానము నధిష్ఠించు మని నన్నయను కోరగ నన్నయ చూపిన యౌదార్యము మహాప్రశస్తమైనది. ఒకకవి తన కంటె గుణాఢ్యుడైన పూర్వపుకవిని ఘనముగా గుర్తించి గౌరవించి తన కుచితమైన స్థానమునుమాత్రమే తాను పొందుట శుభప్రదమను ధర్మమును దేవేంద్రునకు సచ్చజెప్పి పూర్వపు శాసనకవిని గరుడపీఠ మెక్కించి వైకుంఠమునకు ప్రమోషనిప్పించిన తరువాతనే తా నా యింద్రలోకశారదాపీఠ మలంకరించి పిన్నకవి నన్నయ పెద్దకవులకు న్యాయము చేకూర్చెను. ఇట్టి ఘట్టములను

చిత్రించి అనేక వర్ణనలతో మహాద్భుతముగ గేయనాటిక వ్రాసిన ఈ రచయిత కడుంగడు ధన్యులు. అమృత మొలుకు వజ్రలేఖినితో తెలుగువాణి మేను పులకరించునట్లుగా శాసనకవిరాజు రూపమును దశావతారమయముగా విస్పష్టరేఖలతో చిత్రించిన డాక్టరు గారి ప్రతిభ వర్ణనాతీతము. ఈ చారిత్రకపాత్రలయు, తచ్చిత్రపీఠము లయు సృష్టిని జూడ ఈమహాకావ్యమురాకతో తెలుగుసాహిత్య ప్రపంచమున కొక శృంగారాభరణాలంకారము చేకూరినది.

నన్నయఆదికవి యను వాదమును వీరి భాషాన్వేషణ, పరిశోధన, కృషిఫలితములు సౌమ్యముగా కాదని నిరూపించినవి. నన్నయకు పూర్వము ఎంతోకాలమునుండియే శాసనవాఙ్మయపద కవిత తెలుగులో కలదని వీరి పరిశోధన ఆధారహేతుభూతముగ ప్రజల నొప్పించి ఆహ్లాద మొనర్చినది.ఆ పరిశోధనసిద్ధాంతము నకు ఇది మహోదాత్తలక్ష్యగ్రంథమై విరాజిల్లినది.రేనాటిశాసన ములనాటి కొన్ని అక్షరములు చెరిగిపోయినను అట్టి శాసనములు జాగ్రత్తగ చదివినచో అవి సార్థకములై,శాశ్వతములై ప్రజల కుపకరించునట్టి యితిహాసములై యుండుననియు,వాటి నెవరును మార్పుజేయరాకుండునట్టివనియు కవిగారు తన భావములను ప్రక టించి శాసనములను వర్ణించి వాటిపై తనకు గల అభిమానమును గనపఱచినారు. నన్నయకు పూర్వపు తెలుగువెలుగగు శాసనకవి రాజుపాత్రసృష్టితో పరిఢవిల్లి,పరిశోధనసారరూపమై,సార్థకమగు పేరు పొందిన యీ శిలాక్షరి బహువిధములుగా కొనియాడదగి యున్నది. బ్రహ్మకళలతోను మేఘశక్తులతోను ప్రభవించిన నన్నయభట్టు-ఆ వాగనుశాసనునిచే తెలుగులోకానికి సూర్యుడుగా

ప్రస్తుతింపబడిన కాసనకవిరాజు-ఈ రెండుపాత్రలు తెలుగుజాతి గుండెకు కాశ్వత ప్రభల నిడే వైజయంతీకౌస్తుభములుగా పేర్కొనదగియున్నవి. చమత్కార వర్ణనలతోను.భాషాసౌందర్యముతోను వెలుగు లొలికే కవిగారిప్రతిభ.ఈ నవ్యకృతి ప్రజలకు మేలు చేకూర్చు ననుట నిస్సందేహము. నేడు ఎవరైనా ఒక గొప్ప పదవి కెక్కినచో వారికి అప్పటికప్పుడే; పూర్వము ఆయారంగములలో కృషిచేసి బాటలు నిర్మించిన మహామహులను దాటివేసి, అతిసన్మానములు జరగడం.పూర్వపువారిని విస్మరించి అపచారం, అగౌరవం, అన్యాయం చేయడం సమాజంలో కనపడుతుంది.అట్టి విషయము ఈ కావ్యముద్వారా మహాయుక్తితో డాక్టరుగారు మన దృష్టికి తెచ్చి సమాజమునకు సంస్కరణభావాలు ప్రసాదించినారు. ఇందలి హంసపాత్ర ఒక అపూర్వసృష్టి.అది శ్లేషోక్తులకు పుట్టినిల్లు.అది విసరు పలుకుబడుల భావానిలము తెలుగుతల్లి యొడలు కదిలించును. దేవేంద్రు డాడిన

"సితసత్యకాంతులన్
జిత్కళల్ చిందించు
జిలుగు కవితాలతల్
వెలుగుబంగరుపూల
నలుదెసల విరబూచి
నవలవిన్నాణమ్ము
నాటకలసద్ధ్వనుల
జాటుతావుల నింపి

తమిఁ జేరు రసికాళి
కమ్మతసుమమధు వొసఁగి
తనుపు నామెతల" నను విషయము ఈ
కృతికిని వర్తించును.

శ్రీశాస్త్రిగా రొకవైపు మహాచరిత్రపరిశోధకులనియు, మరొకవైపు మహాపండితులనియు, మరొక్కదృష్టితో మహావిమర్శకులనియు, ఇంకొకవిధముగ మహాకవియనియు, నవయుగవైతాళికులనియు అనిపించుకొనుచేకాక తన చెప్పదలచిన నగ్నసత్యమును మృదువుగను సౌమ్యముగను నమ్రతగను సయుక్తికముగను జెప్పి ప్రజలను మెప్పించి కృతకృత్యు లైనారు.

నేటి సంఘములోని వికృతపరిస్థితులను కండ్లకు గట్టినట్లు, హృదయానికి హత్తుకొనునట్లు కవి ప్రతిధ్వనింపజేస్తూ

"ఉదరమ్ము పోషింప
నొరుల మెప్పును గోరి
చెదపట్టు విరివి యగు
చెడురచన గిలుకుచున్
సిద్ధాదికవికథా
క్షీరమ్ముచేఁ బెరిఁగి
చెఱకువెన్నులు వోలెఁ
జెలఁగి వారిం దూఱు" భాషారాక్షసుల

జంజాటము. "పూజింపఁదగని పెను
ముష్కరుల పెత్తనము" సంఘములో

పెచ్చుపెరిగినచో ప్రకృతి అలిగి ఉఱుమునసీ, కరువుకాటకాలు రోగభయాలు ప్రబలి ప్రాణులను నలిపివేయుననీ కవి సూచించినారు. "పూజింప నర్హులౌ పూజ్యులను"సంఘము తలదాల్చవలెనని హెచ్చరించినారు.

"అపూజ్యా పూజ్యతే యత్ర
పూజ్యానాం తు విమాననా
త్రీణి తత్ర ప్రవర్తంతే
దుర్భిక్షం నరకం భయం"

అను ప్రకృతితత్త్వజ్ఞుల సూక్తి కవిగారి కవితాధారలో మెఱసి కనపడుతుంది.

చిత్రకవితా శిల్పకవితా శ్లిష్టరచనలను శిలలందు వెలయించిన శాసనకవిరాజగు ఆ పూర్వమహాకవియే తనకంటె గొప్పవాడని నిరూపించుచు నన్నయ సివేదించిన గంభీరోపన్యాసము రసవత్తరముగ నుండి ఎన్నిసారులు చదివినను పాఠకులకు తనివి దీరనిదై మరలమరల చదువవలెనని బుద్ధిపుట్టించుచుండును.

పాండిత్యము,ప్రతిభ, గుణసంపత్తు మూడును పెద్దగద్దెల నెక్కేవారికి ఉండాలనీ,మొదటిదానికంటె రెండోది, రెండోదాని కంటె మూడోది విలువైనవనీ, మొదటిశక్తి లేకున్నా పరవాలేదుగాని గుణహీనుల హస్తాలలో అధికారాలు పడితే దేశము నాశనమగుననీ నన్నయచే కవి పలికిస్తారు.

"కనుఁగొన నా మెదడు
ఘన కనక చిత్రముల్

కవిరాజు హృచ్ఛక్తి
కౌస్తుభ ప్రభ లీను
శ్రీనాథభక్తుఁ డా
రేనాటికవిరాజు
వాణీప్రభన్ జగ
ద్భద్రగతి వాంఛించి
నిండించె ఖ్యాతిగుఁ
డియలందు నయపథము
ధీరుఁడై ధర్మావ
తారుఁడై కీర్తి గనె"

నను నన్నయగారి గంభీరవాగ్ధ్వనులు పూర్వపూర్వకవుల భక్తిధర్మాత్మక రచనలముందు నవకవుల వ్యాపారకవిత తల వంచుకొంటుందని సూచిస్తూ కవిగారి విశాలభావమును చాటుతున్నై.

అంతవరకు శాసనకవిఘనప్రభావమును గుర్తించాలని యింద్రుడు పశ్చాత్తాపపడి క్షమార్పణ చెప్పుకొనడానికి ప్రతీకగ విశ్వకర్మచే నా శిలాక్షరకవిరాజు చిత్రమును చెక్కించి నన్నయ పీఠముపై భాగమున ప్రతిష్ఠిస్తాడు.

చివరకు కవిరాజు అందరిని ఆశీర్వదిస్తూ ముఖ్యముగ నన్నయను వాత్సల్యముతో దీవిస్తూ "ఘనమతివి నన్నయా! కల నిజము నెఱఁగితివి"అని అభినందిస్తాడు. భావికాలములో కుజనులు పదవుల నాక్రమింపగ-భవనములపై కాకులు రెట్టలువేయగ

అందుగల విత్తనములు మొలచి భవనములే కూలిపోవునట్లు - పూర్వసాహిత్యభవనములు కూలిపోవునేమో యని దూరదృష్టిని సారించి విచారము వ్యక్తంచేస్తాడు. ఈ విషయము నేటికాలములో యథార్థముగా మనము చూస్తూనేయున్నామా అని శోచక మానదు.ఇవన్నియు కవిగారి అనుభవవిజ్ఞానవిద్వత్తుకు ప్రతీక ములు.రారాజుల రక్షణవలననే తన సాహిత్యసృష్టి కవకాశము లభించినదిగాన "ప్రథమస్తుతిపుష్పము లా నృపులన్ భక్త్యంజలిన్ వీడి వర్షించు"ననీ"ప్రస్తరామృతకావ్య వరపోషకుల్ వారి కథలఁ జెక్కఁ గోరు మింద్ర"యనీ శాసనకవిరాజుచే కవి చేయించిన ప్రభుప్రశంస కడు హృద్యముగ నున్నది.

రాజరాజనరేంద్రాది రసిక ప్రభువుల సాహిత్యకళాసేవను, తెలుగుభాషపై వారికి గల యభిమానమును పొగడుతూ,ప్రాచీ నాంధ్రసంస్కృతిని భాషావికాసమును వర్ణిస్తూ డాక్టరుగారు వెల్ల డించిన కవితారీతులు అజరామరములై కావ్యమునకు శోభ చేకూర్చి శాశ్వతత్వమును సంపాదించిపెట్టినవి. శ్రీ శాస్త్రిగారు ఇంకను అనేకములైన అమూల్యరచనలకు పూనుకొందురనియు ప్రజలు వారికృషిని ప్రోత్సహింతురనియు నే నాశించుచున్నాఁడను.

ఇట్లు

భవదీయుడు

కరీంనగరము

15-12-69

బి. వేంకట రామారావు.

కృత్యుద్గమము

ఆంధ్రభాషయందలి మొట్టమొదటి తెలుఁగురచనముల స్వరూపమును గుర్తించుట కాధారములు రేనాటిచోడరాజుల శిలాశాసనములు. ఇం దగ్రగణ్యములు క్రీస్తుతర్వాత 575 నుండి రేనాటిని బరిపాలించిన చోడధనంజయవర్మ వెలయించిన శాసనములై యున్నవి.

మొట్టమొదటగా నాంధ్రభాషామధువును ఛందస్సువాసనలు గుబాళించుచుండ శిలాశాసనములందుఁ జిందించి యాంధ్రాక్షర సౌధనిర్మాణమునకుఁ బునాదియందే రూపశ్రీప్రౌఢిమ కనువింద గుట కాదర్శము కూర్చి నాటికారాధితుఁడైన కవిరా జీ ధనంజయ వర్మయాస్థానము నలంకరించియుండునట్లుగా నేఁడు సంభావితుఁడయ్యెను.

పేరుపొత్తములు మఱుఁగువడిన యీ కవిరాజు ఖ్యాతిపలుకు (శిలాశాసనము) భాషకు నిధివంటిదై చిత్రరేఖాన్వితము, భావశ్రీదము, రాజరాజాదృతమునై యక్షరసాంగస్పర్శచే నిండుశక్తి వ్యక్తమగుట కనువై భూమూలమును జేరియు మిన్నంది ధ్వనించుచున్నది.

అల్పవిద్యత్తభ్రమైకా
దఖిలవిశ్వ మ్మొదర వెలుఁగును.

సామాన్యప్రజలలో నొదిఁగియున్న తెనుఁగుబాస నుద్ధరించి ప్రప్రథమముగా గద్దె నెక్కించుటయేకాక హుటాహుటి శాసనపరంపరలను వెదచల్లిన విఖ్యాతి రేనాటిచోళులకే దక్కినది. ఈ చోడరాజులు రేనాటిసీమను-అనగా కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురమండల ప్రాంతదేశమును-క్రీ. శ. 6-8 శతాబ్దముల మధ్యకాలమునఁబాలించిరి. సంఖ్యా కాల పరిగణనమునం దన్య శాఖీయ శాసనముల నధిగమించిన వీరి యతిప్రాచీన సంపూర్ణాంధ్రభాషా శిలాశాసనములు తేనెపట్లవంటివి. ఆకారమునఁ గడు నల్పములయ్యుఁ బెక్కు వికారముల కాకరములైనవి. తేనెటీఁగల వంటి చిక్కనిపదములు ముసురుకొనుటచే నంతస్సారము గ్రహించుటకు భగీరథప్రయత్నము కావలయును. కరమునలిపినఁగాని పిడిచి యొడిచినఁగాని నికరమగు మధువు స్రవింపదు. మధుమధురమగు కవితాకళ యీ శాసనములందుఁ దెరమఱుఁగున లీనమైయున్నది. తెర విడివడవలయునన్న నిందలి పదము లర్థమై కూర్పు గుర్తింపఁబడవలయును. కాని విలక్షణములైన యీ శాసనపదములు నివురుగప్పిన నిప్పుకలవలె నొప్పుచు నుక్కుతునకలై యలరారుచుండును.

ఈ రేనాటిచోడుల శాసనములందు మాత్రాగణబద్ధములగు ననేకపద్యరచనములు లాక్షణికులు చెప్పినవియుఁ జెప్పనివియుఁ గూడ వింతనడకలతోఁ బొడకట్టినవి.

వాఙ్మయలతామండపమునందు వికసించు పూలగుత్తులు మధురగతులతో నూఁగులాడు పద్యరచనములు. అందుండి వెలువడు సువాసనలు కవితాకళాకాంతులు.

ఆంధ్రభాషా ప్రాచీనోన్నత్య స్వరూపనిరూపకములు

నాంధ్రభాషా వాఙ్మయక్షేత్రములకుఁ బంటకాలువలు నయిన యీ ఛందోమయశాసనములను నిశితముగఁ బరిశీలింప వీని ఛందశ్ఛాయలు దపూర్వమైన గణములకూర్పు నక్షరరమ్యతయు ననఁగి పెనఁగి కానవచ్చినవి. తెనుఁగునుడికారము వీని కొక వింతసౌందర్యము ప్రసాదించినది. అంతటను నలముకొన్న ప్రాచీనతాఛాయ లిందలి కళాశిల్పమునకు ముగ్ధసౌకుమార్యము కల్పించి మేలిముసుఁగులై ఛందశ్శోభ నినుమడింపఁజేసినవి.

ప్రాచీనాంధ్రశాసన భాషారణ్య సంస్కరణ సిద్ధమగు నుద్యానవనము నుత్తమ కవితావిలసనముఁ దూర్పుచాళుక్య రాజ రాజనరేంద్రుని యాస్థానము నలంకరించిన నన్నపార్యుని మహాభారతరచనముతో సిద్ధించినది. అది పదునొకండవ శతాబ్దము. అంతకు ముందున్న గద్య పద్య రచనముల స్వరూపమును గుర్తించుటకు శాసనములే యాధారములు. క్రీ. శ. పదవశతాబ్దమునాఁటి యుద్ధమల్లుని బెజవాడశాసనమునందైదు మధ్యాక్కరలు, భీమమహారాజుధర్మవరముశాసనమునం దొకసీసము, క్రీ. శ. 848 నాఁటి గుణగవిజయాదిత్యునికాలమునకుఁ జెందిన అద్దంకి కందుకూరు శాసనములందొకతరువోజయు నొకసీసము-మొత్తమెనిమిదిపద్యములు మాత్రమే నేఁటివరకుఁ బండితులచే గుర్తింపఁబడినవి. తూర్పుచాళుక్యరాజులే ప్రథమాంధ్రభాషాపోషకులనియుఁ దొమ్మిదవశతాబ్దమే పద్యరచనముల కాదికాలమనియుఁ బండిత లోకమున నేఁటివరకు నెన్నఁబడుచున్నది. కాని క్రీ. శ. ఆఱవ

శతాబ్దినుండి వ్యాపించియున్న పై రేనాటిచోడరాజుల యతిప్రాచీ
నాంధ్ర శిలాశాసనములందలి మత్సంభావిత దేశికవితారీతులు
పూర్వాశయములను సవరించుచు నీ ఛందోవికాసకాలము నింకను
మూఁడుశతాబ్దులువెనుకకు-అనఁగా నాఅవశతాబ్దివరకుఁ- దఱుము
టయేకాక

ముసు మార్గకవిత వెలయఁగ
జనహితమతి దేశకవిత శాసనశిలలన్
దెనుఁగుంబాసను నిలిపిరి
యినకుల రేనాటిచోడు లేర్పడఁ గడపన్.

ఆ యొరవడిఁ జాళుక్యులు
వ్రాయించిరి శాసనాళి భారతరచనం
బీ యాంధ్ర భక్తిసుమములు
వేయందగఁ జోళు లైరి పేర్కొన మొదటన్.

అను నూతనసిద్ధాంతము నాచే నెలకొల్పఁబడుట కవకా
శము కలిగించినవి.

పరిశోధనమున కుద్యమించి ప్రాజ్ఞన్నయయుగము
నందలి తొలి తెలుఁగుశాసనముల నొరయుచుండఁ గ్రీస్తుతర్వాత
600నాఁటి రేనాటిచోడమహారాజుకోసినెపల్లి శిలాశాసనమునందలి
యీ క్రిందిపంక్తులు తొలుదొల్త నా చూపు నాకర్షించినవి.

"ఖాణు వణ్ణాన్తు
రు పారగ నీ
కీర్తి ప్రభు

చోఅ రట్టో
—
డి పరహి
తు ణ్డోతు
ణు”
డ

ఇందు ధారాళమగు పద్యధార గోచరించినది.దీక్షగా ముందు వెనుకలను బరీక్షింప నీ క్రిందిరీతి నేర్పడు సీసపాదము సంపూర్ణ సీసపద్యాంతర్గతమై కన్పట్టినది.

బాణు వర్ణింతురు
పారగ నీ కీర్తి
ప్రభుచోఅ రట్టోడి
—
పరహితుండు

శాసనమునందు, బాదముగాని పాదార్ధముగాని యొకే పంక్తిగా, జెక్కబడియుండలేదు. ఈ యొక్కపాదమే యాఱు పంక్తుల నావరించుకొనియున్నది.పంక్తులందలి యక్షరసంఖ్య క్రొక నియమము గానరాదు.పాదము పూర్తియైనవెంటనే తెగి యుండలేదు. తరువాతిపదముతో సంధింపబడియుండుటచేత, బాదస్వరూపము సువ్యక్తముగాలేదు.పద్యస్వరూపమును మఱుగు పఱచి గద్యభ్రాంతిని గల్పించెడి యిట్టి లేఖనవిధానములు శాసన ములందు వింతతీరులతో వివిధరీతులతో, గన్పట్టుచుండును. ఈ శాసనమునందు, గానవచ్చు 'బాణు'అను పదమును వైయక్తిక నామముగా సమర్థించుటకు, దగు నాధారములు ముందువెనుకల, బొడకట్టకుండుటచే, దరిచూడ దీని సహజరూపము “భాను”వై

యుండునని స్ఫురించినది."పారఁగ నీకీర్తిభాను వర్ణింతు"రనునది యీ ప్రాచీన శాసనకవిచేతఁ దలక్రిందులుగా "భాను వర్ణింతురు పారఁగ నీ కీర్తి"యని యొలికినదై యలంకారపుఁగులుకును జిలికినది.అన్యపదవ్యవహితములైన యీ భాను,కీర్తిపదముల యనుబంధ మచ్చెరువు జనింపఁజేసినది.

చోడధనంజయవర్మ (ముతురాజుధనంజయుఁడు)చేఁ బ్రకటింపఁబడిన మూఁడుశాసనములు కలమళ్ల,మాలెపాడు, ఎట్టగుడిపాడు నను గ్రామములందలి వైష్ణవాలయములలో దొరకినవి. ఒక్క కలమళ్ల శాసనమునందే వ్యవహారనామమగు 'ముతురాజు' అను పదముతోపాటు సహజనామమగు "ధనంజయుఁడు"అనుపదముగూడఁ బేర్కొనఁబడియుండెను.మిగిలిన రెండు శాసనములందు సహజనామముపేక్షింపఁబడి కేవలము ముతురాజను వ్యవహారనామమే వాడఁబడినది. ఈ వ్యత్యాసమునుబట్టి కలమళ్ల శాసన మీతని రాజ్యారంభదశలో వేయింపఁబడిన మొదటిశాసనమనియు, వ్యవహారనామము వ్యాప్తిలోనికి వచ్చిన యనంతరకాలమున మిగిలిన రెండును బ్రకటింపఁబడియుండుననియు, దానినీ శాసనద్వయమున సహజనామముపేక్షింపఁబడియుండుననియు నూహింప నవకాశ మేర్పడుచున్నది.తెనుఁగురచనమునకు శ్రీకారమనఁదగిన యీ క్రింది కలమళ్ల శాసనమునందు నెలకొన్న పద్య విశేషములు, గర్భకవితారీతులకు దారిసూపు."ధనంజయు" అనుపదము విస్మయావహములై తోఁచును.

“ - - - - -

కల్ ము[తు]రా

జు ధనంజ

యుఱు రేనా

ణ్ణు ఏళన్

చిఱుమ్మూరి

రేవణకాలు [పం]

పు చెసూరు కొజు

అఱి కళా[ఓ]రి

ణ్ణివారు [ఓరి]...”

(మొదటి పంక్తిలో “స్వస్తిశ్రీ [11] ఎరి” అను నక్షరములు చెడిపోయినవి. ఏళన్ = ఏలన్. కాలు = గారు. కొజు = కాసు (ధనము). అఱి = అరి (పన్ను). “కళాఓ” రనునది కలనుళ్లకుఁ బూర్వరూపమై యుండును. ఇణ్ణివారు = ఉన్నవారు.)

ఇందు వివిధములగు నూతన పద్యగతులు భాసించినవి. ఈ క్రిందిరీతి పాదవిన్యాస మించలి ఛందస్సురూపమై చిత్రిలోని యొకపోలడ.

ఎరికల్, ముతురా, జుధనం, జయుఱు

రేనాణ్ణు, ఏళన్చి, ఱుమ్మూరి

రేవణ, కాలుపం, పుచెనూర్కొజు

అఱికళా, ఓరిణ్ణ, వారుఓరి

కవితారమణీ యిందు విషమగతులతో నుస్మత్తస్మృత్యము సలిపినది. మొదటి రెండుపాదములకు 15మాత్రలును దరువాతి రెండుపాదములకు 16మాత్రలును గలవు.

మొదటిపాదమున జివరిలఘువును గురువుగా నెన్నుచో రెండు లఘువులు నొకగురువుక్రమమున నాలుగుచతుర్మాత్రాకగణములు, రెండవపాదమున రెండుగురువులు నొకలఘువుక్రమమున మూడు పంచమాత్రాకగణములు నేర్పడుచున్నవి. తరువాతి రెండుపాదములును రెండల్పాక్కర పాదములై యున్నవి. అనగా నొక్కొక్క పాదమున రెండింద్రగణములు నొకచంద్రగణమును గానవచ్చును.

ఈ క్రిందిరీతి విభాగ మొనర్చుచో బాదసమత కల యింపలి ఛందోగతి మరియొకతీరుగా నుండును.

ఎరికలు ముతురాజు ధనంజయుఱు
దేనాడ్డు ఏళ
చిఱుమూర్ఛారి రేవణకాలు పంపు
చెన్నారు కాజు
అజీ కణాడూరిణ్ణి వారు ఊరి

పాదమున రైదేసి గణము లున్నవి. మొదటి రెండుగణములు 4లేక5మాత్రలు గల గణములు. మూడవ గణమున కాఱుమాత్రలు, నాలు రైదు గణములు వరుసగా రైదు మూడు మాత్రలుగల గణములై యున్నవి. చతుర్థగణాద్యక్షరము

పై యతి గలదు. వరుసగా మూఁడుపాదములందును ప్రాసస్థాన మున ర అ అలు గానవచ్చుట యిందలి విశేషము.

ఛందోబద్ధముగ శాసన ములేఖించి స్పష్టతకో, విషయవివ రణమునకో కవు లనుబంధముగా నొండురెండు పదములు జోడిం చుటయు శాసనములందుఁ గానవచ్చును. నేఁడు మనము కుం డలీకరణముచేసి వ్రాయునట్లు వారును నధికపదములను జేర్చి యుండవచ్చును. తత్పదన్యాసమున వారు ప్రత్యేక ప్రయోజనము లనుగూడ నుద్దేశించియుండవచ్చును. ఈ యధికపదవిన్యాసవిధా నము సూత్రప్రాయమై శాసనచ్ఛందస్సులందుఁ బ్రచురముగాఁ జిత్రింపఁబడుటయు స్పష్టముగాఁ గానవచ్చుచున్నది.

శాసనకవులు తొలఁగించిన నొకనడకయు మేళవించిన నిం కొక నడకయు నేర్పడునట్లు నేర్పుగాను బొందికగాను వైయక్తిక నామాదిపదముల నీ రేనాటిచోళశాసనములం దచ్చటచ్చటఁ గూర్చినట్లు కానవచ్చును.

రాజనామాభివ్యక్తికిని ప్రయోజనాంతర సంపాదనమున కును నిందుఁ బ్రయోగింపఁబడిన ధనంజయు అను పదమును గుండలీకరించుచో నీ క్రిందిరీతి ద్విపదపాదము లేర్పడుటి కవకా శము గలదు.

ఎరికలు ముతురాజు
రేనాట్టు ఏళ
చిఱుమూఱి రేవణ
కాలు పంపు చెను

ఊరు కాజటి కళా

ఊర్ణి వారు

ఊరి - - -

ఛందస్స్వరూపసిద్ధములగు నిందలి స్వల్పసంస్కరణములు యతిప్రాసలు చాల సహజములు శాసనసంప్రదాయ సిద్ధములు నై యున్నవి.

పాదసమత భ్రష్టమై వికృతముగా దోచు విషమగతి పద్యములను నాడును బండితు లీసడించియుందు రనవచ్చును. పదయతిప్రాస లెంత లేదాయమున నున్నను గాల్పనికములగు నిట్టి విచిత్రధోరణు లాంధ్రచ్ఛందస్సౌందర్యము నపేక్షించు పండితుల కంతగా రుచింపకపోవచ్చును. పండితసంతర్పణము సభిలషించు శిష్టశాసనకవుల ముఖ్యలక్ష్యమీ ద్విపదగతివంటి దగుట సహజము. అయ్యది దమ కవితాపాటవము మెఱయింపది గోరు ప్రౌఢకవు లీ పాదసమరచనలకు నాటి దేశిరచనములందు స్వేచ్ఛా విజృంభితములగు సొగసులను మేళవించి బంధరచనముగా మార్చి యిరుతెగలవారి ప్రశంసలకుది పాత్రులై నట్లు తోచును.

ఇట్టి విచిత్రగతిభేదములు విశేషముగా గానవచ్చుటచే జెవరువాటుగా నేర్పడినవన వీలులేదు. ఆనాటి వాడుకలో నాటుకొని శిలాక్షరములుగా నిలిచినవని చెప్పుటయే యొప్పని తోచును.

ఇట్టివింత లీ ప్రాచీనశాసనపద్యము లం దనేకములు గాన వచ్చుచు దెలుగురాజుల మణిహారములో దేనాటిచోళరాజులను నాయకమణులనుగా నేర్పఱచుటయేకాక నన్నయభట్టారకుని

యాంధ్రమహాభారతమునకుఁ బూర్వమున్న శాసనారణ్యమున కొక పూలబాటను బ్రదర్శించి శాసనశిలల నమూల్యములగు మణి శిలలుగా వెలయించుచున్నవి.

ఈ వింతలవింగడము, ఛందో భాషా మూలసూత్రములు, శాసనరచనముల స్వరూపస్వభావములును గొంతవరకు "ప్రాచీ నాంధ్రశాసనములు-ఛందోవికాసము" అను నా పరిశోధనరచనమున వివరింపఁబడియున్నవి.

ఇందలి పరిశోధనాంశముల ననవరతము మనన మొనర్చి చుండఁగాఁ బొడమిన యూహల యాకారమే యీ చిఱుతకవిత శిలాక్షరి. రేనాటిచోడరాజుల యాస్థానము నలంకరించిన శాసనకవి రాజు నెలకొల్పిన

చిఱుతయల్లికలలో
జీర్ణసూత్రాలలో
శిధిలోపలోత్కీర్ణ
శిష్టరూపాళిలోఁ

గల యంతస్సార మతిప్రాచీన గ్రంథావాప్తి కాశావాదము విస్తరింపఁజేయు ననుగ్రహయు,

ప్రకృతిధర్మజ్ఞుఁడౌ
వరశ కిమంతుండు
ప్రాపెలుఁగు వెలిఁదీసి
భావిపథ మొనరించు

నను నాశయముపైఁ గల మక్కువయు నన్నిట్టి ప్రయత్నమునకుఁ బురికొల్పినవి.

ఆదికవిరాజు

ప్రాచీనులందుఁ గాసవచ్చు నంతస్సారము, నైతికబలము, దైహిక మానసిక శక్తులును దరతరముల దిగజారుచు సన్నగిలుట ప్రకృతిధర్మము. సుఖావకాశములు నాగరికతావికాసము గ్రమముగా వృద్ధినొందుచుండ, వైజ్ఞానిక శక్తియందు మెఱుఁగులు దిద్దుచు సాంఘికపురోభివృద్ధికిని నవ్యసౌందర్య సౌఖ్యములకును మెట్లు కట్టుకొనుట మానవుని స్వభావము. వికాసము నియమబద్ధమగుచో సాంఘికజగత్తు ప్రకృతిధర్మములకు లోఁబడియుఁ బ్రమాదముల కెరగాక సత్య శివ సౌందర్యమ్ముల కిమ్మగు నుద్యానవనములతో విస్తరించును. నియమబంధములు సడలినచో జాహ్యవికాసము భాసించినను నాంతరసౌందర్యము ధర్మదీప్తియు నంతరించుచు మహారణ్యసదృశమై, యందలి మంచిగంధపుమ్రాసీక్రిందిరీతి-

లోకానందన చందనద్రుమ సఖే
నాస్మిన్ వనే స్థీయతామ్
దుర్వంశైః పరుషై రసారహృదయై
రాక్రాంత మేత ద్వనమ్
తే హ్యన్యోన్య విమర్ద జాత దహన
జ్వాలావళీ సంకులా
వ స్వాన్యేవ కులాని కేవల మహో
సర్వం దహేయు ర్వనమ్.

(లోకమున కానందము గలిగించు చందనవృక్షమా! కఠిన
ములు నిస్సారములు హృదయశూన్యములు నగు చెడు వెదురు
చెట్లతో నిండిన యీ యడవిని విసర్జింపుము.ఈ చెడు చెట్లొక
దానినొకటి యెరసికొన(బుట్టెడు నిప్పుమంట లా తరుసంతతిని
మాత్రమేకాక యీ యడవినంతయు దహించును.)-అని కవిప్రబో
ధితము కావలసివచ్చెను.

నిర్దుష్టమార్గమున ముందు కేగుటకు స్వల్పాక్షతులయ్యు
ననల్పకాంతిని బ్రసరించు ప్రాచీన వాఙ్మయరత్నములు కరబదరస
మానములు కావలయును. ఆ రత్నములు వెలయించిన యమరజీ
వుల కంజలి ఘటించు సౌజన్యము కావలయును.రత్న మెంత
ప్రాఁతదైన దాని వెలుఁ గంతగంభీరమై ప్రయోజనకారి య
గును.

ఛందస్స్వరూప యగు నాంధ్రవాగ్దేవి బాలయై నిజజనకుఁ
డగు రేనాటికవిరాజు పూరింటి నీడలో బహిశ్శాలావేదికలపైవన్నె
చిన్నెలు నేర్చినది.నన్నపార్యుని విశాలమందిరమునకుఁబెంపు
డువోయి యచటి సాంస్కృతికశోభ సలవఱచుకొని లావణ్యవ
తియై ప్రకాశించినది. కవిరాజ శిఖామణి యగు నన్నెచోడభూపతి
కరగ్రహణమునఁ బ్రబంధాంగనయై కుమార సంభవమును గాంచి
నది. తిక్కనార్యదేశికునొద్ద లౌకికవిజ్ఞాన సారము గ్రహించి
భక్తపోతనను బడసి ధన్యురాలై యన్యమహాకవుల పూజ లంది
మిన్నందినది.

ఇట్టి యాంధ్రవాగ్దేవి నాత్మసుతగాఁ గాంచి యా వాణీని గావ్యకవియగు నన్నయభట్టారకునకుఁ బెంపుడుకూఁతురుగా నర్పించినతొలితెలుఁగు వెలుఁగుబీడగు శాసనకవిరాజు నాదికవిగాను వాగ్దేవీవిలసనమునకు మూలకవిగాను నిరూపించుటకే ది

"మహితనన్నయ్యయున్
మధురశాసనకవిని
మాన్యుఁడని యాద్యుఁడని
మన్నించు పుష్పకవి
మానసనిధనాటిక"ను మది నూహించి స్వతంత్ర చిత్రగతులతో వెలువరింప యత్నించితిని.

సాంఘికపుబోధివృద్ధిని సాధించునవి పదవులు. కుఱుచ వయ్య గొప్పవయ్యఁ దత్తదుచితరీతిఁ గురిచీల నియమములను నిలఁబెట్టుటలోనే వ్యక్తుల శక్తిత్యాగముల నెన్నవలసియున్నది. క్షణికమగు స్వార్థమునకై యమూల్యమగు నాత్మోన్నత్యమును ధర్మసూక్ష్మపరిత్రాణమును బలివెట్టినవారుకారు ప్రాచీనులు. బాహ్యావేషమునందు వ్యర్థ లౌకికదంభ ప్రకటనమునందుఁ బరిణతచిత్తు లాధునికులు. ఇది సామాన్యోక్తి. అపవాదము లెప్పుడు నపరిహార్యములే.

ధర్మసారుఁడై పూరింట వెలసిన తాతగారికంటె నవకాశలబ్ధమైన బంగరుగొలుసుల నుయ్యాల లూఁగుచు ధర్మబలమును దిగజార్చుకొను మనుమఁడు ఘనుఁడని నేఁటివారి హృదయములలో నేమూలనో ధ్వనించుచుండును.

ఈవిషయముల నాత్మపరీక్షతో దేల్చుకొనుటకై ప్రజా హృదయఫలకముల ముందుంచిన నవ్యాల్ప చారిత్రకమిశ్రితమైన కల్పితగాథ యిది.

ప్రస్తుత కథాంశమునందు-దత్తపదవి యేకైక స్వర్గలోక శారదాపీఠము. ఒసగినవాడు త్రిలోకాధిపతి దేవేంద్రుడు. ఆహూతుడు డాంధ్రకావ్యమూలపురుషుడగు నన్నయభట్టారకుడు. అయ్యె నా వాగనుశాసనుడు - శ్రీ శాసనకవిరాజు

'పదపుష్టి తయిగైన
ప్రౌఢెనుగుబాసలో
వెదచల్లె బదరుచులు
వితత శాసనశిలల'-ననియు,

'ఎరువుసొమ్మ్మల బరువు
పరిధవిల్లెడు నాదు
సరస కవితాశక్తి
పరికింప భావ్యంబె' యనియు

బ్రవచించుచు నా రేనాటి తాతయ్యగారి ఘనశిలాక్షర ప్రతిష్ఠను బీతార్హతను బ్రతిపాదించి వినమ్రతను బ్రదర్శించి ధర్మనిరతికి మార్గదర్శకుడయ్యెను.

కథాసంగ్రహము

ఒకనాడు సరస్వతీదేవి తన నేర్పంతయు నుపయోగించి నాట్యము చేయుగోరును. తన నాట్యమున కనువగు క్రొత్తభాషను బారిజాత పుష్పములతో నలంకృతమును, నమృతరుచిరము నగు తన

కేళపీఠినుండి సృష్టించుకొనును.అదియే తెలుఁగుభాష.నలువరాణి నాట్యమును రక్తికట్టించు తెనుఁగుబాస.

తెనుఁగుగొప్పఁదనము దేవేంద్రుని హృదయము నాకర్షించును.అతఁడు తన దేవసభలో నేకైక మహాంధ్ర శారదాపీఠము నేర్పాటుచేయును.యుగకవి యగు శాసనకవిరాజా పీఠము నలంకరించును.

బ్రహ్మదేవుఁడు తన భార్యయగు భాషాదేవి కానందము కలిగించుటకై యుత్తమకవితాసంపన్నుఁడగు నొక యాంధ్రమహాకవిని సృజింప సంకల్పించును. ఆబ్రహ్మసంకల్పము మేఘ-గంగా-బ్రహ్మల దివ్యశక్తిసమ్మిశ్రణ భావమున వికసించి నన్నయగ రూపొందును.ఆంధ్రమహాభారత మా పుట్టువునకు ఫలము.

కొంతకాలముతరువాత నన్నయభట్టు దేవసభకు వచ్చును. ఆ యతిథి కింద్రుఁ డిచ్చు గౌరవపీఠము మొదటి తెలుఁగుకవి యెక్కియున్న హంసపీఠము.నాఁటివరకు నా పీఠ మల్పశక్తులతోఁ జిన్నదిగ నుండును.అది యద్భుతశక్తులతోఁ బెరిఁగి పెద్దదై నన్న పార్యుని సేవింపవలయు ననని దేవరాజు శాసించును.ఆ యాజ్ఞనను సరించి శారదాపీఠము మహోన్నతమై నన్నయకు స్వాగతము పలుకును.బృహస్పతికూడఁ బీఠ మలంకరింపుమని నన్నయను గోరును. కాని వారి యాహ్వానము, ప్రశంసావచనములు నా వాగనుశాసనుని గదలింపలేకపోవును.ఆ వినయసంపన్నుఁడు చలింపక యాలోచనామగ్నుఁడై యటులనే నిలిచియుండును.

బృహస్పతి నన్నయకు దేవసభలోని రాజరాజ చోడరాజ కవిరాజుల నెఱుకచేయును.

తా నా పీఠమునకు దగననియు రేనాటికవిరాజే శశ్వత్సం భావనీయుడనియు నన్నయభావన.తన యల్పజ్ఞతను స్పష్టపఅ చుచు నా నిత్యసత్యవచనుడు రేనాటికవిఖ్యాతిపలుకు తన భారత మునకు బునాదిఖ్యాయియని చాటిచెప్పి,యా మహాకవిని దింపి తన్ను బీఠ మెక్కించుట ధర్మవిరుద్ధ మను భావమును దెల్లము చేయును.

ఇంద్రుని శాసనము జరుగవలయును.నన్నయ చెప్పిన ధర్మ ముగూడ నిలువవలయును. ఇందేది తొలగినను దేవరాజునకు ముప్పు వాటిల్లును. ధర్మమార్గము వీడక తనమాట నిలుచుట యె ట్లనునది యింద్రున కేర్పడ్డి చిక్కుసమస్య.

ఇట్టి క్లిష్టపరిస్థితిలో దేవేంద్రునకు దిక్కు దేవ దేవుడే. ఆ మహావిష్ణువు చెప్పు తీర్పు-రేనాటికవిరాజు వైకుంఠమునేరుట; నన్నయభట్టారకు డాంధ్రశారదాపీఠమునెక్కుట.

బృహస్పతి నన్నపార్యుని ధర్మప్రవృత్తిని వినయసంపత్తు ను మెచ్చుకొనును.నన్నయ తొలితెలుగుకవి కంజలి ఘటించును.

దేవేంద్రుడు శాసనకవిరాజుచిత్రమును శారదాపీఠోర్ధ్వ భాగమున నెలకొల్ప విశ్వకర్మను నియమించును.

సమస్తదేవతలు భక్తితో నొడలుమఱచి శాసనకవీంద్రు నారాధింతురు.

తనకు లభించిన యున్నతికి మూలాధారభూతులు రేనాటి చోడరాజులే యని వెల్లడించుచు విష్ణుకవిరాజు వైకుంఠమున కేగును.

పుష్పాంజలి

అదరు నా మెరిటు ఘనకాంతి
యనుచు నెన్ని
ఆదుకొని నన్నిన్నియేఁడు
లాదరించి
అమిత విద్యాకళాపేక్ష
నమృత మిచ్చి
ఆంధ్రభూ బుధ మహాజనుల
యబ్జవిలస
దనఘ దివ్యహృదయమ్ములకు;
హ్లాదబొదు
నందు నన్నెత్తి ప్రేమతో
నా కలంబు
నందుఁ జిందెడు సిరానుదుల
నచ్చుహత్తు
నట్లు చేసి వినువీధి నిడి
న ఘనమతుల
కర్ధరామేశ రూపులకు
నతులభక్తి
నంజలి ఘటించు యిత్తు హృద
యాబ్జమధువు.

మ న వి

"ధర్మము మూలము జగతికి
ధర్మమె ధనసుఖము లిచ్చు;ధర్మమె దైవం"
బోర్మివిడిచి చెడుతీర్పిడ
స్వర్మహిపతియేని భంగపాటునఁ గుములున్.

అను నాదికవి సూక్తిపై మనసుంచి చారిత్రక సుధాసిక్తమగు శిలాక్షరీ రూప ధర్మకథాసద్మమును జిత్రించితిని. ఈ చిఱు కృతి మత్ప్రీత్యగ్రపరిశోధనభావనాఫలము 'ప్రథమాంధ్రకవి — దేనాటి కవిరాజు' సత్ప్రథను సంతరించుకొనిన యస్మత్కులాగ్ర సంతాన చింతామణి.

ఏతదక్షరవాటికాజటాశిఖఁ దొలిపలుకుల నలంకరించిన వేదమూర్తులు డాక్టరు దివాకర్ల వేంకటావధానిగారికిని, ధర్మసార వేదులై నాకలమునకుఁ ద్రిశూలసామ్య మిడి నిర్మలాంతరంగ రస తరంగము లూఁగ ననుమెచ్చి రాగసుధా స్నాతునిగాఁజేసిన సౌమ్యమూర్తులు శ్రీ అబ్దుల్ మహ్మూద్ (Director of Public Libraries)గారికిని, నివేదనరూపము నిజభావ సురభిళము నిర్ఝర నిర్ఝర రస నిభము నగు మనస్సుమమధు విడి నా రచనల విలువ లేవో కొనియాడిన సుమనస్స్వరూపులు శ్రీ బి. వేంకట్రామారావు గారికిని, మదల్పాక్షరాకృతికి మధురాత్మసుధాద్రవ మలఁది చిత్ర రూపముగా మలఁచిన అశేషాంధ్ర జనసన్మానసంఘకోటి సంఘటిత హైద్రాబాద్ సన్మానసంఘ కార్యదర్శులు శ్రీ యల్. యస్. మాధవ రావుగారికిని నాకృతజ్ఞతలు.

వారివారుగ వేల్వేలు మహో
దారులైన యాంధ్రీ పుత్రులు
దారి ముందుఁ జని యాదర మొప్పన్
కొఱు మబ్బులను వాతహతిన్
పాఅంద్రోలుచుఁ బదివర్షంబులు
పాలనిండు కృతికై నాకై
పోరిరి వందన మందఱ కిడుదున్
కైలు మోడ్చి ఘన వినయమునన్.

చేతుల్ మోడ్చి నమస్కరించెదను
నీతి పేత్తలకు సద్విద్వ
ద్భ్రాతంబున కార్యమిత్ర తతికిన్
ప్రీతిఁ జిత్తసుధ యుప్పొంగన్.

—నిలాక్షరి.

L. Venugopal Rao.
B. E.
Junior Engineer.

3-5-582 Himayat Nagar,
Hyderabad.
27-11-69.

అందాలపూలమాల

1 కలవులే
ఇలలోన
కవిత లెన్నో
కావులే
ఏవైన
దీని కొన
గోటికైన!

2 పాతభాషలో
కోతుల
తొలచినావు
క్రొత్తరీతితో
కైతను
మలచినావు!


3 తెలుగు తోటలో
ఇది యొక కొత్తబాట
తరతరాల కొక
భావాలమూట!

4 వెలుగులే
కలకాలం
ఈ క్రొత్త
కవిత
నిలచులే
భావిలో
నీ దివ్య
ఘనత!

5 తెలుగు
వాణికె
అందాల
పూలమాలె!
కవుల
కవితకె
ఇది యొక
సవాలె!!

L. Venugopal Rao

'చిత్రాక్షరీ' కావ్యగానసభ



L to R. Dr. Tangirala (Author), Prof. S.Viswanatha Sastry (president, Reception Committee), Dr. R. Subrahmanyam (Chief guest), Prof. K. Lakshmi Ranjanam Dr. T. V. N. Sastry

ప్రథమంబైన శిలాక్షర స్ఫురదురు
గ్రంథమ్ము పట్టార్థినై
బుధులన్ దీవన వేఁడి ప్రాసితిని ద
త్ప్రాతోక్తు లభ్యున్నతిన్
ప్రథఁ గూర్పన్ గళమెత్తి పాడితిని వి
హ్వార్థోరు భావాఢ్య వా
గ్విధి నాంధ్రాద్యకవిన్ శిలాక్షరి కథన్
విశ్లిష్ట ధర్మ ప్రథన్.

పెనుధరపెట్టి పండు కొని
విద్దెల తల్లికి నిండుభక్తితోఁ
దొనల నొసంగు వేళఁ బయి
తోలిసుమంత పెకల్చి యొక్కెడన్
గనుపడఁజేయు నొండుతొన
కమ్మని రూపును భక్తుఁ డట్టులే
గనిముడి విప్పి తొక్కెడన
కాంచరె విజ్ఞులు శేషరత్నముల్.

శిలాక్షరి

(గేయ నాటిక)

పాత్రలు

శాసనకవిరాజు

(పచ్చని మొగము ,తులసిదళముతో నొప్పు పిలక, విశాల నేత్రములు, తెలుపు ఎఱుపు పసుపు రంగులుగల పంగనామము, మొనదేలిన గడ్డము సొగసు లీనుచుండ శాంతమూర్తియై ప్రకాశించు విష్ణుభక్తుఁడు. ధవళవసనధారి.)

దేవేంద్రుఁడు

(వేయితామరపూలవంటికన్నులు మేనఁ గలవాఁడు. నూఱంచులుగలిగి పొడుగై ధవళకాంతుల నీను వజ్రాయుధము ధరించినవాఁడు. హేమాంబరధారి.)

బృహస్పతి

(ముసలిమహర్షి; శ్వేతవస్త్రధారి.)

నన్నయభట్టు

(వినయగుణసంపన్నుఁడు; నీలచేలధారి.)

హంస

(అపూర్వవాక్ప్రౌఢిమను వెలయించుచు వీనులకు విందుగాఁ బాటలూఁపు జాణ.)

వాచకరోచకులు

(దేవభటులు.)

నటీసూత్రధారులు

శ్రీనాయకం ద్విపబలం ఘన బుద్ధి భావం
నృత్యే పరిభ్రమిత గేయ పదస్వరూపం
లక్ష్మీ మనోబల వచఃపదసార సిద్ధ్యై
వందే సుతం పశుపతే ర్ధృతవైరి గర్వమ్. 1

---

1 శ్రీమనోహరుఁడగు విఘ్నేశ్వరుఁడు బలము నేనుఁగు తలయు బుద్ధిని మానవదేహముఁ బ్రదర్శించుచుండఁ జిత్రరూపుఁడై వెలుఁగొందు దివ్యమూర్తి. ఆ శివకుమారుఁ డొకనాఁడు నృత్య గాన కళా లోలుఁడై చిందులుద్రొక్కుచుండెను. అది చూచి చంద్రుఁ డపహసించి యతని క్రోధాగ్నికి గుఱియయ్యెను. దానితో నా చంద్రునిగర్వము పటాపంచలయ్యెను. ఐశ్వర్యము, మనోబలము, వాక్పాటవము, ధర్మ విజయము సిద్ధించుటకై యట్టి గణాధిపతి యిందు ధ్యానింపఁబడుచున్నాఁడు.

నీలాకాశవితర్ది నభ్రశిలలన్
విద్యుత్ప్రభాపాళితో
నేలన్ జుక్కలు రాల జిల్గు నుడులన్
సృష్టించు రేరాజుపై
లూలామాలపు వజ్రి మేఘ హయముల్
దూకంగ విన్నట్టులో
బాలేందున్ గళసీమ మబ్బు లిడు శ
ర్వాణీప్రియుం డోమితన్. 2

---

2. నీలాకాశమునఁ జంద్రకాంతిలోఁ జి ఱు మ బ్బు లు మెఱయుచున్నవి. మెఱుపుఁదీఁగెలు వింతశోభను వి స్తరింపఁ జేయుచున్నవి. ఎడనెడ నక్షత్రములు మినుకుమినుకుమను చున్నవి. కొన్ని మేఘములు చంద్రునివైపు ప్రయాణించుచు న్నవి. ఇట్టి ప్రకృతిదృశ్య మిందు వర్ణింపఁబడుచున్నది.

కళానిధియగు చంద్రుఁ డిందుఁ గవిరాజుగా వర్ణింపఁ బడుచున్నాఁడు.

ఆ కళాశిల్పి మేఘశకలములను శిలాఖండములుగా నొన ర్చుకొని నీలాకాశమను విశాలమైన యరుఁగుపై నచ్చటచ్చటఁ

బేర్చుకొనెను. ఆ రాళ్లపై మెఱుపుఁదీఁగెలుగా నేర్పడియున్న కలములతోఁ జక్కని యక్కరములను జెక్కుచుండెను. కొద్ది కొద్దిగాఁ గ్రింద రాలుచున్న సిరాచుక్కలును జెమటబొట్లును జుక్కలై యేర్పడినవి.

మేఘవాహనుఁడగు దేవేంద్రుఁడు చంద్రుని గొప్పఁదనము గుర్తింపలేక యతనిని దిగఁద్రొక్కుటకై తన మబ్బుగుట్టి ములను గొన్నింటిని దూఁకించెను. ఆ గుట్టిములు చంద్రుని మట్టుపెట్టి సిద్ధపడినవి. అంతలో వ్యోమకేశుఁడగు శివుఁ డడ్డుకొని యా కళానిధిని గాపాడి తన తలపై ధరించెను. మరియు నా నల్లని మబ్బుతునకలను జిదిమి తనకంఠమున రాచుకొనెను. అట్టి పరమేశ్వరుఁ డిందుఁ బ్రార్థింపఁబడుచున్నాఁడు.

ఇందు వర్ణింపఁబడిన సంఘటనములు, రేరాజు, వజ్రి మొదలగు పదములు నీక్రింది నాటికాకథాంశములను ఛాయా మాత్రముగ సూచించుచున్నవి.

శాసనకవిరాజు రేనాటి విస్తరించిన గొప్పశిలలందుఁ దెలుఁగు వెలుఁగును బ్రసరింపఁజేయును. తన కళాసంస్కృతుల ప్రభావముచేఁ జివరకు స్వర్గపదవి నందును.

దేవేంద్రుఁ డా కవిరాజుఘనతను సంపూర్ణముగా గ్రహిం పనివాఁడై యా భాషాశిల్పిని బదవినుండి తొలఁగించును. వాగనుశాసనుఁడగు నన్నపార్యుఁడా మొట్టమొదటి తెలుఁగు కవివెలుఁగు నత్యున్నతస్థాయిలో నిలఁబెట్టి ధర్మమార్గము ననుసరించును.

నిద్రా నాటక తంత్ర దౌష్ట్యములకున్
వెన్నుపు సత్యాళవై
భద్రాధ్యక్ష పదాంగ లేఖరతి నీ
వాసించు వాలై శిలా
హృద్రేఖాకృతి సత్కళల్ నిలుపు బ్రా
హ్మీ భాగహీనాకృతీ!
చిద్రాధర్మ వికీర్ణ వృత్తము లెదన్
జీర్ణింప వెల్గొందుమా. 3

---

3. సరస్వతీప్రార్థనతో నొప్పునీ పద్యమునందలి పదశక్తిచే స్వార్థపరుల సవరణలకు వశముకాసిదై చారిత్రక సత్యాంశము లను సాక్షాత్కరింపఁజేయు శిలాశాసన మీక్రిందిరీతి స్మరింపఁబడుచున్నది.

ప్రకాశించు శిలలహృదయములో గీటువై రూపొందిన శాసనమా! నీవు యథార్థములైన చారిత్రకవిషయముల నపేక్షింతువు. అవి నీయందు స్థిరములై యున్నవి. ఒరుల కపటతం

త్రములన్న నీ వేవగింతువు. వానిని దరిఁ జేరనీయవు. మేలు గూర్చు నమూల్యపదములుఁ దదంగములు నీయందుఁ జొక్కఁ బడియున్నవి. ఆ బంగరునుడులను, విలువగల వాని యర్థము లను నీ వెల్లపుడు నాసింతువు. నిజమైన యంశములు, మంచి కళయు నీ గుండెలో దాఁగియున్నవి. అయ్యా నీ సారస్వత స్వరూపము సంపూర్ణవికాసము నందక కొంత కొఱవడియున్న మాట నిజమే. పద్యములు పగుళ్లలో నలిఁగి యెగుడుదిగుడుగాఁ జెదరఁగొట్టఁబడి యెన్ని యో చిక్కులకు గురియైనవి, నిజధర్మ ములను గొంతవరకుఁ గోల్పోవుటయుఁ దటస్థించినది. దానికై యెక్కువగా విచారింపవలసియే యున్నది. ఈ లోటుపాట్లను నీ వెటులో సర్దుకొని గుండె దిటవుపఱచుకొని సంతృప్తి సంత రించుకొని ప్రకాశించుము.

(ప్రార్థనానంతరము)

రంగస్థలమున సూత్రధారుఁడు ప్రవేశించును

(తెరవైపు చూచి)

ఆడ రావే పాడ రావే

అతివ! నాటికనాడ రావే

రసిక పండిత విసర మియ్యది

విసువు చెందక వేగ రావే.

4 నారికేళివిహారసమమౌ

నవ్య నాటిక నాడ రావే.

---

4. సూత్రధారుని మాటలలో నీ నాటిక పాయసమువలె మధురమైనదని యొక యర్థము, నారికేళపాకమున నొప్పుచుఁ బ్రౌఢభావ బంధురమై మెఱయునని యింకొక యర్థము స్ఫురించుచుండును.

నారి = ఓ రమణీ, కేళివిహారసమమౌ = క్రీడావిహారముతో సమానమగు, నవ్యనాటికను = క్రొత్తనాటికను, ఆడన్, రావే

నారికేళి-విహారసమమౌ...

12

నటి

(ప్రవేశించి)

ద్రాక్ష రసమును ద్రావి పెరిగిన
రమణి నయ్యా! లక్ష చెప్పుము
నారికేళ ఘనార్ధ మధురస
ధార లూర్చగ దగను వేపకు.
సుద్దులెన్నెడు పెద్దలైనను
సులభ దృశ్యము చూడ వత్తురు.
సుడులగ దిరిగెడు నుడుల విసరితె
గడుసు వేషము గంటి; కలగెడు
శుష్క వాదపు శోష రెందుకు?
సులభ నాటిక చూడవయ్యా.

సూత్రధారుడు

5 ప్రజల తత్త్వం బరసి కమ్మని
6 పాటలక్ష్మ వ్యాప్త మలయజ
ప్రస్తరార్భటి వ్రాలు ఘనమణి
భావిశారదతావిహారము

లంది పదముల్ నాల్గు మూఁడై
యక్షు లదరఁగ నలరి గుడికొని
యించుమించులచంచలాకృతి
నెసఁగి యెడనెడ నెమ్మి పురివిరి
నలరి వ్రాలన్ దళిత సమగతి
నాడ ననువై యంగ విస్తృతి
వరసుఖార్థప్రగతికవినుత
భావదృశ్యము పట్టి యెంచితి.

---

5. ఇందు శ్లేష చిత్రగతులు స్ఫురింపవచ్చును. ఈ స్ఫూర్తి వలన నీనాటిక (i) అర్థప్రదముగను (ii) శిలాశాసనరచనముల గొప్పఁదనమును జెప్పునదిగను (iii) మనోహరముగను నున్న దని భావింపవచ్చును.

(i) ఈ భావనాటిక ప్రజల యభిరుచుల కనుగుణమైనది. శాస్త్రీయలక్షణములతో నొప్పునది. కలహంసపలుకులవలె శ్రుతి మధురమైనది. రసభావములతో హృదయానందముకలిగించునది. అట్టి యీ నాటికను ప్రదర్శించుచో నిందలి నృత్యమునువీక్షించి యక్షులుగూడ మెచ్చుకొనఁగలరు. పురప్రజలు సర్వాంగసుందరమైన దీనిని జూచి యానందింతురు. కీర్తిధనములు రెండు నిందు లభించును.

ప్రజల, తత్త్వంబు, అరసి, కమ్మని, పాట, లక్ష్మవ్యా
ప్తము = లక్షణంభరితమైనది, అల, అజప్రస్తర = బ్రహ్మపాను
పగు కలహంసయొక్క, ఆర్భటి = ధ్వనియొక్క, వ్రాలు =
అక్షరరూపమైనది, ఘనమణి = తటిత్సదృశమైనది, భావిన్ =
భావికాలమునందు (ప్రదర్శనసమయమున) శారదతావి =
సారస్వతపరిమళమును, హారములు = అలంకారవిశేషములను,
అంది, పదముల్ నాల్గుమూడై = నాలుగుమూడడుగులు
వేయగనే (ఏడుమాటలు వినబడగనే) యక్షులు = దేవతలం
దలి యక్షజాతి, అదరగన్ = నృత్యము నభినందింపగ, అలరి,
గుడికొని = క్రమ్మికొని, ఇంచుమించుల చంచలాకృతిన్ =
మనోహరములగు మెఱుపులకదలికలవంటి కదలికలతో, ఎసగి,
ఎడనెడన్, నెమ్మి = సంతోషముతో, పురివిరిన్ = ఉప్పొంగిన
పట్టణమునందు, అలరి, వ్రాలన్ = అక్షరములందు, దళితసమ
గతిన్ = వికసించిన సమగతితో. ఆడన్ = నాటికనాడగా,
అనువై, అంగవిస్ఫృతిన్ = ప్రదర్శనాంగముల వికాసముచే,
వరసుఖ + అర్థ + ప్రగతి = అధికసుఖధన సాధకమగునదియు,
కవినుత = కవులచే ప్రశంసింపబడునదియు నగు, భావదృ
శ్యము, పట్టి, ఎంచితి.

(ii) కేనాటిసీమయం దెక్కువగా నెల్లమంటినేలలు
వ్యాపించియున్నవి. అమూల్యములగు శిలాశాసనము లనేకము
లందు లభించినవి. అవి సాధారణముగా దేవాలయముల
యందుఁ గనఁబడుచున్నవి. అందలి పదములు చూచుటకుఁ

జాల తక్కువగనే యుండును. కాని లిపియు, భాషయుఁ జాల ప్రాచీనమైన వగుటచేతను, లేఖనవిధానము సరిగా నుండకుం డుటచేతను నా పదములను గుర్తించునప్పుడు కన్నులు చెదరి పోవును. సాకస్వతకళాలంకృతములగు నా శిలాశాసనరచన ముల స్వరూపము గుర్తించి యందలి యర్థము గ్రహింపఁగ ల్గుచో భాషాభిమానుల కెంతయో చేతో మోదము చేకూరఁ గలదు. ఈ భావనాటిక యట్టి శిలారచనముల గొప్పఁదన మును వర్ణించునట్టిది.

ప్రజల, తత్త్వంబు, అరసికమ్మని, పాటల + ష్మ్మ + వ్యాప్త = ఎట్టిమంటినేలయందు (రేనాటిసీమలో) విస్తృతము లైయున్న, మల + యజ = మలినములగు. ప్రస్తర = శిలల యొక్క, ఆర్భటిప్రాలు = ప్రౌఢాక్షరములు (శిలాశాసనరచన ములు) ఘనమణిభావి = గొప్పమణులుగానేర్పడునవి, శారద, తాన్, విహారములు, అంది (స్వయముగా సరస్వతి యఁట విహరింపఁగా) పదముల్ నాల్గుమూఁడై (స్వల్పసంఖ్యాకము లగు పదములతో నొప్పుచు) అక్షులు = నేత్రములు, అదరఁగన్ అలరి, గుడికొని = దేవాలయమందుఁ జేరి, ఇంచుమించులు = ఇక్షుకాండప్రకాశములవంటి ప్రకాశములు (చెఱకువలెరసగర్భిత ములై) అచంచలాకృతిన్ = కదలనిరూపుతో, ఎసఁగి, ఎడనె డన్, నెమ్మి = నెమ్మదగు, పురివిరిన్ = మెలికలు విచ్చుటతో, అలరి, ప్రాలన్ = అక్షరములను, దళితసమగతిన్ = విషమగ తితో, ఆడన్ = ఉచ్చరించుటకు, అనువై, అంగవిస్తృతిన్ =

పదపదాంగవికాసముతో, వర + సుఖ + అర్థ + ప్రగతి = ఉత్తమ సుఖముగలిగించు నర్థముల ప్రగతి కలదైన, కవినుతభావదృశ్యము = కవినుతమై, పటిష్ఠమైన భావములతో నొప్పు నాటికను, పట్టి, ఎంచితి.

(iii) చల్లనివేళ బరిమళించు పూలమొక్కల తావున నెమలి నాట్యమాడుచున్నది. పక్షులన్నియు దగ్గఱజేరినవి. మేఘముల నుండి రాలుచున్న నవరత్నముల (జలధర ఫణిఫణ కీచక జలచర కరిమస్తకేక్షుశంఖ వరాహోజ్జ్వలదంష్ట్ర) ఋక్తిజాతంబులు ముత్తెము లొప్పువర్ణముల వివిధములై-అని రత్నశాస్త్రోక్తి) కాంతులు నెమలికాంతులతో గలసి యాప్రదేశమున కొక యద్భుతసౌందర్యము చేకూర్చినవి. ఆ నెమలి పాటలతో వినోదించుచు గొంతసేపు నేలమీదను, గొంతసే పాకసమునందును దిరుగుచు నృత్యముచేయుచున్నది. దాని పదవిన్యాస చలనములతీరు చిత్రవిచిత్రముగా బొడకట్టుచున్నది. నెమలికన్నులు రాలిపడుచున్నవి. ఇట్టి మయూరనృత్యముతో సమానమైన భావనాటిక నెంచితిని.

6. పాట, లక్ష్మ, వ్యాప్త, మల, యజ, ప్రస్తర, ఆర్భటి, (పాటమొదలుగాగల యీ యేడుపదములు) వ్రాలు, ఘన, మణి, భావి, శారద, తావి, హోరములు (వ్రాలుమొదలుగాగల యీ యేడుపదములను) అంది (క్రింది యేడుపదములు వై యేడుపదములకు బూర్వభాగమున గ్రమముగా జేరి)

పదముల్ నాల్గుమూఁడై (పై యేడుపదములలో మొదటి నాలుగు నొకరాసిగాను దరువాతిమూఁడు నింకొకరాసిగాను విడివడి) అక్షులు, అదరఁగన్, అలరి, గుడికొని (మొదటినాలుగు 'ఇకారము' తోఁ గూడియు) ఇంచుమించుల చంచలాక్ష్మిన్, ఎసఁగి (తరువాతిమూఁడును 'ఇంచు' క్రియ్యయముతోఁ గూడియు) ఎడనెడన్, నెమ్మి, పురివిరిన్ = మెలికలు విడుటచే, అలరి, దళితసమగతిన్ = విషమగతితో, వ్రాలన్, ఆడన్, అనువై, అంగవిన్యస్తిన్—ఈక్రిందివిధముగా విస్తరించి—

1. వ్రాలు + పాట + ఇ = వ్రాలుపాటి (అక్షరములు ప్రామాణికములగుట)
2. ఘన + లక్ష్మి + ఇ = ఘనలక్ష్మి (అక్షరములు మెలుపులవలెఁ జంచలములై శాసనపరంపరలందు రూపుమార్పులతోవికసించుట; శాసనశిలలు మేఘశకలసదృశములై యలరారుట)
3. మణి + వ్యాప్తి + ఇ = మణివ్యాప్తి (పదములను మణుల వ్యాప్తి నెనయుట)
4. భావి + మల + ఇ = భావిమలి (అర్థకాంతితో స్వచ్ఛములై యలరుట)
5. శారద + యజ + ఇంచు = శారదయజించు (భాషామూర్తిచే సేవింపఁబడుట)
6. తావి + ప్రస్తర + ఇంచు = తావిప్రస్తరించు (భావపరిమళము వ్యాపించుట)

7 పడయు మోపికవాణికళవెస
భారతి ద్యుతిఁ బొడ నలువై
పులకరమ్ములఁ బూను జనసభ.
వెలుఁగు నాటికవిఖ్రుతమ్ముగ
గేయపాయస వాయనమ్మును
గేలఁ దాల్పుము కీ ర్తి నొందుము.
ఏ నెఱుంగని యెంతొ పెద్దల
కింగిలీసుల రంగు లింపుల
నింపుచున్న సినీమ మెండుగ
నిండ, జీవము తాండవించెడు
మాతృ భాషా మాన్య నాటిక
మహిని గౌరవ మందకుండునె?

---

7. హోరములు + ఆగ్భటి + ఇంచు = హోరము లార్భటించు (అలంకారహోరములు ధ్వనిసేయుట)—

అను సప్తలక్షణములతో నొప్పు శిలాశాసనములను వర్ణించునదై - వరసుఖార్థప్రగతి = శ్రేష్ఠమగు చమత్కారసుఖము నర్థవికాసముఁ గలదగు కవినుతభావవృశ్యము, పట్టి, ఎంచితి.

7. "నేఁటి ప్రదర్శనమునకుఁ గవిజనరంజకమైన భావనాటి కను నిర్ణయించితిని. ఇది నీ మధురగానముతో రక్తికట్టవల

యును. గేయరూపమగు నీ వాయనముతో సభాసదులను సేవించి కీర్తినొందుము." అని సూత్రధారుడు నటిని పోచ్చరించును. ఇందును నీ నాటిక (i) మృదుమధురమని యొక యర్థము (ii) గంభీరభావజటిలమని యింకొకయర్థము స్ఫురించుచునే యుండును.

(i) నీ గాంధర్వకళలను ప్రదర్శించుట కిది మంచితరుణము. వాని నొకమారు మననము చేసికొని రంగస్థలమునందు గుప్పించుము. నిన్నందఱు సరస్వతి దిగివచ్చినట్లుగా భావించుచు నాలుగుముఖములతోడ దీవింతురు. పాయసమువంటి యీ నాటికను వాయనముగా జేసి యీ సభకు సమర్పించుము. ఈ నాటిక నీ చేతి నలంకరించి చాల ప్రసిద్ధికెక్కగలదు.

ఓ + పికవాణి = కోయిలగొంతువలె గమ్మని కంఠము కలదానా! కళన్ = గానకళను, వెసన్ = వెంటనే, పడయుము = పొందుము. భారతిద్యుతిన్ = సారస్వతకళాసంపత్తుతో, పాడన్, జనసభ, నలువై = నాలుగుముఖములుగల బ్రహ్మయై, పులకరమ్మలన్ = గగుర్పాట్లను, పూనున్ = వహించును. వెలుగు = ప్రకాశమానమగు, నాటిక, విశ్రుతమ్ముగన్ = విఖ్యాతముగా, గేయ + పాయస + వాయనమ్మును = పరమాన్నము వంటి గేయమను వాయనమును, కేలన్ = హస్తమునందు, తాల్పుము, కీర్తిన్, ఒందుము.

(ii) ఈ భావనాటికను ప్రదర్శించుటకెంతయో నేర్పు కావలయును. నీవు సరస్వతీవరమున జన్మించిన కళావిశారదవు;

(తెరలో)

(విదూషకుఁడు)

అధర పీడన మర్ధఘంబై

హాయిగూర్చు జనాళి కచ్చట

ఆఁడుపాత్రే యూడ దిచ్చట

హర్ష మెట్లు? ప్రయాస మిగులును.

విదుషీమణివి; నీశక్తి నంతయుఁ బ్రదర్శింపుము. ప్రేక్షకలోకము మైమఱచి కరతాళధ్వనులు కావింతురు. ప్రౌఢమగు నీ గేయ మునుసభకు వాయనముగా నొసఁగుము. నీ కళామహిమచే నీ యినుపగుగ్గిళ్ల వాయనము వడఁబోసినసెనగల వాయన ముగా మాఱఁగలదు. ఈ నాటికవెలుఁగు నీవలన నెల్లయెడలఁ బ్రసరించి కవికిఁ బేరు రాఁగలదు.

ఓపిక = శక్తిని, పడయుము. వాణికళవె = (నీవు) సర స్వతీదేవియంశకలదానవు. సభా + రతి + ద్యుతిన్ = సభారంజక మగు వెలుఁగుతో, పాడన్, నలువై పులన్, జనసభ, కరమ్మ్ర లన్, పూను (చేతులూఁపి ప్రశంసించును.) వెలుఁగు, నాటి = స్థాపించి, కవి, శ్రుతమ్మ్రగన్, గేయపు, ఆయసవాయనమ్మ్రను = ఇనుపపదార్థముల (ఇనుపగుగ్గిళ్ల) వాయనమును, కేలన్ తాల్పుము, కీర్తిన్, ఒందుము.

సూత్రధారుఁడు

చాటుమాటల మూట బాపే
సరస మాడెడిఁ జవుక పలుకుల.
శాంత భక్తినిశాంత మగు నా
స్వాంతమును గనఁజాలఁ డీతం
డనఘ కవికళ నలరు సమహిత
జన మనమ్ముల ఘనత నెఱుఁగఁడు.

నటి

(చిఱుకోపముతో)

8 ఆడువారు పాడువారు
నంద ఱీచట నార్యులైన
అతివ ! రావె! యంచు నన్ను
నలసి పిల్వ నర్థమేమి ?
అన్ని గతుల నాడ గొంతు
లున్న మీకు నుండ వచ్చు.

---

8. ఇంతవరకు నటి నాటికను జదివియుండలేదు. రంగస్థలాంతర్భాగమునందున్న తనయన్న విదూషకుఁ డీ నాటిక యందు స్త్రీపాత్ర లేదని పల్కఁగా విని యామె యులికిపడి

సూత్రధారుఁడు

అల్లిగి వెలుఁగు హంసయాన:
హంసరూపు నందవలయు.

జటిల మృదుల సంస్కృతాంధ్ర
శబ్ద మధుర సరస గీతి
భవ్య భావ భంగు లురల
శ్రావ్య ఫణితి రక్తి గొలుప
నపర వాణి వగుచు నలరి
యద్భుతోక్తి లాడవలయు.

తనమగనిపై మెత్తని కినుక నెరపుచు నిట్లు శ్లేషోక్తులతో దెప్పును. "నన్ను రమ్మనుటకుఁ బొమ్మనుటకు నెట్లు శాసించుట కైనను మీరు సమర్థులు. స్త్రీపాత్రప్రసక్తిలేని యిందు నన్నేల పిలువవలయును? మీ రేవేషము వేయుటకైనను దగుదురు. ఏనాటకమైనను నాడుదురు. ఆఁడవేషమునకు సరిపడు గొంతు మీ కుండవచ్చును. కాని మగవేషమునకుఁ గుదురుకొను గొంతు నాకు లేదు"

23

నటి

అపరవాణిని నేను
అపరసన్నుత వీవు

అది యట్టు లుండ ని
మ్మాతురత మది హెచ్చె.

హృద్యమైనట్టి దీ
యితివృత్త మని తోఁచు

నీ మహాత్ముని చరిత
మిం దందమె పెలుఁగు

నెవ్వ రీ చిత్రకథ
నివ్వటించిరో చెపుమ!

త్రవ్వి యీ కథ లాగు
త్రాడెట్టి దగునయ్య!

సూత్రధారుఁడు

మనతెలుఁగు మూలకథ
తెనుఁగు తొలికవి చరిత

కన "శిలాక్షరి" యనెడు
కడుఁగ్రొత్తపే రొందు.

కవి యెవ్వరో కాదు

రవి తెనుఁగు తమ్ములకు

సద్విబుధహితుఁడు మన

సన్మిత్రుఁ డతివరో

భాషాభ్రపథ మేలి

పడసె 'డాక్టరు' బిరుదు.

నయ తంగిరాలోప

నాముండు నారాయ

ణాహ్వయుం డాతఁ డీ

నవ్యనాటిక వ్రాసె.

ఘన ధర్మ విధిమూర్తి

కామేశ్వరుఁడు తండ్రి

కనుఁదమ్ములన్ వెలిఁగి

కామితార్థము లొసఁగ,

వెలుఁగు సిరు లొలయంగ

పలుకు ఫల మొసఁగంగ

నలు దేవి భూపుత్రి

సయగతిన్ గడు మించి

యనలరుచిఁ ద్రిఫలమ్ము

లందించి ధవునికై

ఘనతటిల్లత శోభ,
దనరి కీర్తుల వెలయు
ననఘాత్మ సీతమ్మ
జనని దీవన లొసఁగ,

నా తల్లి తల్లి వం
శారాధ్య దైవమౌ
సావిత్రి యుగ్గుతో
స్వర్ణ దీవనసుధను
ద్రావింప, సద్విద్య
దైవభాషా ఘనుల్
గురు లెందతో కురియ,

గుణములన్ మిన్నయై
వరగురుం డన్న సు
బ్రహ్మణ్యబుధుఁ డోమ,
శ్రేయ మగ్రజ సాధ్వి
శ్రీ సరస్వతి యొసఁగ,

చేరి దరిఁ దమ్ముండు
శ్రీ మాత్మ కనక దు
ర్గారాధకుండు సు
బ్రహ్మణ్యుఁ డలరింప,

శ్రీలక్ష్మి గృహలక్ష్మి
హృది సారమై నిలువ,
నందనాళోభి సం
తాన మాకల్పక
మ్మందమౌ పారిజా
తాఖ్యమ్మి మందార
సారమ్మి సుకుమార
చందనము రుచిమించు
సత్ప్రసవ పంచకము
హృత్ప్రీతి నందింప,
దనకలిమి లోకమై
ధర్మమున్ ధృతి గొలుప
బెను తెనుఁగుపట్టమ్మి
మును ముందుగాఁ గొనఁగ
వినుత భాషామణుల
వెదకు భాషావేత్త
వేసె ముందున కడుగు
వేగవిసె విన్మిఱుపు.

చిఱుత నడకల హొయలు
చిందించు ప్రాఁదెలుఁగు
సిరులు ముత్తెపు వెలుఁగు
గరగరికలనఁ జెలఁగి
బరువైన సత్కావ్య
వాజ్మయ శ్మధర
త్సరుహస్తు లోఁగొంచు
వరతేజమున్ బెంచు -
ముడి తెలుఁగు ప్రాఁబైఁడి
యెదతెగక లభియించు
వడి నాంధ్రభూమి - నను
వరసూక్తులన్ దలఁచి
పెను తెనుఁగు జాతి కళ
గనుల లోఁతులు వెదకి
ఘన శిలాక్షర కళా
జనకు నభివర్ణించె.
స్మృతిఁ దలంపుము! నేను
శివరాత్రిఁ గన్నకల
చెప్పితిన్గాదె నీ
చిత్త మచ్చెరువంద.

సారస వ్యూహమున
స్మేరాననుం డడుగొ
సరస నిజ సిద్ధాంత
సారమ్ము పారింప
స్నాతమై సమధికో
త్సాహమున శ్రీలస
ల్లోదామినుల నింపి
సర్వాంధ్ర ఘనశక్తి
వారివాహాయన
వ్యాప్త రసధును లొలుక
భార సప్త స్ఫార
వర్షముల్ జరుగఁ దుది
గీఃపీఠ శక్తి పతి
కేలెత్తి కాపాడ
గీర్వాణ సుమపూజ
సర్వాంధ్ర హృత్ప్రేమ
వాలాయముగ నందు
వరమిత్రమాతఁ డిలఁ
బ్రకటించె నవభావ
రత్నముల్ భవనుతిన్.

ప్రాచీనాంధ్రము
పరిశోధించుచుఁ
బద్య వికాసము
పరికించెన్.

పద్యారంభం
బాఅవ శత సం
వత్సర యుగమని
వర్ణించెన్.

రేనా డేలెడి
పేఁడుల కవితా
శ్రీనాథత్వము
స్థిరపఱచెన్.

శుభ శాసనకవి
విభు కళ లెన్నుచుఁ
బ్రభఁ దొలికవి యని
ప్రణుతించెన్.

సటి

అది యెట్లు: తొలికావ్య
మగు భారతము వ్రాయు
నార్య నన్నయ సూరి
యాదికవి కాఁడొక్కొ:

సూత్రధారుఁడు

మహిత నన్నయ్యయున్
మధుర కానకవిని
మాన్యుఁడని యాద్యుఁడని
మన్నించు పుష్పకవి
మాననిధ నాటికే
మన యాట నీ పాట
మానినీ మారసము
మహిమగని పనిగొనవె.

నటి

(చిఱునగవుతో నాటికను
గైకొని పరీక్షించి)
గంభీర నాటికా
ఘనప్రదర్శన మిద్ది
కాల మల్పము చూడఁ
జాల పాఠ్యము కలదు.

సూత్రధారుఁడు

9 సుదతిలో! నీ బుద్ధి
సూదంటుతాయంచు
సులభ ధారణ కొప్పు
లలిత గేయ మ్మించు
నాకుఁ దెలియదె యంచ
నడక సుధ్వనుల వే
నునుఁ జేరి పద మధుర
తనుశేష మొసఁగవే.

---

9. "కాలవ్యవధానముతక్కువ యని నీవు భయపడుచుంటివా! నీ భీతి నిర్హేతుకము. నీవు కుశాగ్రబుద్ధివనియు, నీ నాటిక చతురతరసంయోగమాత్రమునఁ గంఠస్థముగా నాటుకొను పాట యనియు నాకుఁ దెలియును. నీవు హంసపీఠము నందు మూఁటి ధ్వనిప్రాధాన్యము భాసించుపటుల శబ్దమాధుర్యమును, శ్లేషార్థచమత్కారమును, జిందించి సభాసదుల నలరింపుము." అని సూత్రధారుఁడు నటినిఁ బ్రోత్సాహపఱచును. రసికుఁడగు నాతని పలుకులందు శృంగారభావము స్ఫురించుచుండును.

(తెరలో)

అవి సప్త పీఠమ్ము
లమరేంద్రు నాస్థాన
మం దున్నతమ్ములై
మధుర దర్శన మొసఁగు.

నటి

(త్వరపడుచు)

సిద్ధమయ్యెను వేది
చేరి పల్కెడు సురలు
చిత్ర పీఠంబు లట
నేత్రోత్సవం బిచ్చుఁ
జిత్రగతి నంచలోఁ
జేరి యిత్తును శ్లేష
మాత్రపడు చున్నవా
రాప్తు లదిగో రమ్ము.

(నిష్క్రమింతురు)

స్థలము - దేవసభ

సమయము - ఉదయము

వాచకరోచకులను నిరువురు గంధర్వులు

ప్రవేశించి దేవసభను వర్ణింతురు.

అవి సప్తపీఠమ్మ
లమరేంద్రు నాస్థాన
మందున్నతమ్మలై
మధురదర్శన మొసఁగు.
బర్హి వృష భేభరా
ట్పద్మ సారంగ హం
సార్హ పీఠములందు
నాసీను లైరి శ్రీ
రాజమా హేంద్రవి
క్రమ ధనంజయ శక్ర
రాజరా జేంద్ర గురు
ప్రథమాంధ్రకవివరుల్. 10

10 రంగస్థలమునం దేడుపీఠములున్నవి. మొదటి యాఱు పీఠములు వరుసగా నిట్లు మహాపురుషులతో నొప్పారుచు మెఱయుచున్నవి.

1. నెమలిపీఠము-మహేంద్రవిక్రమవర్మ
(రేనాటిచోడ మహారాజు)

2. వృషభపీఠము-ధనంజయవర్మ
(మహేంద్రవిక్రమవర్మతండ్రి)

3. గజపీఠము-దేవేంద్రుఁడు

4. పద్మపీఠము-రాజరాజనరేంద్రుఁడు
(తూర్పు చాళుక్య ప్రభువు)

5. హరిణపీఠము-బృహస్పతి

6. హంసపీఠము - శాసనకవిరాజు
(మొట్టమొదటితెనుఁగుకవి)

7. గరుడపీఠము.

ఉరు గపుద్వయ భోభి
గరుడపీఠం బదిగొ!
యుజ్వలారుణ దేహ
ముస్మమిత సిత శీర్ష
మలరార దివి వెలసి
హరిహయుని యెదలాగి
యమరసభ నవనీత
మై నిలిచె నామూల.

ఇరుల నేమూలనో
మఱుగుపడి దశతిరుగ
నరుదైన చెలువమది
యంది హారతు లొసగు.

వివిధోల్క దనతావు
లలయదూరను సాగ
శిరమెత్తి రిత్తయై
పరికించు హరిపదము.

శ్రీవిష్ణుభక్తుడౌ
రేనాటికవిరాజు
జేరి కొల్వగ నీకు
జేవ యెక్కడిదంచు

హంస నాక్షేపింప
నభినయించెడురీతి
నాస్యమండల మెత్తి
యదలించుఁ జంచువుల్.

పెనవేసి బొమముడులు
విప్పారు నెఱికలన్
వృత్రఘ్నుపురి వెల్గి
విబుధసుధ చేకొనఁగఁ

బృథివిపై నాఁ డూను
వింతరూపును బోలు.
వేయిరేకులు విరియ
వితతకమలము దూలు

విడియంచతగవొప్పు
వేగంటినన మోము
వెలువడెడు నిజ నిత్య
విహిత గురుబోధమ్ము

సారమ్ము సంసార
వారినిధిఁ దరియింప
సత్యహోడ మ్మదియ
సకల సురరక్షకై

వాసవప్రార్థనన్

ప్రాక్ప్రబోధిత తత

వ్యాప్త భావాతీత

భవ్య బోధప్రభలు

వాచస్పతుల్ నేఁడు

పచరింతు రను మాట

స్వర్గలోకమున సు

వ్యక్తమై ప్రాఁకంగ,

జలదవృష్టిని గోరు

చాతకమ్ములపగిదిఁ

చంద్రికాసవ మాను

చక్రవాకులరీతి

సఖిల గంధర్వ వి

ద్యాధరుల్ కిన్నరుల్

యక్ష రాక్షస సిద్ధ

యతివరుల్ గుహ్యకుల్

ప్రముఖ సుర సంఘమ్ము

రంభాదిభామినుల్

స్వస్థానములఁ జేరి

స్వర్గపతిఁ గొల్చెదరు.

దేవేంద్రుడు

వేలుపుటొజ్జలు
వినుత బృహస్పతి
మేలునుడుల నవ
లీలఁ ద్రిమూర్తుల
వింతయునికి విని
పించెద రరుదౌ
విశ్వరహస్యము
వెలయును దానన్.

సత్యము ధర్మము
సర్వ జగద్గతి
చక్షువు లంత
శ్చక్షువు జ్ఞానము
మూర్తులనఁగ నీ
మూఁడు గుణమ్ములు.

మోహరహితులై
మూల గుణమ్ములఁ
బూజ నెదఁ గనన్
ముక్తి లభించును.

మూర్తుల రూపము
బుద్ధిఁ దలంచుచు
స్ఫుటిత జగము సం
శోధనఁ జేయుఁడు.

సూటిసడక మన
సురల విధిస్మృతిన్
శుచి కరుణా ధృతి
సూన్యత పరుఁగై
సుమనస్సంజ్ఞన్
సురలకు నిల్పుఁడు.

భూతకరుణ బుధ
భూమి జారుచో
మాత జగత్తు ప్ర
మాదము నందును.

యంత్రబలము మో
హాంధ సుఖమ్ములు
నాత్మజననిహ్లాద
యమ్మునఁ గలంచును

గుంజెబరువులై
బండగుదియలై

దండిసుఖము లా
తల్లి నడంచును.
యంత్ర మెపుడు మో
హాంధుల కరులకు
సందకున్నచో
నమరసుఖమగున్.
మంత్ర మెపుడు స
న్మార్గఘనుల హృది
మతిఁగి వెలుఁగునిడి
మను ఘనకళయౌ.
నీతి నెగడ బహు
భూతులు వెలయును.
నీతి దొలఁగఁ ద
ద్రీతు లణంగును.
మంత్రపథము ధ
ర్మామల తత్త్వము
మనకుఁ దెలుపు గురు
మౌళిప్రబోధము.
సురగురు సందే
శోత్కరసరణిన్
బరఁగుఁడు; సురపతి
వరదయ నందుఁడు.

బృహస్పతి

పాలకడలి యీ
గోళము లేలిక
పాపపఱుపుపై
శ్రీపతి యొకఁడే.

రేవుదిగెడు జీ
వావళి నద్దరి
తోఁడు నలువ వా
రించు మృషాక్తుల.

"నాద మొదవి వి
శ్వాదులు పుట్టిన
వాదిఫలము స
త్యాకృతి వాక్సతి.
ఆత్మవిదిత స
త్యావృత ఘాషా
యజ్ఞ వితత మం
త్రామృత మానుఁడు.
నోరుతెఱవ నిజ
మారప్రియశ్రుతి
సారపడము వే
సారి వెలయునగు.

చాల సులభ మీ

సత్యసుధాపథ

సారతపము మిము

సద్గతిఁ జేర్చును.

పాలకడలిసుడి

పాలఁ బడినఁ బెను

గాలి కలఁచు నది

కత్తినడకయే.

మాయకడలి ధ

ర్మావృత దుర్గమ

మార్గ మలల మది

మైకము గూర్చును.

చూపు చెదరు మన

సూఁగును భోగపుఁ

దూపుమెఱుపు విడి

చాపము వెలువడ.

ఆసమెయిలు ధ

ర్మాబ్జుని గప్పుఁగ

హాయివెలుఁగు లడి

యాసగ సురుఁగును.

వేడుక హరి వే
విషభోగమ్ములనాడు నటుఁడు ధ
ర్మాధికుఁ డతఁడే."

మొమ్మ చఱచి ధ
ర్మోదధిలోఁతుల
రోయు జనుల వా
క్రుచ్చ ముకుందుఁడు.

"పాలకడలి యా
గోళము లన్నిట
లీల వెలుఁగు ధ
ర్మేందుఁడ నేనే.

కర్మజగతిలో
కాలశకటమును
ధర్మవృషభ సూ
త్రంబులు లాగును.

తేజ మెడల వి
స్తీర్ణ పయోనిధి
రోజు దొరయు ధ
ర్మోక్షము వీడిన.

అంచతెలివి నా

గాంతకుశక్తియు

నందవలయు క్షీ

రాబిసుధారులు.

పాలకడలివలె

మేలిమణుల గని

భావకమల స

త్యావని వెలసెడు

తారసరణీ నిం

ద్రాయుధ నిభమగు

హారి విశద ధ

ర్మాకృతికూటము,

ప్రేమఁ దడిసి శో

భించు తపోమయ

లేప మెనయు త్యా

గోపల భితులు,

తోరపుమతముల

చూలము లమరెడు

సారపురుష వి

జ్ఞానకళాచ్ఛది.

ధర్మభవన ము
ద్భాసిత ముక్తి
స్వాదువిటపియై
మోద మొసంగెడు.

జ్ఞానతరణి సా
కార విరాట్టుగ
సౌధ మెనసి తే
జస్సులు కురియును.

నెమ్మికమలహార
నిలయము గోపతి
సేనికలతగా
వించుఁ గుశలతన్.

సత్యసరణి సం
సారసుధారతి
సౌఖ్యవిరతి త్రి
సానముల తగు
ధా మై
హర్మ్యప్రథమ మ
ధ్యాంతిమ కక్ష్యలు
హంస గరుడ వృష
భాశ్రితమై చను.

వేదు విరివి కన
నేరని యిమ్మది
కోరి తరింపుఁడు
సారహృదయులై.
వేదధనమ్ము పు
నాదుల వెలసిన
నాదు ప్రతిమ యం
దాలబరిణె యది.
మారవిజయి ధ
ర్మాధిపుఁ డటు బ్ర
హ్మేంద్రశిఖల మో
హమ్ము జయించును.
మాయఁ బడసి నడు
మంత్రపు మోహము
దాయపుడమిఁ బెడ
దారుల నేలును.
దివ్యసుఖము లం
దించెడు నిమ్మహి
తిక్తవిషము చిం
దించును జెడుగై.

దాడి బలియు నయ

ధామము మయసభ

క్రీడు నగుచు సృ

ష్టించు విచిత్రము.

మాయ నెఱిగి ధ

ర్మాలయ ముక్తి

శ్రేయ మెనయ మ

ద్రీతి నెఱుంగుఁడు.

లోకమహతి మధు

రోదిత గానమె

తాఁక శ్రుతుల మో

దాంబుధిఁ దేలుఁడు.

ఆత్మవిహిత ధ

ర్మావృత కర్మల

నాప్త సకల సౌ

ఖ్యామృత మానుఁడు.

ప్రేమకమల హృ

ద్వీధి వెలయఁగా

నిత్తఫలము నై

వేద్య మొసంగుఁడు.

చిందుఁ డెలమి నా
నంద ఝుఝార్చుల
నిందుసమత సణు
పెంచి మహత్తుగ.

తావి మధుర మీ
ధర్మపనావని
డారి కనుఁడు ఘన
సార గుణోన్నతి.

పాలకడలి దిగు
వాలు వడపలం
దేలి వెడల నా
నిలయము కనఁబడు.

స్వాదుజలధియం
దీఁది యెదురుచను
జ్ఞానఘనుఁడు శివ
శైలముఁ గాంచును.

జీవ జనన తను
చిత్త శుచిస్థితి
సిద్ధసుఖము ని
ర్జించు సమర్థత.

సృష్టిరచనఁ జెడు
రేఖలనే కని
చేవ విసము ని
ర్జించు విశిష్టత,
శక్తివెలుఁగు ని
స్సంగత, సమహిత
రక్తిభరిత వై
రాగ్యనిరూఢత,
ఆత్మ నొదవు జ్ఞా
నామృతదీప్తుల
నబ్ధి యుబుకఁ దను
వందు సుధాంశుత,
చుట్ట లగుచు శివ
ఘట్టముఁ జేర్చెడు
అట్టి తెరువ తీ
క్ష్ణాగ్నిశిఖాభము.
పాలకడలిదరిఁ
బర్వత శిఖరో
పాంత గుహాల కా
భర్గుఁడు ప్రభువగు.

బూది పులిమి యహి
భూషణుఁడై నతిఁ
బూని తిరుగు నల
వోకగఁ జితులన్.
వ్రేలు జడలుఁ గరి
తోలు వెలయఁగా
బిచ్చ మడుగు ని
ర్వ్యక్తి బుషిష్ఠలి.
ధర్మ్మపొగరు గర
ళోర్మ్మి నగఁచి పం
చర్పు గెలుచు ష్ణా
నాధికుఁ డతఁడే."

ముక్తి వెలుఁగు కను
బుద్ధమహోత్మ్మల
శక్తిధవుఁడు సు
స్వాగత మని యను.

"సృష్టిఫలము తా
నెంతయు నంటని
యేదో వెలుఁగు లలి
నాడుచు విశ్వము.

బుద్ధి వెలసి ము

మ్మూ ర్తుల దోచెడి

ము క్తిఫలము లా

మూలము చేరును.

కామజనకుడగు

హేమసుచేలుడు

కామహారుడ నే

గన మది నొకటే.

జ్ఞానసరణి ధ

ర్మ్మసఘమార్గము

సత్యసరణి సం

స క్తములై చను.

లోకసపరమం

దేకవిజయులగు

మీకు వెలుగు ని

ర్వ్యకత కల్గుత."

|| వర పరబ్రహ్మంబు

తెరువు లివి మది నెఱిగి

సురలార ! యద్వైత

చరమసీమను గనుడు.

11 జగత్కల్యాణ సంధాయకములు, మోక్షసాధకములు నగు మూఁడు మార్గములకుఁ బ్రతిరూపులైన త్రిమూర్తులను, వారిసంసారములను బృహస్పతి తన జ్ఞాననేత్రమునందు సాక్షాత్కరింపఁజేసికొని యపూర్వమగు తత్త్వము నిట సూత్ర ప్రాయముగాఁ బ్రవచించును.

మొదటిది సత్యమార్గము-మమకారము వదలివైచి వాగ్ద్వారమున సత్యవ్రతము సలుపుచుఁ దప మొనర్చుట-శబ్దోత్పత్తి సృష్టికి మొదటి మెట్టు. దాని కధికారి వాక్పతియగు బ్రహ్మ. సత్య తపోవ్రతులకు వరము లొసఁగుట యతని పని. ఆ బ్రహ్మనుండి సత్యప్రాధాన్యమును గుర్తించి ప్రకృతి మాయలోఁ బడక నిరంతర ముపాసించుచో మోక్షమును సాధింపవచ్చును.

రెండవది ధర్మమార్గము-ధర్మబద్ధమగు కర్మ లొనర్చుచుఁ బ్రేమమూర్తియై హృదయనైర్మల్యము కలిగి స్థావర జంగమాత్మకమగు సర్వప్రకృతిని భగవన్మయముగాను నానంద మయముగాను భావించుట-దీనిని ప్రేమమార్గమనియు నన వచ్చును. ప్రకృతి పాలసముద్రమువంటిది. దాని కధికారి ధర్మ స్వరూపుఁడగు శ్రీపతి. ఆతఁ డెల్లప్పుడు శేషతల్పశాయియుఁ బీతాంబరధారియునై యానందతరంగములలో నోలలాడుచుం డును. సంసారయాత్రకుఁ గావలసిన ధనలక్ష్మియు, నిర్మల సౌఖ్యమునకు వలయు హృదయకళయు నతని సొత్తు. అధ ర్మము నణఁచి ధర్మసంస్థాపన మొనర్చు జీవులను గాపాడు

చుండుటయుఁ, బ్రకృతిధర్మములు సరిచూచుటయు నతని పని. శ్రీహరియుపదేశము విని యతని రూపు ననుసరించుచు శాంత సౌఖ్యములు పొందుచున్న ధర్మజీవి యుపాయముగాఁ బాల సము దమును దాఁటుచు మోక్షమున కధికారి కాఁగలఁడు. లేనిచో వేయినోళ్లతో విషము క్రక్కు మాయాసర్పముపాలై ప్రకృతిప్రవాహములో మునిఁగి యధోగతిపాలగును.

మూఁడవది జ్ఞానమార్గము-బుద్ధివికాసమునకు మూలాధారములగు త్యాగ వైరాగ్యశక్తుల నలవఱుచుకొని ప్రకృతి మాయను గుర్తించి నిత్యమగు పరబ్రహ్మ నుపాసించుట-ఇది విరక్తిరూపముఁ జాలకష్టము నగు మార్గము. కొండనెక్కుట వంటి దిది. దీని కధికారి యీశ్వరుఁడు. అతని నివాసము పర్వతము. ప్రకృతిస్వరూపయగు శక్తి యతని పత్ని. అతఁ డెవ్వరికిని లొంగని హాలాహలము క్రాగిన మృత్యుంజయుఁడు. బూడిద పూసికొని శ్మశానములందుఁ దిరుగుచు బిచ్చమెత్తుకొనుట యతని వృత్తి. రూపవేషములు వికారముగా నుండి వైరాగ్య చిహ్నములై యొప్పును. అట్టి యీశ్వరునుండి వైరాగ్యభావమును గ్రహించిన జ్ఞానికి మోక్షము లభించును.

త్రిమూర్తులయందు బాహ్యదృష్టికి రూపభేదము భాసించినను దాత్త్వికదృష్టియందు మువ్వురు నొక్కఁటే.

క్షీరనీరములతో నిండిన పాత్రను ముందుంచుచో వాగ్ద్వారమగు ముక్కుతో నీటిని వేరుచేసి పాలను క్రాగు శక్తి కలది హంస. మాయావాహినీ మోహితము, ధర్మామృత

సారము నై ప్రకాశించు ప్రపంచమను పాలమున్నీటియందలి యమృతసారమును- అనఁగా ముక్తిని - వాక్శక్తి సమాశ్రయమున సాధించు మార్గమును బోధించునది బ్రహ్మతత్త్వము ఈ తత్త్వమును సూచించు శక్తి గలదగుటచే హంస ప్రజాపతికి వాహనముగా నెన్నఁబడెను.

గరుత్మంతుఁడు వినతకు మారుఁడు. వినత తన సవతియగు కద్రువతోఁ బందెము వేసి యోడిపోయి యా సవతికిని దత్సం తానమగు సర్పములకును దాసియయ్యెను. దాసీపుత్రుఁడును మహాశక్తిమంతుఁడును నగు గరుడుఁడు త్రిలోకాధిపతియగు దేవేంద్రుని జయించి పాములు కోరిన యమృతమును దెచ్చి యిచ్చి తమ దాస్యభావమును వదలించుకొనెను. బుణత్రయ దాస్యశృంఖలములతో జన్మించు జీవుఁడు విష్ణుతత్త్వము నవలం బించి ధర్మపథగామి యగుచోఁ ప్రాప్తసుఖములను మన్మథ భోగములను ననుభవించుచున్నను, దన ధర్మదీక్షచే సర్పసన్ని భములగు మాయాపాశములనుండి విముక్తుఁడై యమృత రూపమగు ముక్తిని సాధింపఁగలఁడు. ఇట్టి విష్ణుతత్త్వమును సూచించు శక్తిగల గరుత్మంతుఁడు విష్ణువాహనముగా నెన్నఁ బడెను.

ప్రకృతిస్వరూప యగు శక్తిని వశపఱుచుకొని తనలో నెడమున నుంచుకొనుచుఁ దత్ప్రకృతిరహస్య పరిజ్ఞానమున జ్ఞానవైరాగ్యములను సిద్ధింపఁజేసికొను ఘనుఁడు సులభముగాఁ బ్రకృతిసారమగు మోక్షామృతమును సాధింపఁగలఁడు. ఇట్టి

విశిష్టపథమును దెలియఁజేయునది శివతత్త్వము. ఈ విరక్తి మార్గమునఁ బురోగమించుట కెంతయో యోర్పు కావలయును. భూమిని ప్రక్కలించి పంట పండించుటకు సాధనమై, శాంతిసహనములు కాటపట్టగు వృషభ మీ మహేశ్వర తత్త్వమును సూచించుటకు సమర్థమైన దగుటచే శివవాహనగౌరవము నందఁగల్గెను.

మాయామృతములచేఁ బరికాశితమగు ప్రకృతియే తానై నీలదేహముతోను, బచ్చని పట్టుబట్టలతోను రక్తిమార్గమున వెలుఁగొందునట్లుగా నెన్నఁబడు ముకుందునందు వర్ణద్వయము భాసించును. సాత్త్విక రాజసికములగు ధవళ రక్తవర్ణములు రెండును గరుడునం దొప్పారుటచే నతని విష్ణువాహన భావమునం దొక శోభ యతిశయించెను. మఱియుఁ బ్రకృతి నటని శివబ్రహ్మలు ధవళదేహులుగా భావింపఁబడుటయు, వారికిఁ దెల్లనిరూపుతో నొప్పారు వృషభమరాళములు వాహనములుగా నూహింపఁబడుటయు వాహ్య వాహక భావమం దానురూప్యము సిద్ధించుచున్నది.

దైవశక్తి ప్రకృతియం దంతటను నిండి నిలీనమై యున్నది. దైవసృష్టిలో నుత్తముఁడైన మానవుఁడు దపస్సాధనతోను, సత్య ధర్మ త్యాగ ప్రేమ తపోరూపములగు దైవిక సూత్రములతోను దనయందు నిలీనమైన యా దివ్యశక్తిని బ్రజ్వలింపఁజేసికొనుచోఁ బ్రకృతిశక్తి లాతనికిఁ గరతలామలకమగుటయేగాక మోక్షమునైతము సిద్ధింపఁగలదు.

ఒకేయొక ధ్యేయమూర్తినొకేయొక మంత్రరూపమగు నక్షరముతోఁగాని, పరిమితాక్షర సముదాయముతోఁగాని సర్వ కాల సర్వావస్థలయందు నెడతెగక హృదయతంత్రులు ప్రేమోఁగు నట్లుభావించుచు జపించుచో నా ధ్యేయమూర్తి భగవంతుఁడుగా రూపొంది మొదట స్వప్నదశలలోఁ గానవచ్చును. క్రమముగా భావ్యాజగత్తులో లీలగా గోచరించుచుఁ బరిణామదశలో నెట్ట యెదుట సాక్షాత్కరించును. ఆ దేవుఁడు చేరువగు కొలఁది సాధకుఁ డద్భుత శక్తిసంపన్నుఁడగుచుఁ జివరకుఁ దానే పర బ్రహ్మస్వరూపముగాఁ దేజరిల్లును.

సత్య ధర్మ జ్ఞాన
సంస్కార బీజముల్
క్షమ విచ్చి పుణ్యాలో
కాధ్వ వృక్షము లగును.

ధృత సత్యవాక్సిద్ధి
చతురాననుఁ జేయు.

ప్రతివిహిత కృతిరసా
మృతధర్మ హ్యాల్లక్షీ
జిష్ణు ధర్మానంద
విష్ణురూపము నొసఁగు.

చిత్త నిర్మలశక్తి
హత్తి యొడ లెడలింప
సిద్ధాత్మ సుజ్ఞాన
శిఖలు శంకరుఁ జేయు.

శివ హరి బ్రహ్మాత్మ
సిద్ధత త్త్వమ్మిలన్
బరికించు భావబల
భవ్యాత్మ పరిపూర్ణ
భావనన్ భేదమ్ము
భాసింప దెప్పుడున్.

వరగిరులు రస మలరు
వరద భువిగ్రహాము
సురసేవ లతనుకళ
మెఱయు ధర క్షేత్రమ్ము.

పడుచుదనపుంభావ
భక్తితాదాత్మ్యమ్ము
పస లాత్మరుచి వెలయ
వదన వక్షోభాగ
భవ్యాంగ బంధమ్ము
పడయు ప్రమదాశక్తి
పటు పరిష్వంగమ్ము
కిటుకు లెఱిగినవాని
వరమూర్తి ముమ్మారు
కళ లొందు ఫల మంద
వలగొంచు గిరితటుల
పయసాని ముడివిడిన
పద్మరక్తిన్ బెనఁగి
బాహ్యసంస్మృతి వీడు
వరభక్తుఁ డందు ది
వ్యాత్మభవరతి సలరు.

ప్రాథమిక దశయం దు
పాస్య మొక్కటి పట్టు
వాని వరభావముల
వడి నూరు నితరముల్.

పడఁకునెద బిగియించి
గుడివెలుఁగుపెరిమ గన
జడముడుల దరినుండి
విడిపాయ పట్టవలె.

జడదాకరహిమనగ
జనుగొండ గని చేరఁ
జక్రధర వరశోభ
జలజఘనవృత లక్ష్మి
ఆత్మభువుమణీత మ్మి
హరిరక్ష పృథుకలా
స్యద మహాస్నంప్రీతి
హంస మృదుపర్ణ ప
ర్యంక గత దేవియున్
స్వాయత్తమై యెసఁగు.

హార్ణవామృతాబ్ధి ది
వ్యజీవిత నౌకా వి

హారమ్మ సల్పెడున్.

చారువనితాహృ

త్సార పుష్పార్చ నో

త్సాహ ముద్దీపింప,

శా స్త్రిగతిజాయమతి

సత్ఫలము గనఁజేయు.

ప్రమదభ క్త్యేకరతి

పరమపతిధర్మరతి

సమత నన్యోన్య వి

స్రంభగతి నేకమై

సత్యాపిజిత్తగుచు

సరి రెండు మూఁ డేక

సరణి నిలుపండయన

సత్క్రీడ ఫలియింప

నతను విజయోన్నత్య

మచ్యుత ప్రాభవ

మ్మాత్మభవ తేజమ్మ్మ

నవలీలఁ గరబదర

సమములై సమకూరు.

జగదవన మాత్మస

త్సంకల్పతన్ జరుగ

సత్య ధర్మ జ్ఞాన

సమధిక స్వాంతుఁడై

సచ్చిదానంద వి

శ్వాత్మ నారాధించు

నాత్మార్థ సాధకుఁడు.

నిస్స్వార్థహృ త్సము

న్మిద్రులౌ బుధుల రుచి

నిలుపు జగముల దివ్య

కళ; మదోద్ధతిని గ

ర్వించి చెడుఁ గుడుచు దు

ర్నీతిపరు లెట్టి ఘన

వృత్తులన్ మీసము

ల్మెలివెట్టియున్ జగ

చ్ఛంతి సౌఖ్యమ్ములన్

స్వల్పమైనను నిల్ప

శక్తు లగుదురె ? ప్రకృతి

శప్తు లగుదురుగాని.

నీతి ధర్మ వినీత వర్తన
నిష్ఠమెయి సందేహ మెంచక
యిష్టదేవుని యేకరూపము
నేకనామము నెంచి సంతత
మెదను హత్తిన హృద్యరూపము
హృదయతంత్రుల బ్రిదులు నామము
రక్తి దలచి విరాళి గుందు వ
రాత్మసతివలె శ్రాంతి గనక య
పారశక్తి ప్రభవ తద్రూ
పైక్యభావము నభిలషింపగ
గ్రమముగా హృత్ప్రభల వేగుచు
గ్రమ్మి యా ధ్యేయమ్మి తిరమై
కలల బొడమచు నిలను లీలగ
నలతి దోచుచు నాత్మనిత్య
వ్యావహారిక ఫలము లొసగుచు
బరిణతస్థితి భవ్య నిజరూ
పామృతద్యుతి బ్రకటమై వి
స్పష్టరేఖల వాని కగపడు.

సత్యతేజస్సార మాత్మ
స్ఫారమై తుది బడయు మోక్షము.

బ్రహ్మవిద్యా పరులు దివ్యత
పస్వి లాయత భావనాపథ
మందఁ గని బ్రహ్మచ్యుతేశుల
మహిమఁ బొగడిరి మహి శుభేచ్ఛన్.

శబ్దశక్తుల జాడ గని య
క్షరము లక్షియవరము లొసఁగఁగ
సంపుటీకృత సారమంత్రము
లింపుగా బిగియించి కూర్చిరి.

నీతినిశ్చల నియమరహితుల
రీతి విఫలము హృతధనస్థితి.

దేవేంద్రుఁడు

అద్భుతమ్మైనది
వ్యాచార్యు నుపదేశ
మాదరింపుఁడు విమల
మధురబోధమ్మిద్ది.

దివ్యార్షకవిమూర్తి
తేజస్వి యాంగిరసు
లవ్యయామృతవృష్టి
నమరభువిఁ బండించె.

వారి కవితావాక్కు

వజ్రసంకాశమ్ము

బలిమి సూయాణమ్ము

వెలయఁ జీకటు లణఁచు.

సితసత్యకాంతులన్

జిత్కళల్ చిందించు

జిలుగు కవితాలతల్

వెలుఁగుబంగరుపూల

నలుదెసల విరఁబూచి

నవలవిన్నాణమ్ము

నాటకలసద్ధ్వనులఁ

జాటుతావుల నింపి

తమిఁ జేరు రసికాళి

కమృతసుమమధు వొసఁగి

తనుపు నామెతల నా

మనువు సెడ దెన్నటికి.

ఘనశీలవంతుఁడై

ప్రణయతత్త్వజ్ఞుఁడై

ధనసౌఖ్యనిస్పృహతఁ

దనలోనివెలుఁగు గను

కవిరాజుకలములో

గాన్పించు వాగ్దేవి.

కాలదేవీ కంఠ

హారములు దత్కృతులు.

ఉదరమ్ము పోషింప

నొరుల మెప్పును గోరి

చెదపట్టువిరివి యగు

చెడుదచన గిలుకుచున్

సిద్ధాదికవికళా

క్షీరమ్ముచేఁ బెరిఁగి

చెలుకువెన్నులవోలెఁ

జెలఁగి వారిం దూఱు

నాసురాంకురదివాం

ధముల మాయాశక్తి

నణఁచు మచ్చండవ

క్రాయుధోజ్జ్వలధార.

పూజింపఁదగని పెను

ముష్కరుల పెత్తనము

పూజింప నర్హులౌ

పూజ్యులకు నవమాన

మెచ్చోటఁ గప్పట్టు
నచ్చోటఁ బ్రకృతి హాతి
విచ్చి కాటక మొలయు
వెఱపు దుర్గతి యుబుకు.

న్యాయ ధర్మ ప్రధల
నలుదెసల నింపి ప్రధ
నాకవిజయశ్రీ లె
నయ మనస్వవలె సురలు.

శ్రేయోర్థు లీ హెచ్చ
రిక నిల్పుఁ డుల్లములఁ.
సితధర్మ ధల్లములఁ
జెడుగు చెండాడుండు.

పంథమూల స్థితికి
సాధసంబగు సత్య
సరణిఁ దప్పెఁ జడుఁడు
గురుపదస్థితిఁ దప్పి
కొండకొన జారిపడు
బండవలె నెగసిపడి
కూలు ధరపై నిజము
తూలి పూర్వక యగపను.

సత్యధర్మజ్ఞాన

జగదధిష్ఠాతలౌ

చతురాస్యహరిహరుల్

జయము గూర్చుత జగతి.

నేడు శుభదివసమ్మ్

నిరుపమానాంధ్రకవి

నిగమనిధి నన్నయ్య

నిగ్గురులయిలు నేరు..

పులకిత కంపిత

భూ విషమస్థల

చళిత విజృంభిత

గళితములౌ

భాషాతతిలో

భావకళామధు

పదమృదున_ర్తన

పాటవమున్

గానక శారద

కల్పనుమాపృత

కలితము వేసరి

సలిపిధిగ

దెమఁగు తెలుం గను
ఘన మృదుభాషను
నృత్యద్దీప్తుల
సృష్టించెన్.
వాఙి నాటిన వేఙిమొలకే
పారి చీఁకటిదారి రేనా
దున్నతంబుగ నెన్ని సాఁగి ఘ
నోపలా ప్తి నవోదితాల్పవి
హారి దళతతి కోరకద్యుతు
లంది మించె నిలాతలోక్తుల.
అల్పవిద్యు త్తభ్రమేకా
దఖిల విశ్వ మ్మోదర వెలుఁగును.
తెలితెలుఁగుము త్తెముకు
వెలయించి క్రొత్తావి
పలుకువెలఁదికి నొడలు
పులకరింపఁగఁజేయఁ
దలపోసి చతురాస్యఁ
డలఘు తోయద గాంగ
ధర్మముల్ తనకళలఁ
దార్చి నన్నయఁ జేసె.

వెలుతురు ధూమము
సలిల మరుత్తులు
కలియుటఁగా దే
ఘన మయ్యెన్.

భావజ్ఞాన
ప్రభలను జిమ్మెడి
భావన వెలుఁగగు
భావింపన్.

ఆర్జిత కల్పిత
హారి పదావళి
ఊర్జిత ధూమం
బూహింపన్,

బ్రహ్మానంద
ప్రదమౌ వాగ్రస
బిలమే జలమగుఁ
దలపోయన్,

సిత కవితాద్యుతి
వితత వ్యాపన
శీలమె కయువలి
చింతింపన్.

వైగమధారా

నంతఘనార్చులు

నన్నయ పలుకుల

నర్తించెన్.

భాషాసాగర

పదశీకరతతి

భారతమందర

పర్వతమున్

గవితారజ్జువు

కట్టి మథించుచు

గాంచెను దా లలి

ఖ్యాతిసుధన్,

అటవీభాషా

తట కంటక పద

పటల కటుత్వం

బాహుతిగా

బ్రథమవ్యాక్రృతి

పటుకుచి వ్రాసెను

వాగనుశాసన

వాక్పతియై.

ఆంధ్రభాషా పీఠ
మతుల విభవార్హమై
అమరలోకమ్మునం
దగ్రగౌరవ మందె.

పాండిత్య విజ్ఞాన
వరధర్మ మండిత
ప్రతిభాప్రచండుఁడౌ
ప్రథితకవిచంద్రుఁ డీ
తెనుఁగుపీఠమునందుఁ
దేజరిలఁగ సదుఁ
డను నియతి పూర్వమే
అమరనిశ్చిత మయ్యె.

చిత్ర కవితాదీప్తి
శిఖలఁ గర్క శశిలల
చీఁకుగుండెలఁ బ్రకా
శింపఁజేసిన ఘనుని,

నెఱి "శిలాక్షరక్రమా
నిధి"పట్టభద్రతన్
వెలిఁగి కీరుతులవె
న్నెల లీను బుధజనకు.

నీతి విక్రాంతి సు
స్నిగ్ధహృ ద్ధీరవా
జ్ఞీర్మలప్రభల రస
నిధి యనన్ బేరంది
క్రదలఁ దన కెందు సరి
గనవి మునిపీతతనుఁ,
గనకంపువిద్దెపెను
గద్దియలఁ గుప్రిచేఁ
గదిసి తోఁక్రలసూఁపు
ఖలుల యు క్కుడఁగించి
గర్జించు హరి యయ్యఁ
గరము నిష్కామతన్
గ్రాలి యిల ఘనధర్మ
కళను గౌరవ మెంచు
కవిరాజు సురకణా
కాంత వరియించెఁ బ్రీ
క్కాలమం దా ధర్మ
శీలుఁ డీనాఁటివర
కవిజిత ప్రతిభుఁడై
దివి న న్నయనయగతి

తేజస్సులం దేల్చి
తెలియంచ నగ మహా
దివ్యాంధ్రపీఠమున
దీప్తవిగ్రహుఁ డగుచు
నై దువందల యేండ్లు
మోదవారిధిఁ దేలె.

అవి నుడులొ! మంత్రములొ!
అంబుపద్వాసములొ!
సర్వకావ్యాటవీ
చర విబుధ హవ్యములొ!
జడివానగాఁ బుడమి
జడియించి ఘనుఁ డగుచు
సరస భారత దివ్య
జాహ్నవీ జనకుఁడై
స్వస్థానమున వెలుఁగు
భద్రహరి సన్నయ్య
కలకాల మిలఁ గావ్య
కన్యలకుఁ దాతయై
వెలిఁగె నతఁ డీ యంచ
పీఠ మెక్కఁగవలయు.

కళల కధినేతయై

వెలలేని విద్యాధి

కారిగా మనవలెన్.

కలహంస పెరిగి తా

నవశక్తిసప్తకో

న్నత మగుచు వినయమున

నవకవిశ్రేష్ఠుడౌ

నన్నయను గొల్చుచన్.

(శిలాక్షర కళానిధి హంసపీఠము దిగి గరుడపీఠముపై విశ్రమించును.)

(నన్నపార్యుడు దేవసభలో ప్రవేశించును.)

దేవేంద్రుడు

స్వాగత మో కవి

చంద్ర! సుధారస

సారము భారత

చారుకథా

శ్రుతిహిత రూపము
మతిపై భవగతి
రుగ్ణ విశీర్ణ వి
రూప శిలా
రూషిత శాసన
భాషా విపశిత
రూక్ష పదావళి
రోసి సదా
కృతి సృతి నేర్చుచు
బుక్షవిభావరిం
గృతి ధృతిం జెక్కిన
బుద్ధ కళా
భవన విధాతా!
వాగనుశాసన!
భవ్య సుధర్మా
వాస మిదో.
జాతి వృత్త ప్ర
శస్తమణి యుత
జాతరూపలతా తటిత్ప్రద
జాత చిత్రప్రభాతరంగ
స్ఫాస మున్నతధార్తరాష్ట్రిమ

హాంధ్రకీర్తిసుధాసనము కృ

ష్ణాంఘ్రినతి నిన్నాశ్రయించెదు.

సప్తయుగపద సప్తవర్ణక

సప్తసోపానాపి సరు దె

క్షీప్ర సుందర చిత్ర హృద్యా

క్షీణ గూఢశ్లేషగతి బీ

జాక్షరాయిత సప్తవర్ణము

లతుక శ్రుతమగు నతియె శ్రీ ప్రద

ఆ నతియెయను నాపృతధ్వని

స్వాగతం బిడు సర్వకామద

కామరూప వ్యోమగతి మృదు

గాన నర్తన కవనశక్తుల

మోద మొసఁగు నపూర్వవిషయసు

బోధనక్షమ బుద్ధపీఠము -

జ్ఞానమూర్తీ! నన్నుపాధ్యా!

జాతిమూలఖ్యాతపురుషుని

వాస మియ్యది వలచెఁ గైకొను.

భణిత సువచో భాను సంచిత

విపులకవితా విశ్వమూర్తిని

బ్రేమతోడుతఁ బిలుచు నిదియున్.

వేల్పువెలఁదులనల్పమగు నీ
విన్ గదల్చెడి వినుత కవితా
రసఘనత్వము రాగకళలను
రాగముల్ శీర్షముల నూఁపగ
సురతలాలససుందరాకృతి
సొక్కఁ బులకలశోభ గనఁగాఁ
బాదుచాడుచుఁ బరిమళమ్ములఁ
బర్వఁజేయుచు సర్వదిశలన్
బ్రీతి గౌరవ విలసనమ్ములు
వెలయఁ గూర్చెడి వితతకల్పక
వృక్ష దివ్యామృతఫలమ్ములు
పిండివంటలు విమలపానీ
యమ్ము లవిగో!ఆరగింపు మ
హాకవీ! మా యతిథివై వి
చ్చేసినాఁడవు శ్రీకరాహం
సాసనము బ్రహ్మోద్భుతద్యుతి
నెక్కనుంటి వహీనచేతఃి
ప్రేమతో మా యిచ్చు సత్కా
రమ్ము గొని స్వర్వాక్సతీభ
ద్రాసనమ్మున వాసి గనుమా.

వాచకరోచకులు

అల్పాల్ప బహువిధా
రాహార్య విధియాగ
కల్పాంధ్ర భారతీ
కావ్యపీఠము నేడు
శాతరత్నోపలా
సీత పరుషత వదలి
సౌవర్ణ పత్రాత్త
సౌరభ్యమును బొందె.

అవనీతలస్పర్శి
నవనికుంజంబుపొ
ల్పభ్రశంపాక్రాంతి
ప్రాసాద మన మారె.
హృద్య సప్తస్తంభ
ఋజు సప్తసోపాన
వృద్ధి నద్భుతహంస
పీఠ మైంద్రము మించె.

సప్తర్షినక్షత్ర
సముదాయ సమరూప
సంపదాస్పదమగుచు
సప్తసోపానముల

నసమగతి శోభిల్లె
"సతియె శ్రీప్రద ఆ"లు.
సస్నకవి ప్రభ మీటి
నను మించు సని చాట
నందనోద్యానమున
నందమగు విరు లేటి
నాకరమ విరచించు
నవపవసపట మనన్
వ్రాలేడు శోభిల్లె
నసమచిత్రద్యుతులు
పూలసరులై పొంగి
ముంచె నవయుగకవిని.

హంసపీఠము

జయ సుధర్మాలయ కళాబ్ధి
జయ కవీంద్రా జయ మహేంద్రా
ర్చిత శుభాంగా ధృతకరాంగు
శ్యతనులేఖి న్యతుల నృత్య
ద్గతికశేచ్ఛా ధృత మహేంద్రా
కృతి కృతి శ్రీ నితిమహాద్రీ
జయ చతుర్వ్యాస్వయజసమ్రా
ట్వ్యాపబద్ధీచాశయ పరోచా

లయదినేశా నయనిధీ వా

జ్మయనిధీ ధీహాయరతి ప్ర

జ్ఞానవేదీ నాకయోషి

న్నాయకస్వాం తావ్యయానం

దానుసంధానార్హా భవ్యా

మ్నాయహృ తౌందర్య రూపా

నంత శక్తి జ్ఞాన విజ్ఞా

నాధ్య జహాయజ్ఞావభృధసు

స్నాన శుద్ధ మనస్సరోజా

నన్నపార్యా: నలువచెలి గ

న్నట్టి తెలుఁగుంజంటిపాపన్

గన్నుదోయిన్ జక్క విప్పన్

రానిదానిన్ నగుమొగమ్మ్నున

నలరి యూయెల నాడుదానిన్

సాఁకి విన్నాణమ్మ్రితోఁ బం

తమ్మ్రితో మంత్రమ్మ్ర వైచితొ

నల్వతెల్విన్ దారవోసితొ

నాల్గు నాళ్ళన్ దడివి మేనున్

దండి వేల్పుంబండుబువ్వన్

దాని కొసఁగితొ నడిమిప్రాయపు

నవలగా సింగార మొల్కెడు
నాతిగా మున్నాడి రాణిగ
నందగాం డ్రైనట్టి మన్మీల్
నాకునాకను నాస వలపుం
దావి చిమ్మెడు నందపుం బం
గారుబొమ్మగ నట్టి మార్చు ఘ
నప్రభావా నన్నయాజాఃఁ
నావశమె ? నీచేవ పొగడన్.

తీచ్చవోవు వియచ్చరుల్ వినుఁ
డిచ్చరిత్రము విచ్చు సత్యము.
కలసువర్ణ వికాస మొలుకఁగ,
లలితపదముల గొలుసు లెనయఁగఁ,
బృథివిఘనతను విచ్చి కంటక
విమతపథములఁ బేరు నిల్పుచు,
శుచి రుచి ప్రస్ఫుటిత హృన్మధు
శోభ వెలయన్ ప్రాభవమ్మున
మేను భాస్వరమ్మదురతిన్ గన
మేలితావుల మేకళల్ గని
మాన్యభావము మహిమ నందిన
మంచిపనసను మహిజనాతిను

త్రాభిరామఖ్యాతి తలకొన
ననుకరించు మహాంధ్రధారితి
నున్నతిన్ గన నన్నపార్యం
బుద్ధరించెను బుద్ధిబలమున.
నృహరి రసధునినేకలమ్మగ
వృత్తచక్రోవ్యూహ్తి జిమ్మచు,
శంఖకంఠోచ్చరితశబ్ద
స్వరతతుల్ ముఖసమ్మపద్మ
భ్రంశితములై పరువులెత్తగ,
బాహుదండం బీహగ జాచిను
పర్వశోభన్ బ్రహ్మపితయన
బరగి భారతవసుధ నిలిపెను.

ఎవని కవితాపవన వేగము
దవిలి గమన ధ్వనికర్ణటి
నాకసమ్మను లోకహృదయము
నావరించు ఘనాజ్ఞతా తమ
ముద్దవిడి విడిపోవ వీచుచు
నద్దమై యలరార జేయును
వానిమహిమధ్యానగతి గని
వాహనమ్మై భక్తి గొల్చుదు.

ఎవని కవితాపవన గతి
జవముగలదై జన మనోమహీ
భావసుమముల వాన గురియుచు
బ్రహ్మవిద్యాఫల మొసంగును
వానినేసుప్రభు ఘనాత్మని
వాహనమ్మై భక్తి గొల్చుదు.

ఎవని కవితాపవన గతి సుడి
యవిహతమ్మై యాత్మపథగతి
భావదర్పణ భాసితముగా
బయలువఱచి ప్రపంచవృక్ష
వ్యాప్త హృదయసుమాళి వాసన
హాళి నించుచు నేల రాల్చక
మెట్టు మెట్టుగ మింట నెట్టుచు
మీదితలములె మించు సత్య
బ్రహ్మగిరమున రాణ నిల్పి భ
రాసలిన్ నిజరక్ష వెలుగిడు
వాని బుద్ధసమానతేజుని
వాహనమ్మై భక్తి గొల్చుదు.

ఎవని పలుకు లమోఘ విద్యా
చ్ఛవి కరోన్నత యుటితిశక్తిన్

దూఁకి సూటిగ వీఁకఁ బరచే
తోంతరమ్ములఁ దూఱి భావ
స్పర్శ దేహము ఝల్లుమనఁగాఁ
జఱచి తమిగము లఱచి పారఁగ

నల్లయుల్లము తెల్లఁజేయుచుఁ
బ్రల్లదుల దివ్యావతారులు
గాఁగఁ జేయంగల్గు-అతఁడే
కవిపదమ్మున కర్తృడై మను.

ధర్మ సత్యోదాత్త నైతిక
కర్మ నిష్ఠున కలరుఁ దత్కాళ.
వాని కలము భవానిఖడ్గము
వాని హలము సువర్ణనిధిదము

ప్రకృతిసుందరి వానిమెడలో
రమ్య మణిహారమ్ము వేయును.
బండలను హరిభవనములుగా
మెంచియడవులఁ బూలతోఁటగ

రహని మార్చెడు ప్రతిభ నిచ్చును
విహిత ధర్మోపేత కర్మలు.
కలుష మంటని తలఁపుబలమును
గర్మలే కలుగంగఁజేయును.

కర్మరతుఁడై ధర్మపరుఁడై
నిర్మలోత్తమ నీతినిధియై
నిలిచె నన్నయ నిఖిలకవులకుఁ
దలల వెలిఁగెడు తరళమణియై.

ఆదిశాసన హారి మణిప
ద్యాంధ్రతా రుచి తరళ కవితా
సారమున్ ధీశాణ మొఱపిడి
సలుప నత్యుచ్ఛ్రయముగా రస
ఘన మహోన్నత ఘనుత కవితా
కనకభవనము దెనుఁగుదాసన్

సృష్టిచేసిన సిద్ధకవివరు
శేముషీగుణధాము నన్నయ
సూరి విద్వత్తోణిభానున్
స్తుతి యొనర్తు విశుద్ధభక్తిన్.

నన్నపార్యుఁ డనంతపథవిధి
భిన్నశబ్ద స్ఫీతవర్ణ వి
కార మొందఁగఁ దారవల్కూ
కార తరళ జ్ఞానకాఁతులఁ
జిత్ర తారాజుత్వ. విరిసిన
జిల్ఁగువెలుఁగుపసిందిదండన్

ప్రీతిరంగులు చిలి వ్వాజ్మయ
భిన్నయుగముల వ్రేలు సరులగు.

బ్రహ్మతేజఃప్రస్ఫురన్నిజ
భద్రతనుజితభానుతేజుఁడు

భక్తి నన్నయభట్టు పట్టి ని
వాళి యొసఁగు నపారభారత

వ్వాక్ప్రపంచప్రభలఁ దేలుచుఁ
బైఁడిపదములు పట్టి వైదిక

భావకుంభప్రమఖకళ గని
వామనాకారామలసద

గ్రమ్మ నిమ్మల రక్తి నెట్టని
రమ్యహృన్నేత్రమ్మునం గను

వాఁడు కపురపుఁబల్క లొలికెడు
వాక్కళానిధి తిక్కశతధృతి

పడసి నన్నయభట్టువరముల
వసుధ నాంధ్రతపస్ఫలమై

ప్రథవమొందఁగలాఁడు భావిన్.
వాని కిడుఁ బ్రజ బ్రహ్మరథమును.

ఆయతమ్మగు నతనిశక్తి య
మేయమై పితమెప్పు లొందును.

సత్త్వగుణవిస్ఫార నిజతను
సారదీధితు లూరి కవితా
సారతళలై శారదకుఁ గ
ర్పూరహారతి రుచులు నింపఁగఁ
బెలుఁగుతోఁటకు వెలుఁగు లిడు మృదు
లలితసుమలత లెలయ నాటును.

యజ్ఞభూతిసు ధార్జునాకృతి
నలరి కవితా నాట్యకళ లిడు
ప్రణుతనర ఘనగుణ సదంశ
ప్రముఖధర్మ స్వప్రభా సం
భావ్యకామప్రచయ మొగ
ప్రాభవమ్ములఁ బరఁగి పటువై
ప్రబల భారతవాహినీ పటు
భావ పటలము చేవ లోఁగొన
జిష్ణువిబుధ విశిష్టకులమున
సిద్ధశకులఁ జెలఁగి పొడముచు
నిష్టకృష్ణాగ్నిశిష్టతను హృ
త్పుష్టభావ విభూతి నెరపుచు
సారధర్మశరాశికరుఁడై
భారతత్వము పడయు నెమ్మది.

భువి నరులు దమ బుద్ధి దగ్గటఁ
బోరువెట్టఁగఁబూనుచుండఁగ
సంహృతమ్మగు సంస్కృతస్థితి
సారవేణిన్ వేరుచేయఁగ
శలినధర్తను బలుకుసతి మదిఁ
గొలిచి ప్రమదాత్మలస దిచ్ఛా
పరతనుజ్వలదరుణరసమును
వాఁడి పలుకులు వాడి పెలుచన్
బత్రసంహతిఁ బర్వఁజేయఁగ
వహ్నిదేవ శుభాశిషమ్ములఁ
బడయు పట్టా పట్టు ప్రౌఢుఁడు,
గడుసుధర్మజ్ఞానియై కల
ముంచి యచ్చరముల్కదల్చెడు
పోఁడిమిన్ జూపుంచి చుఱుకుగఁ
దలఁపు లొయ్యన గొలుసులై హ
త్తంగఁ బెనఁగొన ధర్మశాంతర
సోర్మిలన్ గర మూఁపి విసరుచు
సూక్తులన్ బేరుక్కుసూప ప్ర
వక్త, నెమ్మదిపట్టు నెచ్చెలి
భావుకాఃయేభాగ్య మిత్తు సు

భద్ర గుణరత్నాద్రి ధీబల

భద్ర హరిరసవార్ధి కొమ్మన

వంశసేవధి బద్ధమైత్రిక

భాప్తి గను మనుధావుకోక్తిన్

బలాకు మను మాప్తపతి కనుగుణ

బంధు వౌచు సుభద్రపదవిహా

తోపచర్యలతోడ భక్తిన్

దోయిలొగ్గుచు దుష్టి గొల్చెడు

చట్టుగమియించడరు ప్రేమర

సమ్మనం గను సరసచిత్తుడు,

ఎన్ను హరిహరదృష్టి నేకా

కృతిగ సమ్యక్ప్రీతి సంభా

వ్యానుభావము లంది పాఱుప

తాద్భుతప్రభ లాకులం బస

లలర భారతలక్ష్యవాహిని

నక్షరప్రథితాత్మశక్తుల

నర్ధశక్తివిహార మేర్చు క

ళాధ్యుడై విఖ్యాతినందెడు

భద్ర విజయాహ్వాయుడు దిక్కవ

పరమతత్త్వప్రభల గని సు

వ్యక్తగతి దివ్యాంధ్ర పదవి
స్ఫారరుచులన్ బత్రసంతతి
యుక్కుసూపెడు వాక్కు దిక్కన.

ఒక్కయుదుటన జిక్కుస్ఫురదరు
ణాంకురక్తిమ హత్తిగంటము
నాట్యమాడగ నాంధ్రభారత
సాంధ్యరాగచ్ఛాయ బంధవి
చార మెంచెడు సరససూక్తి
స్ఫారచిత్రణచతురు డెట్టిన.

శైలజాలవిలోలసంశ్రయ
సక్తజలము క్స్నాదుసాగర
జాతలక్ష్మీజాని రూపత
నీలదేహా వినిర్మలార్చులు
నింద నృపవర నిలయసభలన్
బక్షకవితాబలజిగీషువి
పక్షపండితవాదసంచయ

ఖండనోద్యత చండకవితా
ఖండసంపద గ్రాలి విద్వ
ద్భృంధపల్లవఖాదియై యురు
[illegible] బాడెడు గండుకోయిల

యైన శ్రీనాధార్యగుణనిధి.

ఆంధ్రరాణ్మణీసాంద్రకవితా

స్వర్ణయుగమేపారి నవరస

శక్తి శృంగారోక్తిఝరిలో

మెఱుపుదీగెల మేళవింపగ

మిసిమిమెసవిన రసికవరులై

పచ్చవిలుతుని పంచ జేరిన

భవ్య కవితాబంధరచనల

పచ్చపచ్చని పంట లూరగ

బాదుకొలుపు ప్రబంధకవితతి.

నృత్యగానామృతవినోదిత

నృపశుభాగమహితవనమ్ములఁ

జిత్రవర్ణశిష్ట కంటక

సేవ్యమై వికసించి మించు గు

ణాభివిజయవిలాసకాంతుబు

లాస్యమాడఁ గళాప్రభేద వి

లక్షణాధిరచన లేర్చెడు

దక్షిణాంధ్రవిదగ్ధకవితతి.

అంత విరిసెడు నదిగొ! సప్తమ

సార్థకాయవిశాలయుగమట

విత బహువిధవేద్య కవితా
పీథులన్ ఘనవృష్టిధారలు
వేగగతులన్ బెరిగి తెరలెడు
వెల్లువల్ ధరయుల్లమున్ దడు
పంగ బూగ్ణప్రజ్ఞ పటుద
ర్శాయసస్థితి భామగర్భ
ప్రాంచదుజ్జ్వలభావసారము
పట్టువిడి మన్ పలచనౌ న
వ్యాంధ్రవని వివిధాత్తశాఖల
యంట్లు గూర్చుచు నైచ్ఛికమ్ముగ
నాంధ్రజలధిన్ బారు కలముల
నడక గను ఆనర్తకవితతి.
అంతయుగరమనంతకౌతూ
హలమునన్ గన నాకుపచ్చన
బ్రమియు గను లా బహువిధవ్యా
పారకవితా ప్రక్రియాతతి
వామవిస్తృతి పలుకుబెట్టుప్ర
వాళముల్ నుడిపట్టు వెలుగుల
పట్టు నుంద్రపుబట్టు గోరు ఘ
రట్టపేషణలబ్ధపిష్టము.

దేవతల యాతిథ్య మొందుచుఁ
దేజరిల్లెడు ధీరనన్నయ
భట్టదేవా: చిట్టచివరి యు
గాట్టహాసము గదుసుచిత్రము.

వచనకవితా భావగాథా
రచన గేయ ప్రక్రియాతతి
చాటుకవన స్ఫారరుచి తను
నాటికా వాఙ్మయోధన
కష్టసంఘవికార వర్ణన
కలితవిచల త్క్షౌద్రరచనము
లందు నుక్తివిలక్షణత్వ
మ్మంట సర్వవ్యాప్తమై చను.
ఆంధ్రజాతీయాభిమాన మ
నంతగర్జల నభ్ర మొరయఁగ
ఘనకరమ్ములు గజ్జలద్రుతి
గలము లరుగఁగ నిలఁ బలాశత
వర్ణముల్ బహూపత్రరాశిని
బర్వఁజేయును బ్రాణశక్తుల.
భావకవితావారిధారల
బైరు కనులం బండువైనగు

చూరు నిండన్ జోరు గని పె
చ్చూరబండన్ గారుబిరుదుల
సారమేయాకారతన్ గని
సారమెంచని తీరు వెలయఁగ
నాడువిత్తులు గూడుదురుసుగ
మూడుగతులన్ బోడిమింగను
లక్షణప్రభ శిక్షనందుచు
నక్షయమ్మగు నాత్మశక్తిన్
గనెడు విత్తులు ఘనపథప్రియ
కలితమతివిక్రాంతిఁ బొందెడు.

ప్రజల జాడ్యము పారఁదోలుచు
వారి మనుగడపథము గను ది
వ్యౌషధాత్మప్రభుత నెరపుచు
వారినిర్మలధార వర్ధన
పటుత మెఱయఁగవలయు లక్షణ
పథములోఁ బెనుపంది రసమధు
భద్రగజగతివై భవమ్మున
వారణస్థితి వరలి సాధు
ప్రస్తుతిన్ గన ఫలదతన్ దాఁ
బడయు విత్తను నుడియు నిజమగు.

మదిని సత్ఫల మంద నెంచియు
మధుర నిర్మలమార్గమున్ గన
లేని మందులు లెక్కకై చెడ
రేగి విరియుచు సేగి గనెడిన్.

భూమియే గోమూర్తి పృథ్వీ
ముఖ్యసారము పూర్ణధర్మము.
సర్వదేహము సంప్రదాయము
సహిత ధర్మాచారశక్తుల
సౌకుమార్యము చటులతేజ
స్సంధులై కననట్టి ఘను లా
జంట కంటిన చర్మకాలు
ష్యమ్ము చదుపఁగ నౌషధ మ్మోదఁ
గనక యది ఘనకాలధర్మవి
కాస మనియున్ గడుపు మాడ్చుట
తగిన మందని తలఁచి వాడుచు
ధర్మకర్మోద్దామరూపో
ద్ధమ్ములన్ సంస్కర్త లా యుగ
సారపురుషులు సంస్కరణమన్
గాఁడి కంటన్ గట్టి వంకర
కట్టపలుకులఁ గలియు కట్టుద

లంపు లూఁపుచు లాఁతియెరువుల
కంపుచేఁ గడుఁ గనలు విద్యా
వ్యాప్తవసుమతి నర్థ మాధి
క్యమ్మ్రి నను దుర్వ్యర్థఫలములఁ
గోరి పెంతురు పైరు, మాటల
గొప్పచేఁ బ్రజ కూడి తోడ్పడ.
భూమి కనలినఁ బుట్టు నష్టము
బుద్ధిఁ దలఁపరు మోహావివశత.
కావ్యమహిాసంస్కర్త లగు కవి
ఘనుల పెన్ దమకంపుఁగృతి యగు
పైరు సాముల వాంఛ కనువుగ
జారు జీవరసస్థితిన్ మడి
చాలిలన్ ధర సాఁగి పెరుఁగునొ
స్వగుణహితఫల సంచయాప్తిన్.
బిరువుగాదము బలియ నంద
మ్మిరవులన్ వగ పొరలఁ దలకొన
గాలియలలెక్కలహాకీగతి
కలితమతులన్ గడు నుషశ్రీల్
క్రందుకొన విక్రాంతిఁ బట్టు స
రమ్మొపొడుపులు గుమ్మలాడఁగ

గవులు విరిసెడి మివుల బుల్పుగ.
గద్దెములు పలుపద్దెము ల్లే
నంకదృష్టిన్ బంచినన్ బలు
వచనగాథా శుచిగతి ప్రధ
నచలనగమననాశ లంటును.
నరకవనమున దరువు లూరును.

పొదలు సంఘము సెదురు చిక్కాల
భూమికను గడు పుదరి ప్రోవుగ
నత్తమిల్లు స్మరార్థపదవుల
మత్తుసం దడి మాఁగు పెంగు
ల్లొత్తు పల్లికలోఁతులన్ దా
రూని సంస్కరణోక్తులన్ బే
రొంచఁగోరుము సందమగువలఁ
బొందుపఱచి మరందరసమును
బడయు కవితా వాగ్విపశ్చి
ద్భ్రమరములు కడుఁ బరిధవిల్లును.

అధిక సంఖ్యల హాయి గని దివి
సంటు సద్వ్యంశముల సాగు ఘ
నైక్యభావము నంటికుదురుగ
నలరి బీజఫలాప్తి హృద్భవ

రాగ ముద్యత్ప్రభలఁ గస సా
రాత్మజప్రఖ్యతికై ధ
ర్మాత్తదై హికవృత్తి ముడిబరు
వెత్తి వెలుఁగుల నీను వనమును
జేరి యేదో చీలి చను వెదు
రేరి రాపిడి రేఁగె నిప్పని
పట్టువంచు గళాట్టహాసము
నిట్టలంబుగ నెరపి విప్లవ
జలధిమథనము సల్పు సంస్కా
ర్తలను బూజలఁ గొలుతు రందఱు.

సారసంఘము గోరుమార్పుల
నేరిమినుమస్నేకమైక్రా
సీతియుండంజేసి పులియం
దేకువన్నియతిన్ బిగించుచు
వ్రాయు రచనలు పలువరుసలన్
బాటలై ప్రజవాడగా నెడ
నాటుపోటుల నాను సర్ణవ
నాదమై మిన్నుండఁ గందురు
జాణలట విధిచానకళవి
న్నాణముల్ మది నమ్మినట్టి ఘ

నాంధతాడిస్రాహిమకర

న్యాయవాసము నందఁగను నర

సాధునికరవిశాలరచనల

నచ్చు పొడగన విచ్చు లావ

ణ్యమ్మొగా ననయమ్మొ హరువై

పమ్మొ పస గదలిమ్మొ నూర్చెడి

వ్రాఁత లొరవడిబరువుతలఁపుల

బండి యూశాదండహతిఁ గద

లాడు లక్షణ మంత మది గన

నసలునసమపథా పి నండెడు.

రాలు మ్రింగి కరంబు గులుకుచు

రక్తి గుడిపార్శ్వంబుసందిట

వార్చి యులివులబాళి వెలయఁగఁ

బలువరించెడు పావురాళ్లున్

బట్టుగువ్వలు పట్టుకుచ్చుల

జుట్టుకోళ్లున్ జిట్టిపిచ్చుక

లాడుచిలుకలు నాసపోరన్

గూడు సరసపుగొంగలున్ జడి

గట్టిముక్కులకలము గల పలు

గాకులున్ వేగముల విద్యా

వ్యాప్తికై పంచాంగ మెంచి బు
ధాకృతిన్ విద్యాలయమ్ములఁ
గైతలూఁపుచు ఘనకరీంద్ర
వ్రాతములఁ గడుఁ బరిహసించుచుఁ
భంగగతులన్ బాడుచాడుచుఁ

బత్రముల విప్పారిచ్చి కచలు మ
హాధికారులు హాయిహాయన
నగ్రపూజార్హత్వ మొందెడి.
భావిఫలమున్ బాసగతులున్
బలుచతలఁపుల వలయమం దిడి
ప్రేమగీతులు వేదనోక్తులు
విచ్చుపలుకులు విశ్వమని యను.
స్వబల సంఖ్యాశక్తి దెసలన్
బ్రాఁక యేదో స్వార్థ మెంచెడు
ప్రజల సంభావనములున్ వి
ప్పారు దేశవ్యాప్తపత్ర
ప్రస్తుతుల్ తమ భండనప్రభ
వసుధ నింపఁగ విసువుగొలుపని
పలుచమాటలఁ దలలతలఁపులు
వెలికిఁ జిమ్మెడు వృత్తగతులన్.

ధీవరుల్ తమ చేవలతివల

దిట్టలక్షణ మిచ్చె దొరలఁగ

శ్రీప్రచండత లాఘవమ్మున

లలితబంధములన్ గదల్చుచుఁ

బ్రబలమాత్స్యనిబద్ధయంత్రము

పట్టు లూఁపెడి ప్రాభవమ్మున

నడరి విజయమహాప్రశస్తి గ

నంగ నిడు రచనమ్మునేలలు

పెరుఁగు జనతావృక్ష విద్యా

వితత శిఖరావృతహిమాంశువు

లటవిసూత్నకశ్రీప్రదాతృత

జటలఁ బెంచుచు సైంహికేయా

ఖర్వగర్వాగ్రసనధీశ

క్తౌర్వధరులై ధర్మశిక్ష

దక్ష విధిసుతదక్షహనన

ధ్యక్ష హర సమ దర్పశక్తి క

లార మంచును లాగు విశ్వ

ప్రాభవమ్మ దిరస్కరించుచు

రాత్మరస రుచి ప్రమదహృద్గతి

రాజుగాఁ బేరందు దోషా

కరుఁడు రసఘనవిరహితమ్మగు

పరబుధస్థలి సురతలాంగన

మెచ్చుపొంగిన మేటి పాలి

ల్లచ్చు నే నని మచ్చరణమున్

దాయగనుఁ బె ట్లాయముం గను

తంత్ర మేదని తలఁచు మలియై

పుణ్యమండము పొంగ జట్టుగ

బురుల వంచుచు మోదమునఁ బెన్

బంటఁ బదముల బాము నెఱుఁగక

పడయు విత్తము మడిఁచి చానల

పొందు పోఁకున్; అంద బెన్నెడు

ముఖ్యకృతులన్ బూర్ణలాభము

నొందకుండిన నొప్పుగొనక త

దుత్తమగ్రంథోరుఘనతన్

బోటివడు సమ్మోహసరణుల

నీటుగా ఖండించు చెయిరూ

పేర్పడంగన్ వేరు నెరగని

పిచ్చిపొత్తము పెద్ద యనెడున్.

పెరుఁగు సంఘవిభిన్నశక్తులు
కరకసంహతిఁ గురియు వానర
వమ్మ నాఁపఁగఁ బైఁడిగొడుగును
బట్టి "రండిట భద్రభక్తిన్
నన్నయనురాగోన్నతిన్ గస
నాయ మంచున్ సరిగఁ దలఁచుఁడు
విమలనిజమతివిభవ మేర్పడ
అమరభాషాశ్రమము నాదట
భ్తఁ జేరి యపారసుమమధు
పరిచుళమ్మును వరుసఁ గ్రోలుచు
ఘనవచఃప్రాగల్భ్య మొప్పఁగఁ
గన్న యర్థవికాస మాంధ్రుల
కొమ్మగా విటఁజొన్పు నాద
ర్శమ్మ నాదరు విమ్మగా నెఱుఁ
గంగనగు నా కావ్యపాకపుఁ
గమ్మబులుపులు కలితనవరస
లలితమాధుర్యమ్మ నుడికా
రంపు సొంపుల్ క్రమ్మ లావ
ణ్యమ్మపసలు మహార్థవి స్ఫృతి
పమ్మ భావప్రాభవమ్మున్

ప్రథిత శైలీపాటవమ్మున్

లక్ష్యశుద్ధిఁ దలంచి యిడు నా

లక్షశక్తి దలంపరేమీ

లాభ మెంచి వెలార్చు పొత్త

మ్మనెడు రసనిధి నప్పులన్ మొద

లంటఁ గొనరే మాన్యులార!

అడుగుపొంకము నుడులయలజడి

గడుసుబంధము దడవరేమితి

నగమదేభజనమ్మిలారవి

నరు ముదమ్మున జరుపుఁ డున్నతి "

అనుచు సభలన్ వెనరు దోఁపఁగ

వినతివినుతులఁ బెద్ద లెద్దీ

వెనలుసల్పగవితతవాగ్ఝరి

విసరి ప్రేమపించిరో శై

దండలన్ మెడనిండుగా బొ

త్తంది రతిమోదమున నా దీ

వెనల నాపదభిన్నమనువా

గ్విలసనోక్తుల కళ నెఱిఁగి వి

న్నాణమున హరినాదములతో

నాదరించెద రాంధ్రరసికులు.

చెంగలించు చశేషకవితా
శ్రీలు పుట్టుదురేల గృతితతి
వేలు కవితాప్రీతి నొండఁగ
నోలిగా వ్యాసోక్తు లిడుదురు.

బ్రహ్మసంకల్పజుఁడు దివ్యా
వ్యక్తమధురస్వప్రకాశము
గనెడు తేజఃకల్పకవిరా
ట్ఘనుఁడు నన్నయ కావ్యవిద్యా
కారుఁ డగు ఆ కావ్యపితచి
త్కాంతిలో విక్రాంతి భావిన్
తిక్కనాదిసుధీమహాత్ములు
నుక్కునుడి పెంజిక్కు నడకల
దెనుఁగు లోఁతులఁ గనెడు బుధులున్
దృప్తభాషాహృద్యధమ్మి
ల్లాప్తకౌటిల్యప్రసాధను
లై జనించెడి శ్రీజనుల్ కను
సగుణశక్తి ప్రసక్తులై మను.
సప్తయుగసంజ్ఞాద్యవర్ణము
లౌ నతియె శ్రీప్రదలు ఆయు
న్మానితములై నాదు సోపా

నమ్మిలందున్ గ్రమగతిన్ హృ
ద్యమ్ములగు రత్నమ్ములన్ బొదు
గంగఁబడి యుగకలితగుణవ
ర్ణంగరాగము లంది వెలె న
నంతనైల్యసితారుణశ్యా
మార్చులున్ స్వర్ణార్చిపాటల
రాగమున్ బాలాశవర్ణము
లలిత చలిత విలక్షణప్రభ
లలముకొనఁగా నందు విరిసిన
వజ్రమ్ములవరుస సప్తమ
హర్షినక్షత్రాకృతిన్ వి
ప్పారి కన్నులపండు వయ్యెను.

నన్నపార్యుని నాయకత్వము
నవ్యకవితాహవ్యమున్ దివి
విస్మృతామృతవితతరుచులై
విబుధవర్యులపేక్ష గొందురు.

మహిమ మహిధర్మామృతము నవ
మధురకవితామార్గకళలన్
దిట్టయై విశ్వాట్టవాసుల
ధీపిపాసకుదించి హృత్సం

తృప్తి కూర్పున్ దెనుఁగుదొన్నెల
నింపి యిచ్చె మనీషి నన్నయ.

నన్నపార్యఘనార్షకవితా
నాద వాద జ్ఞానసేతు
స్ఫూర్తి నపశబ్దోర్మ్మ లణఁగును.
పూర్వరచనాపూర్వచిత్రిత
జాతికవితారీతు లియ్యెడఁ
బాఁతవై చెడి పతన మొందెను.

కంటకావృతగహనసీమా
కార దురవగ్రాహ్య శాసన
కలిత విషమాజ్ఞాతయుగ వి
ఖ్యాత మంతర్హార్మ్య సీమకుఁ
బించశతసంవత్సరావృత
భ్రష్టభాషా వ్యాప్తసీమకు
దేహళీగతదీపరూపతఁ
దెలుఁగువెలుగై వెలయు నన్నయ.

భావిభారత శైవకవితా
పారఖండిత బహుళకల్పిత
బంధరచనా బంధురై చ్ఛిక
ప్రక్రియాధిక బాహ్యసీమకు

బహుశతాబ్ది ప్రగతివిహార

తాన్పారకావ్యవిశాలసీమకు

దేహళీగతదీపరూపత(

దెలు(గువెలు(గై వెలయు నన్నయ.

పర్వతాయత భారతంబున(

బ్రాతమబ్బులు తాతిబ్రా(తలు

సీటిమూటల నాట లూర్చుచు

మాటుమణ(గిన వాటకట్టెను.

పర్వతాయత భారతంబున(

బడుచు(డారెడు వా(క లురలును.

సర్వదేశము సర్వకాల మ

ఖర్వశార్వప్రకాశిగంగా

ఝురములై వే సా(గి యడ్డము

శంక లేకయె సాగుచేయును.

యతిసుధర్మ!నతియె శ్రీప్రద!

ఆనతియె దివ్యాంధ్రకవివర!

పాద్య మర్ఘ్యము ఫలసుమంబు ల

పారభక్తిసపర్య లొస(గెద,

పాడ గంధర్వాంగనామణు
లాడ 'నచ్చర లధికముదమున
స్వస్తి యని దేవర్షిసంఘము
పలుక నన్నయభట్టు! వేగమె
ఆంధ్రశారద యర్పాపీఠము
నాదరింపు జొహారు లయ్యా.

వాచక రోచకులు

నీలాభ్రగంభీర
నిరుపమానంతరస
నిధిరూప ఘననన్న
బుధుని యాకారమ్మ్
చిత్రహంసాసన
శ్రీకళాప్రేమాభి
షిక్తతన్ స్ఫురదురు
వ్యక్త సప్తోర్ణి
వర్ణప్రభల నెనసి
పాకశాసనధను
ర్భ్రాంతి భాస్కరమండ
లప్రభా ఘనపరి

ష్వంగ మందిన శోభ

సప్తవర్ణ పరీత

శారదాపీఠాచ్ఛ

సారకాంతిస్నాన

సంప్రాప్తిభావమ్ము

సందడించుచునుండె.

పరమసంభ్రమ వినయ

బహుసమాలోచనో

ద్ధురమనస్కృత ముఖాం

బురుహాకళా బొనకట్ట

భారనమ్రోల్లస

ద్వర్షాభ్ర ఫలవృష్ఠి

వైఖరిన్ దలవంచి

భద్రనన్నయసూరి

వాసవార్చితుఁడు దాఁ

బ్రతిమవలె నచలతసు

భావమున నిలఁబడెన్

బదము ముందున కిడక.

బృహస్పతి

అభవభక్తిన్ ద్రిభువనాధిక
విభవ భూభవవేదతరు సం
వితృలమ్మిల వేడ్కఁ దిని జన
వినుతమతిగురు బిరుద మొందుచు
నుభయభాషాక్షుభిత సాగర
విభవమున్ బదవిశదమణీనిధిఁ
జులుకగా నీ చూపు లోఁగొనఁ
గొలిచి మెదడుంగుండఁ బుట్టు శు
భోత్కర్షార్చుల బొట్టు మిగులక
బొజ్జ నిడ నాపోశనమ్మ్మగఁ
బొంది లోపాముద్రితమ్మ్మగఁ
బూని భారత ముద్ధరించుచు
నొద్దికగు కడుముద్దునుడులన్
సుందరోజ్జ్వల శుద్ధసూక్తుల
నూహఁ బొదివి కళోన్నతమ్మ్మగ
నూర్చి రసబంధోత్తమాలా
వణ్యమున్ సర్వాధికప్రథఁ
బద్మసంభవపరిమళమ్మ్మను

వంశరాగము వనధిమధుర
వ్యక్తనిజరూపమ్ముమరలన్
వెలికిఁ జిలికిన విశ్వశ్రేయఃప్రీతి సాధక వినుత వేద
వ్యాసవాల్మీక్యాదిభిక్షు
ప్రథితభక్తాగ్రసరకుంభజ
ధర్మపురుషోదాత్త నిస్తుల
తారహారవిహారి వాగను
శాసనాఃస్వర్వాసభారతి
కాసనం బీ హంసపీఠము
కవుల హృదయము కందళించి వి
కాస మొందఁగఁ గడలు వెలుఁగులు
గ్రక్క ర్క్తిన్ రమ్మ గడ్డియ
నెక్కి యింద్రుని యిచ్చ దీర్పుము.

కరము నెత్తి గంట మూనఁ
బలుకుఁజెలియపదము కదలు.
గణము పదము మణులువోలె
ఖంగుమనుచుఁ జెంగలింపఁ
గరముపట్టి కాళి యాడఁ
దఱలు శివుని తాండవంబు.

ప్రణవభావరసము లురలఁ

బత్రరాశిఁ బ్రణవ మూరు.

నిరుపమానవరకవిత్వ

నిర్మితిన్ మనీషి వీవు.

క్షోణిదేవశ్రేణి సామ

గానఫణితిఁ దానమాడ

ఫణులరాజు పడగవిప్పఁ

బ్రణుత మంచరథము నెక్కఁ.

(నన్నయభట్టారకుని యుపేక్ష నుపలక్షించి యొకింతసే పాలోచించి)

సత్యభాషణ:నిత్యధర్మ

చరణశీల: ప్రశస్తభావ:

మతివినిర్జితమామకాధిక

మానసార: సమస్త మెంచితి,

ఇంద్రసన్నిధి హృదయ మీవై,

సాంద్రకవితాసారదుగ్ధము

లీఁది, ప్రేమస్త్రీనిషేకత

నేది, ఘనమహినెల వుపేంద్రత

నయతరంగనినాదవేద

జ్ఞానరాశిని నంది వెలుఁగుచు,

వజ్రి కెదమను బంచదళయుత
భర్మసుందర పద్మపీఠిక
నెసఁగు రాజనరేంద్రకేగి
సృప్రజాపతిదృష్టి నెన్నితి
వతని భూసురభ క్తి భారత
మానుర క్తి శివాంఘ్రికమల
ధ్యానధాపము దానచీలత
ధార్మిక స్నిగ్ధాత్మమైత్రియు
ననెడు నై దుగుణమ్మ లిమ్మొగ
నాలుగొకటగు నై గమాకృతి
నఁగి పంచదళాన్వితాంబుజ
మై సుధర్మ సువాసనల్ గనె.

ఎఱుఁగఁగోరెద వెదను రేనా
డేలి తెలుఁగు నహీనకవితా
మోదసంపద నాదరించిన
పుణ్యచోళవిభూ త్తమోన్నతి.
నీకుఁ బూర్వము నృత్యకవితా
నీతగీతులఁ బూఁతపూసిన
తెనుఁగుపీఠిన్ దేజరిల్లిన
ఘనశిలాక్షరకవి మహాత్ముని.

ఆదిగో: యంత్రునిచేఁ
బాంతికస్థలిఁ జివర
సర్వా సపరత్నమయ
బరి పై బాహాలే
యాకృతిన్ ఘనశక్తి
నాసీసుఁ డై వెలుఁగు
నాంధ్రజాతీయతా
సాకారజనవరుఁడు,
తండ్రిదండన నిల్చి
దగ్ధ దక్షిణరాష్ట్రి
ధరణి రేనాటి సమ్మ
తాసార మొలికించు
రేపెలుఁగు, శబ్దశా
స్త్రీయవిద్యావేత్త,
నృత్య సాహిత్య దో
ర్వీర్య వైభవచణుఁడు,
పాండ్య కేరళ చోళ
వసుమతీవల్లభుఁడు,
ప్రథిత ముదితశీలాక్ష
రాభిఘుఁడు, నవరాముఁ,

డింద్రసమతేజుఁడు మ
హేంద్రవిక్రమచోడుఁ
డిల నేలె ఘనకీర్తిఁ
గలము ఖడముఁ బటి
తెలివెలుఁగు చీఁకట్ల
వెలయించి తేనియల్
కలములన్ జిందించు
కవిపండితులఁ జేర్చి
తెలుఁగుతెనుఁగులపిలుపు
లెలయు బీజము నాఁటె.
శిలల మధువులఁ జిమ్మె
నులిమొనలఁ దొలిపించి.
మట్టిమెదడుల సాన
పెట్టించి యక్షరం
బంటించి బంటులన్
బటువేత్తలను జేసె.
తెలుఁగునేలలతెలివి
నిల యెల్ల నిండించి
బలియు కంకుల విండ్లఁ
బరసీమ పైదొలిచె.

బర్హిపీఠికప్రభల నొరసెడు
వప్రకేళిక బలకాహాల
ఫలదమై తద్బర్హి కెడమన్
వెలుఁగు మరకతవృషభపీఠిన్
ఘనకృపారసకాంతు లీనెడు
కన్నులన్ ముక్కంటికళతో
మోట మొప్పుఁగఁ బొల్చి యేఁడు రి
పుంజయుండు ధనంజయుం డతఁ
డాంధ్రభోజ మహేంద్రవిక్రముఁ
డనుఁగుఁగొమరుం డద్భుతప్రతి
భాన్వితుండై వసుధ నిజరా
జ్యాంగ తంత్రవిచక్షణుండై
యడరి ముందున కడుగుపెట్టఁగ
హాయిగా శాంతాత్ముఁడై హృ
త్స్థాపితాచ్యుతచరణుఁడై స
త్సరసకవిబుధసంస్తుతిన్ మనెఁ.
కనకఖనిజము తెనుఁగువాణికి
గాధరక్తి సుగంధ మలఁదుచుఁ
బ్రథమ దివ్యాంధ్రార్చకప్రభు
వతఁడె యని తనుఁ బ్రజలు మ్రొగడఁగఁ

పైఁడిగద్దియపై మహాంధ్ర
ప్రభను నిల్పిఁ గళానిధిన్ గవి
రాజు మెచ్చుచు: పూజసేసి యు
రస్సరోజప్రభలఁ గవిసా
మ్రాజ్యమకుటము రహి నొసంగె ధ
రామరేంద్రసమాఖ్య నందుచు.
మధురకవితాసుధను మహిఁ గొని
బుధమహోన్నతపదవి గనె నిట.

వివుఁగప్పిన నిప్పుఁ బోలుచు
నిస్తరంగాబ్ధిని బోలుచు
నిశ్చలుండై నిండుమనమున
నిర్మలంబగు నీదు హృదయము
సత్య కవితానిత్యగోష్ఠిని
సరసిజేక్షణ చరణసేవను
నెంచు వదిగోఁనిన్ను గాంచెడి
నేలరేనా డేలు ప్రభువుల
సరసకవితాచక్రవర్తిని
గరుడపీఠస్థిరుని గాంచుము.

ఆ. మహోకవిచంద్రుఁ

దసురారిభక్తుఁ

దమరపూజితుఁ దగుచు

హంసపీఠమున

నమలాత్మ భావమున

నలువసతిఁ గొలిచి

మముఁ దన్ని యిప్పు డా

మఘవునానతిని

విమలపదవిని వీడి

విశ్రాంతి నొందె.

కమలాయతేక్షణున్

గవిరాజుఁ గనుము.

పసిఁడిమామిడిపండు

పస లొలుకు మోమునఁ

బంచు విష్ణుప్రభలు

వలవోలె విచ్చుచు

వేల్పుచూపుం జేప

పిండు చేపట్టుచు

వెన్నునితొలిమెయిన్ జ

పింపుఁ డనుచుఁ దెల్పు.

పచ్చపండుతొడిమె
వలె నలరు నడితల
విచ్చు జుట్టు కూర్పు
బిగి నడఁగి కరువలి
ముచ్చటాఁకున దో
బూచులాడు తులసి
మొవ్వు బంగరుడులి
ముట్టెవలెఁ గదలుచు
నమృతహారికాంతుల
యందంపుఁదెర నిడి
యాదిత్యహృదయము
లనువునం దోఁచుచు
శ్రీదయితురూపు భ
జింపుఁడనుచుఁ దెల్పు.

ఘన విశాల హృదయ
మ్మునఁ గ్రాలునట్టి
నెసరుఁదేనియ మేను
నిలువెల్లఁ జారి
హరితపస్తీవ్రాగ్ని
నడుసుగతిఁ దెరలి

యడరు చారవిభూతి
నందు కవిదేహ
బాహ్యభాగమ్మునన్
బంకరుచి గాంచు.

ప్రకృతిరస జిజ్ఞాస
భావయంత్రమున
వడియఁగట్టఁగఁ దద్ధ్రి
వము కొంత కనుల
కడఁ దొణఁకి ముద్రసా
కారమున వెడలు.

కడు హిరణ్యాకాంక్ష
కనులలోఁ గ్రక్కు
కటికి చెడుభ్రాత మొగి
కాలుడువ్వంగ
రాగట్టుపెను పంది
రసము లురలంగ
భ్రాతి ముట్టియపార
రతిఁ గావ్యపుష్ట
జీవ మేర్చుచు వైరి
చెడ్డతల పెంద
గావించు వజ్రోక్తి
కటుతీక్ష్ణకాంతి.

పొంది వడి కళనిల్పి
యందమగు నాత్మ
భూవరారోహమది
ముద్దునుడిఁ దేల్చు.
గంటమునఁ గాఱు కళ
పంట జేజేల
గట్టియెద లాగి హరిఁ
గాంచుఁ డని తెల్పు.

సోగకన్నులు స్ఫటి
సూక్ష్మతత్త్వమ్మ
సొంపరయ నా సూటి
చూపువలఁ జిక్కి
ముక్కుకంబమ్మునన్
బొడమి హరిరూప
మునికిలోఁ తెన్నగన్
భువనమూలమ్మ
దాఁక సాగుచు శ్రీక
రాకృతిన్ నిండు
తలిరుఁజెవిదొన్నెలన్
దససుధను నింపు.

ఫలకఫలనిభ మనో

వాక్కళల మనికి

ప ట్టింతయయ్యా ద

ప్రభ విశ్వ మంటు.

ఆర్షతేజస్సుతో

సమ్మతముం గొనియు

సలవోక చెడును గొ

డ్డలిపెట్టు పెట్టు.

తీవ్రవాగ్ఝరి శిలా

తిక్తహృది నింపి

స్థిరమైన నడవడిన్

దెలుపు నెఱి జగతి.

పైఁదిరాపొడి మెదిపి

బ్రహ్మసుధయందు

పజ్రలేఖిని పట్టి

భావి నీక్షించి

పదయు విష్ణుత్వ మీ

బాలుఁడని మున్ను

భయభక్తులన్ గరము

వడఁకంగ నెడము

వడ నక్కరమ్మ్మలన్

వ్రాయ సరిపోక

ఫాలఫలకము పెంచి

పట్టించెనేమొ!

కడు వెడల్పగు నుదుటఁ

గవి నిత్యర క్తిఁ

గల్పకక్షీరసం

కలితవర్ణములఁ

దెలిరంగు సత్యోక్తి

నెఱుపు ధర్మమును

దేటపసు పేకప

త్నీరతిన్ దెలుపఁ

దీరైన మువ్వన్నె

బారుతిలకమ్మ్మ

సారద్యుతుల సీన

సాపుగాఁ దాల్చి.

భావనారసికుఁడై
పలుకృతులఁ గనుచు
జీవధర్మము నిలుప
జిహ్వనిం జేరు.
తతగతిన్ విపులనే
త్రమ్మూలం బంటు
ధర్మవైపుల్య ము
ద్దామమై జనుల
చేత మంటకయుంటఁ
జిక్కఁ లెడఁద్రోసి
చెప్పు సూక్ష్మోక్తి యనఁ
జిఱుచిబుక మొప్ప
సిరికల్కి గల మోము
చిందించు వెలుఁగు
లజ్జిముతిన్ దశదిశల
నలము విశదముగ.
అమరవాణీపీఠి
నగ్రతాంబూల
మంది మించిన వాని
యాకృతిన్ గనుము.

నన్నయభట్టు

ఇక్షురసాబ్ధిస
దృక్షకళాలహ
రీక్షుణ్ణాంధ్ర
శ్రీ మధురా
హారము పీయూ
షాస్నప్రియపా
క్రారిసమాదర
మందుటయున్,
దినకరహిమకర
ఘనకుల దీవ్య
ద్విద్యుద్యోత్నా
హ్లోచ్య శిలా
శాసనకావ్య
క్షౌద్ర ఘనో క్తిర
సాధిపనృపకృప
లమరభువిన్
యమునాగంగా
కమలకుముచఘన
విమలరసోజ్జ్వల
విలతమౌక్తి

సమ్మతాత్మరస

మ్మభివర్షింపన్

ఫలముల నందఁగఁ

గలుగుటయున్,

మాంత్రికదండస

మానపుటులిమొన

మలినశిలాతతి

మధురపదా

శ్లిష్టచ్ఛంద

శ్చిత్రము లూర్చు ము

ష్టీంద్రుఁ దొలికవిన్

జిష్ణుసభన్

దెనుఁగుననంటికి

ననుఁగుమొలకనై

మను నేఁ గసు ఫల

మందుటయున్,

పండితపరివృత

వాసవ గీష్పతి

మండిత సురసభ

నిండుమదిన్

నను- మన్నింపఁగ
ఘనకీ ర్తితన్
దనరు సచ్ఛిష్యు
నందుటయున్,
స్వాంత మ్మొంచన్
బ్రాహ్మీకరుణన్
జన్మ ధన్యమౌ
చదరె సహో!

బుధవరగురువర
పూజాసాదిత
ముగ్ధసత్కృపా
పూర్ణత్వ
మ్మాప్తభట్టనా
రాయణసద్భో
ధామృతపూతా
త్మ్మాన్నత్య
మ్మతివిశ్రుతధ
ర్మావృతదివ్యో
త్కర్షసుగంధో
ద్వహనత్వ

మ్మాతతశాసన

మహితో క్తిప్రస

వాలంకృతహ్మా

ద్వాల్లభ్య

మ్మన్నియోగకృతి

మాన్యహారతన్

మతిజాతమధు

ప్రతిపద్య

ప్రస్ఫుటసంస్కృత

పర్ణవృతాంధ్ర

ప్రసవసురాగక

ాామధునా

స్పష్టభావవి

స్ఫారగుణరస

ధ్వనిరుచి మత్కృతి

తారళ్య

మైనాకాధ్యజ

యామృతకల్ప

ఖ్యాతఘనఫలా

కారమ్మయి

తృప్తమహార్యసు
ధీపదమందగ
తిందివిమాకురు
దీప్తిదమై
త్ర్యధికలోకఘన
ధర్మాస్థాన ప
దౌన్నత్య మహో
యండ్రంచెన్ :
ధర్మపీఠాసీన :
దైత్యాంతకాగ్రజా :
తగుచునా శారదో
ద్దామపీఠం బెక్క :
అవధరింపుము నాదు
నలఁతివిన్నప మెదను
దివిరిరక్షాదృష్టిఁ
బ్రవిమలాత్మసుధర్మ
ఘనత బ్రహ్మాండచ
క్రామృతద్యుతిఫలక
కాంచనాక్షరతరళ
కళ నెససి వెలుఁగఁగను

ఘనశిలాక్షరచవిత
జనియింపఁజేయు నా
తెనుఁగుతాతయ్య చిం
దించినటి పలువి
ట్టి
త్తనము లీనాఁడు ఘన
తరువులై పెంపొందెఁ.

ఘనకళానిధి నించు
పెనుపునాదులపయిన్
గడఁగి యాతఁడు పెట్టు
గటియొరవడిపయిన్
గట్టితిన్ బృథుకళా
గార మే నీనాఁడు

స్వర్గాధినాథ ! యా
శ్చర్యపడనేల స
ర్వాంధ్ర సత్ప్రథమకవి
రాజుకళముందుగా
నా యద్భుతనుకళను
నాఱెమ్మ్మకట్టి వి
న్నాణమ్మ్మునన్ దేల్చి
నాయమ్మ్మ నిల్పుమా.

కాస్త్రిపాండిత్యంబు,
కస్తోత్తభావనా
కక్తిపరిణతప్రతిభ,
సాద్గుణ్యసంపత్తు
నను మూఁడు నుత్తమా
ర్హస్థానగణనీయ
మనలక్షణంబు లై
క్రమముగా నెక్కువగు.
తొలిశక్తి లేకున్నఁ
దూలిపోఁ డెవ్వఁడును
దుదిశక్తి కటి వైనఁ
జెవవట్టుఁ బాలనము.
ఆంధ్రపరిషత్పీఠ
మఖిలభాషాపీఠ
మర్హ సద్గుణమాన్య
మహిమాన్వితోత్తమ
ప్రతిభాధ్యకవిరాజ
రక్తి నొందుట తగును.
కృతకపాండిత్యక
ల్పితబృహత్కృతికర్త

నే నౌదు: ఘనసార

నిధియైన యాదికవి

కే నీడుగానేర

నెంచ నయగుణయు క్తి

విది సత్య మీక్షింపు

మే నాత్మసంస్తుతిన్

విందు మని యెంచకయ

నిత్యసత్యవచనుఁడ

మత్యమరగురుఁడ నని

మదిఁ బొంగి యేమేమొ

మాటజారితిఁగాదె

మాన్యుండ నెట్లౌదు ?

ప్రతిభావలి ప్తమౌ

పటుపద్యనిర్మితిని

బ్రతిపద్య మాఘర్య

విత్త జాతీయతన్

బ్రాచీన కావ్యన

స్ఫార పద్యస్రష్ట

వరశ క్తిముందు నా

పాటవమ్మెంతయ్య ?

కనుఁగాక ! నా మెడదు
ఘనకనక చిత్రముల్.
కవిరాజుహృచ్ఛక్తి
కౌస్తభ ప్రభ లీను.

అమరగంగానదీ
కమలసంస్పృష్టమౌ
విమలనవమాలికా
సుమమాలికాకృతిన్
గోభూమిహిరణ్య
ప్రాభవోన్నతి నంది
కుంభినిక్షిప్తమై
కులుకనీ నానుడులు !
హరికరస్పర్శచే
హసితాననప్రభల
నామోదమున్ బొందు
నంభోజ శోభతో
నలరారి హరిభవన
విలిఖితాక్షరమైన
యా కవీశ్వరు కవిత
కరయ సరి యెట్టులగు ?

మానసానందమ్మె
తాన యొసఁగదొ యేమొ !
మార్పుకూర్పుల నొందు
మర్త్యమతి నా కవిత.
మధురనిర్మలకళా
మహితమై గీతరతి
మాఱుపా టెఱుఁగ దా
మహనీయు నక్షరము.

శ్రీనాథభక్తుఁ డా
రేనాటికవిరాజు
వాణీప్రథన్ జగ
ద్భద్రగతి వాంఛించి
నిండించె ఖ్యాతిగుం
డియలందు నయపథము.
నృపకథా ఖండికల
నెలమొక్కలను నాటి
తెలుఁగు పూవులతావి
దివి నింపి సత్యవా
గ్ధీరుఁడై ధర్మావ
తారుఁడై కీర్తి గనె.

పదపుష్టి తఱుఁగైన
ప్రాఁదెనుఁగుబాసలో
వెదచల్లెఁ బదరుచులు
విత తశాసనశిలల.
హృద్య చిత్రస్ఫుర
త్పద్యభేదము లొప్పు
శ్రీమహిత వాక్యముల్
సృష్టించెఁ జతురుఁడై.
అమరభాషాశ్రీదుఁ
డాదికవి వాల్మీకి.
యాది వాక్యమ్మునం
దర్థచిత్రము విరియు.
ఘనుఁడైన దేనాటి
తెనుఁగుకవి కవనమునఁ
గనె శబ్దచిత్రమ్ము
కవితారమను ప్రథన్.
తొలితెలుఁగుపలుకులో
వెలయు ఛందోగతులఁ
దెలియఁజెప్పుదు నెల్ల
దేవతల చెవి సోఁక.

"ఎరికల్ముతురా

జూధనంజయులు

రేనాడ్డు ఏళన్ చి

ఱుమ్మూరి

రేవణకాలు పం

పు చెనూరుర్, కాజు

అజీ కళాఊరిణ్ణ

వారు ఊరి....."

"ఎరికల్ఱు, ముతురాజు ధసంజయులు

రేనాణ్డు ఏళన్ఱ,

చిఱుమ్మూరి రేవణకాలు పంపు

చెనూఱున్నూరుకాజు

అజీ కళాఊరిణ్ణవారు ఊరి

... ..."

"ఎరికల్ ఱు, ముతురాజు

రేనాణ్డు ఏళన్ఱ,

చిఱుమ్మూరి రేవణ

కాలు పంపు చెను

ఊరు కా జజీ కళా

ఊరిణ్ణవారు

ఊరి ... ..."

కల విట్టి రచనములు
తెలుఁగుసొగసుల నిండి
శిలల బహుళంబు లై
చేవగల కోవలో.

చిఱుతయ ల్లికలలో
జీర్ణసూత్రాలలో
శిధిలోపలోత్కీర్ణ
శిష్టరూపాళిలో
విత త నవ కవనగతి
బీజముల్ వెలసినవి.

వేగంటి ! వెలలేని
వృద్ధరచనల విడిచి
యెరువుసొమ్ముల బరువు
పరిధవి ల్లెడు నాదు
సరసకవితాశ క్తి
వరికింప భావ్యంబె ?

జనని స్తన్యము గ్రోలి
తనయుండు ఘనకీ ర్తి
శక్తులన్ గన మూల
సార మెవ్వరిదయ్య ?

ఆకులలమువె మెసవి

యష్టకష్టము లోర్చి

అలసియున్ గూఁటికూ

నల మేఁతకై యెగురు

పక్షివలె నాశలన్

బాఁబెలసి సంక్షోభ

వార్ధి కెదురీఁదుచున్

బడిచదువుఁ బైచదువు

నధికముగఁ జెప్పించి

యభివృద్ధి నొందించు

సాకారదైవమ్మ

సదమలప్రేమాత్మ

జీర్ణగేహావ్యధా

కీర్ణజనకుని మఱచి

స్వర్ణభవనము చేర

భావ్యమా తనయునకు ?

దేవేంద్రుఁడు

భావరసమున భారమౌ కవి

భాషయే ఘనఘోషమై

విద్యుదుజ్జ్వల విశదధర్మ .

త్విట్కారమ్ములు భీషణ

మ్మయి పయింబడ మయియుఁ బదినూ

ఱ్ఱయిన కన్నులు నదురఁగా

దేవకేశ్మము భావసరణిన్

దిరుగు ఝురఝుల్ల రివడిన్

దిక్కుతోఁచని చిక్కుముడి సం

ధించె దైవ మ్మెట్టులో

స్వర్గధర్మప్రాభవము నా

పలుకువిలువయు నిలువఁగా

దారిఁ జూపుము నేరిమిన్ మరు

దవనదక్షి బృహస్పతీ !

బృహస్పతి

మధురకాసనమాన్యకవి బుధ

మణి మహాముని మహిమగలకళ

'ప్రథమకవి' 'దివ్యాంధ్రకల్పక'

భవ్యబిరుదము లవ్యయప్రభ

బదనె; నిరుపమపదము నందుచు

భావికవితాజీవనప్రదు

డై వెలిగి ఛందోవికాసము

నందు గ్రొత్తందనము వికసిం

పంగ నొరవడి నావిధుబ్ర

ధ్నమ్ముగా ధర నాఁటె; నింతటి

సిద్ధశక్తి విశిష్టవాక్ప్రభ

జేత నిడుకొను ధాత యయ్యెను

జిత్రకవితా శిల్పకవితా

శ్లిష్టకాసనశిలల రచనల

నాత్మనామమ్మైన మలచని

యమలకీరోదాత్తచరితుం

డచ్యుతాంఘ్రివిహారచిత్తుం

డాతడే సర్వాధికుం డగు.

అల్ప శాసనకల్పితాక్షర
తల్పతలమున శిల్పచిత్రా
కృష్టయై వాగ్దేవి వెలసి య
భీష్టవిద్యాపేక్ష దనరిన
దన్న సత్యము ధర్మసూక్ష్మము
నరసి నయపథనిరతు డక్షర

సార్థవిజ్ఞానైకపండితు
డనఘకవితాఘనుడు నన్నయ
బోధనామృతమోహనోక్తుల
బుధసమూహము ముంచి తెలిపెను;
కాని త్రైలోక్యాధినాథుడ
వైన నీ వాగ్బలము డిందునె.

ధర్మపాలన దైవసత్క్రవి
దాన రక్షణదానశీలుడు
కోరి సుధ సుర లారగింపగ
ఘోరసాగరఘూర్ణితస్థల
దతులమంథానాద్రి నిల్పిన
ధృతమహోచ్చట దీర్ఘనాముడు,
బుద్ధిసంహృత పుణ్యజనహిత
బుద్ధకాంతయు తేద్ధపౌత్ర

వ్యాప్తతనుకా వ్యాప్తనేత్రుఁడు,
బంధునిధి, బుధభక్తవేదిధి,
సృష్టివితతప్రేమవేణీ
సింధువగు నానందరూపుఁడు,
ఘోరపవనాసారసంక్షుభి
తోరుఘోషాపార గోగో
పాలవారము నేల గోత్రము
లీల నెత్తిన మేలిమిత్రము,
ధర్మమూర్తి, సుదర్శన శ్రీ
ధరుఁడు కరుణార్ద్రాంతరంగుఁడు,
భవ్యకవితాభవనగౌరవ
పాలకుఁడు, శ్రీవత్సగోత్ర
ప్రణుతకౌస్తుభమణీసులాంచన
భారతేజోవహుఁడు, మధుర సి
తామృతద్వీ పాప్తసారా
యణమనఃప్రహ్లాదవర్ణుఁడు,
పరమపురుషుఁడు, భవ్యసుందర
వదనుఁడా గోపాలదేవుఁడు
వాని వేఁడు మపారకరుణా
వర్షియై హరిపథము తెలుపును.

(దేవేంద్రుఁడు నిమీలితనేత్రుఁడై శ్రీమహావిష్ణువును ధ్యానించును.)

(తెరలో)

శ్రీ మహావిష్ణువు

సురనరుల్ నిస్పృహార్థ
పరిణతస్వాంతులై
సోపానపదసరణి
నా పదవి నందెదరు.
భావించి లోవెలుఁగు
వరసాధనమ్ములౌ
ప్రకృతిపరిశోధనము.
ప్రాజ్ఞదయ. క్రతునిరతి.
పూజనారాధన.
మ్మారుతపళ్ళుచిదీక్ష.
పుణ్యసత్యవ్రతము.
భూఁధర్మాప్తి యను
నేడు లక్ష్యమ్ములం
దేకై కవిజయు లిట
నేడుపీఠమ్ములన్
జేరి దివి నేలుదురు.

రేనాటికవిరాజి

ధృతధర్మశక్తి మీ

త్రిదశలోకము మించె

దెలుఁగుతొలికవిరాజు

నిత్యమౌ వైకుంఠ

నిర్మలస్థానమ్మ్ము

నీనాఁడు వైనతే

యానీతుఁడై చేరు.

సత్యసంపద నతఁడు

గారదాపీఠమ్మ్ము

సాధించి దివి ధర్మ

సాధనమ్మ్మున మించె.

సురరాజి : వినవయ్య

శ్రుతిధర్మసారుఁడౌ

వరకవిని నసుఁజేర్ప

గరుడపీఠము వెలసె.

సత్యమ్ము వేవెలుఁగు

చలివెలుఁగు ధర్మమ్ము

సర్వతేజఃకళా

కక్ష లుత్తముఁ జేరి

సత్యధర్మప్రభా

సమధిక ప్రభుఁ జేసి

సత్యవై కుంఠమున్

సాక్షాత్తుగాఁ జేర్చు

సత్యకాలము గడచె.

సంక్షిప్తకళలతో

సరివారిలో మించు

శక్తిమంతులి ఏడిది

స్వర్లోకపీఠమై

సౌఖ్య మల్పము నొసఁగు.

సభ్యులైదుగు రేలు

స్వర్గపరిపాలనము

సరి నాఱు నేడగుచు

సప్తపాలిత మగును.

వన్నపార్యఁడు నవ్యహంసపుఁ

దిన్నె నెక్కి సుదీర్ఘకాలము

స్వర్గసుఖ మపవర్గసాధక

భద్రశక్తివి బడయుఁగావుత.

బృహస్పతి

(నన్నయభట్టునుద్దేశించి)

మేలు నీదు విశాలహృదయ మ
మేయశాస్త్రనికాయవిషయ
జ్ఞాన మహిమనుము కాదు మాన్యము
కాదు కవితాఘనత గణ్యము
నిర్మలోత్తమకర్మధర్మా
నీతవర్తన నిత్యవంద్యము.
భావికాల మబద్ధపాండితి
పట్టభద్రత పదవు లొసఁగు; ను
పాయసరణి నుపాయనంబుల
ప్రాప్తిఁ బలువురు వంచకాత్మతఁ
జరిత ప్రాక్తనజన్మసుకృతా
చారబలమే సారపదవుల
కారణం బను తీరు దలఁపరు.
గౌరవింపరు భారతంబే.
ధర్మకర్మాదారణలమే
తగ్గ సర్వము తలఁగిపోవును.

ధర్మసూక్ష్మవిదారణము త

త్కర్మభూమిన్ గల్గు టేమా

త్రమ్మి నొప్పని ప్రకృతిశక్తి

వ్రాత మలుగుచు వాఁడిచూపుల

దాడి సలిపి తదధమజీవమ

దమ్మి నంతయు దుమ్మిసేయును.

అరయ సారగుణాఢ్యులున్ భువి

నవతరించుచు నమలభారత

రమను నిల్పుదు రన్యదుర్గ

ర్వాంధదుష్కృతు లణఁచి వైతుఱు.

దివిని భువినివ్ స్థిరయశమ్మునఁ

దేజరిల్లుచుఁ ప్తి గాంతువు.

శారదాలయచక్రవర్తీ!

కోరు కోరిక తీరఁగలదు.

సార ధర్మాకార! విమల

జ్ఞానమూర్తీ! నస్మపార్యా!

నీదు నిర్మలనీతిబలమే

నీకుఁ గవచము శ్రీకరాప్తిన్.

నన్నయభట్టు

(శాసన కవిరాజు నుద్దేశించి)

వందన మాంధ్ర
ప్రాచేతస! మా
ప్రాచీనాంధ్ర
ప్రథమకవీంద్రా!
వందన మద్భుత
భాషాకవితా
పాండిత్యాదృత
వరగుణగణ్యా!
తెలుఁగు మొలకలను
శిలాతలంబులఁ
గళార్ద్రిమృగమద
మలంది మలఁచిన
తెలుఁగులపాలిటి
వెలుంగుతేఁడా!
బలవద్వాఙ్మయ
కళాధ్యభూమిని
గలముల దున్నుచు
ఫలింపఁజేసెదు
వెలగల కవు లిల
వెలయఁగఁ జేయుము.

దేవేంద్రుడు

(కాసన కవిరాజు నుద్దేశించి)

ఇంతకాలము చెంత నున్నను
నెఱుఁగనైతిని నీదు మహిమము.
వీవినిర్మల నిశితమతిగతి
నెడఁదలోఁతుల నెఱుఁగనైతిని.
నీరుకొలఁదియు నిండుతామర
తీరుగా నలరారు యుష్మ
ద్వినయ సద్గుణ ధీవిలాసము
విప్పొఁ బొరలన్ వేయికన్నుల.
ప్రేమతో దీవింపుమయ్యా
విమల శుభ వాగమృతధారల.
హరిపదప్రఖ్యాతచరితా!
అలఘువాస్తుకళాలయుం డా
విశ్వకర్మఁడు విశదతావక
పేశలాకృతివిపులచిత్రము
హంసపీఠశిఖాగ్రతలమున
నద్భుతప్రభ లమర నిల్పుత.

వాచకరోచకులు

జంట లగుచు మింటివారి
నంటి పాఁగు నబితతులు
విచ్చెఁ బుష్ప వితరసము
విసముదావివృతనిజేచ్ఛ
వెడలి విండి విష్టుకవిని
దరిపెఁ పూలు జిదత దోఁగె.

భక్తిబద్ధ భావతంత్రు
డాక్తిగానరక్తి వింప.
బిరువులెక్కు పరససుమభ
వాంబుయంత్ర భావసంధి
విద్యుదుదయవిశదదీప్తి
విస్తరించి వెలుఁగుసిరులు
సమరకావ నాంధ్రకవికి
హారతిచ్చె నబ్బురముగ.

అమరవచ్మవిమలవనము
లాంధ్రసుకవిహంస కాత్మ
మృదుమృణాళహృద్యఖాద్య
మిడె వివేదనేచ్ఛ సభను.

రేనాటి కవిరాజు

హృదయాభ్రసరి

ద్ధితభావధర

శ్రీవాసకవ్యాప్తి

శీర్షమ్మ్మ

కదలాడ రేనాటి

ఘనరాజతా

ద్రిదరి వెల్గుచు రాజ

దివ్యార్చనన్

సకలాబ్జరుచుల్

చలవృత్తగతుల్

సాధింప జాతెంచి

స్వాంగమ్మ్మ

దారకళారాధి

తమ్మ్మ చేనెన్

ధన్యధనంజయ

ధన్వి ధరన్.

కవితాఘనుడై

నవరాజకళా

గంధంబు చిందించి

కాలూని

ఖ్యాతినీతుల నిల్పి
కాంచనాలి
కని ప్రోవ నెలకొల్పి
గావ్యరాశి.
కవితాకృతులన్
గనఁబట్టిరవుల్
క్ష్మాకాంతు లాంధ్రోర్వీ
గావ్యార్చి
రక్షించి సేవించి
రర్కాబ్జులై
రాజధనంజయ
రాజరాజుల్.
ప్రథమస్తుతిపు
ష్పము లా నృపులన్
భక్త్యంజలిన్ వీడి
వరించుఁ
ష
బ్రస్తరామృతకావ్య
భర్త లప్పతులు
వారి కధలఁ జెక్కఁ
గోరు మింద్ర.

నాయన్న నన్నయ్య
నయమార్గవిదుఁడు రే
నాటితాతయ్యవి
న్నాణ మ్మనంతముగ
ననుపమో క్తిప్రభా
వప్రభావుం డగుచు
నాఱెమ్మచేసినా
డాణిముత్తియసరుల.
ఘనభక్తి రసభావ
గౌరవంబును జూపె.
కర్మపథనిర్మల
క్షాంతికళ లీను న
న్నయ్యవజ్రోక్తు ల
జ్ఞానతిమిరము నణఁచు.
ఆంధ్రనవయుగపురుష!
ఆరకవితిలకమా!
వత్సనన్నయ! ఆంధ్ర
భాషాభివకాండ
పారంబుదరిఁ జేర
భారతము తరణి యగు.

కానిమెఱుపులకాంతిఁ
గండ్లు మిఱుమిట్లుగొనఁ
గాంచనేరరు జనుల్
చంచలస్వాంతులై.
ఘనభారతామ్నాయ
కాంతు లన్నియు మించి
కలివిపినమతమహిని
గర్మపథమును జూపు.
ప్రాఁతయంతస్సార
పటుభావబలరుచులు
వడిఁ దిరిగి క్రొత్తసుడిఁ
బండిచక్రం బగును.
అవకాశవిస్ఫూర్తి
నవదళద్యుతు లెనయ
నడఁగి చెడు ధర్మంబు
స్వార్థరతి పెంపొందు.
అమలకవితాపథము
లధికారపీఠమ్ము
లడుగడ్గుకున్ మార్పు
లంది దుర్బలములగు.

ప్రకృతిధర్మజ్ఞుఁ డౌ
వరశక్తిమంతుండు
ప్రావెలుఁగు వెలిఁదీసి
భావిపథ మొనరించుఁ
బక్షిగతి నజ్ఞుండు
వాయసంబై వఱలి
ప్రాఁతబంగరుగోడ
రోఁత యని ధిక్కృతిని
దిట్టక్రొమ్మొలక లే
పుట్ట నాసింతు నని
రెట్ట లూఁపుచు నాటఁ
గ్రింద వటబీజ మిడు.

సారధర్మాత్ములు
త్సాహదీక్షాకరుల్
జనియించి తద్దుష్ట
శక్తి నణఁతురు సతము.
ప్రాఁతత్యాగీఁతపస
పలుసందియము లడఁచి
పలుకు చభ్యున్నతిన్
బ్రోఁడిబాటలఁ జూపు.

వాని విలువల నెఱిగి
వారి భావాశ్వముల్
భద్రగతిఁ బయనించి
వసుధ దివి జయ మొసఁగు.

కర్మనిర్మలచరిత!
క్రతుభుగింద్రార్చితా!
ఘనమతివి నన్నయా!
కలనిజము నెఱిఁగితివి.

విష్ణురతి గురునతిన్
విశ్వతత్త్వ మ్మెఱిఁగి
విమలధర్మప్రభల
వెలిఁగింపుమా వత్స!

సర్వసురసర సంఘశక్తు ల
ఖర్వనీతివికాస మొందుత.
అర్థకామము లర్థ్వధర్మవి
హారులై కడు హర్ష మొసఁగుత.

పాలు చేకొని నీరువదలెడి
పైఁడియంచలవలెఁ జెలంగుచుఁ
బాలకుల్ ప్రజ స్వార్థరహిత
స్వాంతులై చెడు వదలి మంచిని

బరమశివసంభావనన్ గొని

కరము భవమున్ గాంత్రుగావుత.

సకలకర్మల సాఱి హరి నయ

సరణి జనులకుఁ జక్రరక్షగ

స్వర్గసుఖ మపవర్గసాధక

బలము జగములఁ గలుగఁజేయుత.

గరుడపీఠము శ్రీశాసనకవిరాజుమ వైకుంఠమునకుఁ గొని పోవును.

శ్రీ:నన్నయభట్టారకుఁడు హంసపీఠము నధిరోహించును.

Mahakavi : Satavadhani,

G. Venkata sesha Sastry, M. L. C.

Member

Andhra Pradesh Sahitya Akademy

Siva Bharath

Proddatur

నన్నయ్యకుఁబూర్వము తెలుఁగుసాహిత్యము లేదేమో యనుకొనుచుండఁగాఁ బరిశోధకులు పట్టుబట్టి తొమ్మిదవశతాబ్దమున శాసనభాషలోఁ బారాడుచున్నదని గుర్తింపఁజేసిరి. ఆరవ శతాబ్దియందే రేనాటిచోళుల పరిపాలనముననే ఆంధ్రసాహిత్యము వెలసినదని, అదియు రాయలసీమయందే కడపమండలప్రాంతములలోనే దానికిఁ బురుడువోసిరని తెలియవచ్చుట తెలుఁగువారి కందఱికి మిగుల సంతోషప్రదము. ఇందుకు మూలపురుషులైన బ్రహ్మశ్రీ డాక్టరు తంగిరాల వేంకటనారాయణశాస్త్రి యమ్. ఏ. పిహెచ్. డి. గారు బహుధా ప్రశంసాపాత్రులు.

శ్రీ శాస్త్రిగారు నాకుఁ జిరపరిచితులు. సంస్కృతాంధ్రాంగ్ల భాషలయందు పండితులు, కవులు, విమర్శకులు, పరిశోధకులు. వారిని సముచితముగా సన్మానించుచున్న తమ గుణజ్ఞతారసజ్ఞత లను హృదయపూర్వకముగా అభినందించుచున్నాను.

గడియారము వేంకటశేషశాస్త్రి

Nellore–2

మిత్రులు శ్రీ వేంకట నారాయణశాస్త్రిగారికి సన్మానమన్న శుభవార్త నా కపారానందము నందించినది.

శ్రీ శాస్త్రిగారు వయసున పిన్నవారైనను వైదుష్యమున చాల పెద్దవారు. సంస్కృతాంధ్రాంగ్లభాషానిష్ణాతులు. వారి ప్రతిభావ్యుత్పత్తు లప్రతిమానములు. పరిశోధనపాటవము కొల కందనిది. అట్లు, నిండారిన పాండిత్యము. పాండిత్యమును మించిన రచనాచాతుర్యము. ఈ రెంటిని తలదాటిన సునిశిత పరిశీలన దృష్టి గల వ్యక్తులు-ఒకరిద్దరు ఉన్నారో! లేరో!

శ్రీ శాస్త్రిగారు తమ శిలాక్షరి (రేనాటికవిరాజు) నాటికను నాకు వినిపించినప్పుడు, అందలి కల్పనాప్రౌఢిమ్యమునకు నేను ముగ్ధుడనైనాను. ఇది పొగడ్తమాటకాదు; సత్యము. అట్టి రచన సామాన్యసాధ్యముకాదు.

దీపాల పిచ్చయ్యశాస్త్రి

KABB119BP16

మవము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనావల్టిక

పుస్తకం సంఖ్య	KABB119B198
పుస్తకం పేరు	పరీక్షాచక్షువు
తారీఖు	09 June 2024
ముందు అట్ట	NO
వెనక అట్ట	NO
మొత్తం పేజీలు	211
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేవి పేజీలు	NO
తయారు చేసెవరి	Padmalatha
పేజీలు విడదీసెవరి	P. Jahnavi
స్కాన్ చేసెవరి	NAVEEDA
పరీక్ష చేసెవరి	
పేజీలు సరిచూసెవరి	
బైండింగు చేసెవరి	
ప్యాకింగు చేసెవరి	
పరిస్థితి	Good